తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్
epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 253, పేజీలు : 10+4 వెల : 6.50




# హిందీని రుద్దకండి



## దేశంలో రాజభాష ఏదీ లేదు
## 22 అధికారిక భాషల్లో హిందీ ఒకటి
## అమిత్‌షా నివేదిక సరికాదు
## భాషను ఎంచుకునే హక్కు ప్రజలకే ఉండాలి
## ప్రధాని మోడీకి మంత్రి కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్12:** ఐఐటీ,ఎన్ఐటీ లాంటి ప్రపంచస్థాయి విద్యా సంస్థల్లో హిందీ మాధ్యమంలోనే విద్యాబోధన జరగాలన్న అమిత్‌షా కమిటీ నివేదికను టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తప్పుపట్టారు. ప్రాంతీయ భాషల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ భర్తీపరీక్షలు నిర్వహించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బలవంతంగా హిందీ భాషను రుద్దాలనుకుంటున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బుధవారం లేఖ రాశారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు కల విద్యా సంస్థల్లో హిందీ మాధ్యమంలో మాత్రమే బోధన ఉండాలన్న హోమ్ మంత్రి అమిత్‌షా సారథ్యంలోని పార్లమెంటరీ కమిటీ ఆన్ ఆఫీషియల్ లాంగ్వేజెస్ నివేదకను తప్పుపట్టడంతో ≫2

## విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ హాజరు
### ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుక సంబంధించిన మెమోనుబుధవారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణజారీ చేశారు. రాష్ట్రంలోని కాలేజీలు, ≫7

## సమ్మె విరమించిన విఆర్ఎలు
### నేటి నుంచి విధులకు హాజరు
### సిఎస్‌తో చర్చలు సఫలం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్12:** తెలంగాణలో 80 రోజులుగా సమ్మె చేస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్(విఆర్ఏ)లు ఎట్టకేలకు సమ్మె విరమించారు. ≫7



బుధవారం సిఎస్‌తో చర్చలు జరిపిన విఆర్ఏ ప్రతినిధులు







# చైనీయుల గోల్‌మాల్ బట్టబయలు

## యాప్‌ల ద్వారా భారత్‌లో రూ.903 కోట్ల రూపాయలు వసూలు

## హవాలా మార్గంలో చైనాకు తరలింపు

## భారత్‌కు చెందిన మనీ ట్రాన్స్‌ఫర్ సంస్థలు, దళారుల సహకారం

## చైనా, తైవాన్ దేశస్తులు సహా పది మంది అరెస్టు

## 1.93 కోట్ల రూపాయల జప్తు



నిందితుల పాస్‌పోర్టులు, సెల్‌ఫోన్‌లు, పత్రాలను హైదరాబాద్‌లో బుధవారం మీడియాకు చూపుతున్న సిపి ఆనంద్, ఇతర పోలీసు అధికారులు

**హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** నిన్నటి వరకు రుణ యాప్‌లతో భారత్‌లో లక్షలాది మందిని నిండా ముంచి వేల కోట్ల రూపాయలను తమ దేశానికి తరలించి న చైనీయులు తాజాగా పెట్టుబడుల పేరిట అధిక వడ్డీల ఆశచూపి మరోసారి లక్షల సంఖ్యలో అమాయకులను నిండా ముంచి ఏకంగా 903 కోట్ల రూపాయలను హవాలా మార్గంలో తమ దే శానికి తరలించిన వైనం ఇది. ఈ గోల్‌మాల్‌లో దేశంలో ఆర్‌బిఐ నుంచి అనుమతి పొందిన రెండు మనీ ట్రాన్స్‌ఫర్ సంస్థల ప్రతినిధులతో పాటు ఇంకొందరు దళారులు పాల్గొన్నారు. నగరంలోని తార్నాకు చెందిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు చైనా, తైవాన్ దేశాలకు చెందిన ఇద్దరితో పాటు ఎనిమిది మంది స్వదేశీ నేరగాళ్లను కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా నేరగాళ్ల ఖాతాల్లో వున్న కోటీ 93 లక్షల రూపాయల నగదును జప్తు చేయడంతో పాటు వారి పాస్‌పోర్టులు, సెల్‌ఫోన్‌లు, ఇంకొన్ని పత్రాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ బుధవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని చైనీయులు చేస్తున్న కుట్రల పరంపర కొనసాగుతూనే వుంది. కోవిడ్ సమయంలో రుణ యాప్‌ల పేరిట అమాయకులను నిండా ముంచి వేల కోట్ల రూపాయలను తమ దేశానికి తరలించిన చైనీయుల ఆగడాలు తెలిసిందే. ఈ ఆగడాలకు పోలీసులు ఆలస్యంగా అయినా పుల్‌స్టాప్ పెట్టడం విదితమే. ఈ క్రమంలో పదుల సంఖ్యలో చైనీయులు, వారికి సహకరించిన స్వదేశీ నేరగాళ్లు, కాల్ సెంటర్ల నిర్వాహకులు అరెస్టయ్యారు. రుణ యాప్‌లపై నమోదైన కేసుల విచా రణ ఓవైపు కొనసాగుతుండగానే చైనాకే చెందిన మరికొందరు నేరగాళ్లు చిన్న మొత్తంలో పెట్టుబడుల పేరిట దేశంలోని అనేక నగరాలకు చెందిన అమాయకులను టార్గెట్ చేసి, వారి నుంచి లక్ష రూపాయలు మొదలుకుని ఐదు లక్షల రూపాయల వరకు స్వీకరించి ఆనక రాత్రికి రాత్రి బిచాణా ఎత్తేయడం ప్రారంభించారు. ఈ గోల్‌మాల్ అం తా గొలుసుకట్టు తరహాలో జరుగుతుండడం విశేషం. చైనీయులు మొదట భారత్‌లోని తమ ఏజెంట్ల (వీరంతా స్వదేశీ నేరగాళ్లు) సహకారంతో వాట్సాప్ గ్రూపుల్లో పెట్టు బడుల పేరిట ఆకర్షణీయంగా ప్రకటనలు ఇస్తారు. గంపగుత్త మెసేజ్‌లు ఇస్తుంటారు. వీటిని నమ్మే కొందరు మొదట వెయ్యి రూపాయలు, ఆ తరువాత రెండు వేల రూ పాయలు, అనంతరం ఐదు వేల రూపాయల వరకు మోసగాళ్లు చెప్పే కంపెనీల్లో ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పెట్టుబడులు పెడతారు. ఈ పెట్టుబడులకు 10 నుంచి 20 శాతం వడ్డీ ఇచ్చే విధంగా ఒప్పందాలుంటాయి. మొదట్లో ఒప్పందం ప్రకారం డబ్బుల చెల్లింపులు జరుగుతాయి. ఆ తరువాత పెట్టుబడులు లక్షల రూపాయల్లో చేరేసరికి వడ్డీ కాదు కదా అసలు కూడా ఇవ్వకుండా ఫోన్‌లు స్విచాఫ్ చేస్తుండడం మోసగాళ్లు చేసే మరోపని. ఇటువంటి నేరాలు దేశ వ్యాప్తంగా అనేకం జరిగినా చైనీయులు భారత్‌లోని తమ ఏజెంట్ల ద్వారా చాలా తెలివిగా వాట్సాప్ గ్రూపులను వాడి అమాయకులను టార్గెట్ చేసుకుని ఏడు నెలల వ్యవధిలోనే 903 కోట్ల రూపాయలను తమ దేశానికి హవాలా రూపంలో తరలించారు. ఈ తరలింపు వెనుక ముంబాయి కేంద్రంగా పనిచేస్తున్న ఆర్‌బిఐ నుంచి లైసెన్స్ పొందిన రంజన్ మనీ కార్పొరేషన్, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మనీ ట్రాన్స్‌ఫర్ ఏజెన్సీలు తమ వంతుగా చైనీయులకు సహకారం అందించాయి. ఈ రెండు కంపెనీలు ముంబాయికి చెందిన నవనీత్ కౌశిక్ అనే వ్యక్తికి చెందినవిగా తేలింది. ముందుగా చైనీయుల సహకారంతో దేశ వ్యాప్తంగా ఆయా నగరాలలో ఏర్పాటైన గోల్‌మాల్ కంపెనీల తరపున కొం దరు మోసగాళ్లు వాట్సాప్ గ్రూపుల ద్వారా అమాయకులకు ఎర వేస్తూ ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పెట్టుబడులను స్వీకరిస్తారు. ఇలాంటి కంపెనీలు కొన్నింటిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు గుర్తించారు. క్సిండాల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు మరో రెండింటిని గుర్తించారు. నగరంలోని తార్నాకకు చెందిన ఓ వ్యక్తి ఇలాంటి ప్రకటనను నమ్మి లోక్సం అనే యాప్ ద్వారా లక్షా 60 వేల రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. అతను క్సిండాల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పెట్టుబడి పెట్టగా ఈ విషయం ఆలస్యంగా తెలిసింది. తార్నాకు చెందిన బాధితుడు గత జూలై నెలలో ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన సైబర్ క్రైం పోలీసులు లోతుగా విచారించే సరికి గొలుసుకట్టు మోసం తరహాలో భారీ ఆర్థిక గోల్‌మాల్ వెలుగు చూసింది. దీని వెనుక చైనీయుల హస్తం వున్నట్లు తేలింది. తార్నాకకు చెంది న బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించి పూణేలోని క్సిండాల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై దాడి చేయగా దాని నిర్వాహకుడు వీరేందర్ సింగ్ పట్టుబడ్డాడు. ఇతన్ని విచారించగా చైనాకు చెందిన జాక్ అనే వ్యక్తి ఆదేశాల మేరకు తాను ఈ గోల్‌మాల్ వ్యాపారం చేస్తున్నట్లు ఇందుకుగానూ తనకు 0.2 శాత ం కమీషన్ అందుతుందని తెలిపాడు. ఈ క్రమంలోనే వీరేందర్‌కు సహకరించిన ఢిల్లీకి చెందిన సంజయ్ కుమార్ పట్టుబడ్డాడు. ఇతన్ని విచారించగా ఈ గోల్‌మాల్ రా కెట్ అంతా బట్టబయలయ్యింది. ఈ మోసగాళ్లంగా కలిసి పదుల సంఖ్యలో బ్యాంకుల్లో వర్చువల్ ఖాతాలు తెరిచి (ఇలాంటి ఖాతాలు నిర్వహించడం బ్యాంకు నిబంధ నలకు విరుద్ధం) వీటి వివరాలను చైనీయులకు ఇస్తారు. భారత్‌కు చెందిన నేరగాళ్లు ఇక్కడ అమాయకుల నుంచి కాజేసిన డబ్బులను మొదట మనీ ట్రాన్స్‌ఫర్ ఏజెన్సీల కు పంపి అక్కడి నుంచి మనీ కార్పొరేషన్, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అమెరికా డాలర్లుగా మార్చి దర్జాగా హవాలా మార్గంలో చైనా దేశానికి తరలిస్తు న్నారు. కాగా రంజన్ మనీ కార్పొరేషన్, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు కేవలం ఏడు నెలల వ్యవధిలో ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా 903 కోట్ల రూపాయల ను చైనాకు తరలించినట్లు సైబర్ క్రైం పోలీసులు గుర్తించారు. ఇందులో రంజన్ మనీ కార్పొరేషన్ 441 కోట్ల రూపాయలను, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ 462 కోట్ల రూపాయలను తరలించాయి. నిబంధనల ప్రకారం మనీ ట్రాన్స్‌ఫర్ ఏజెన్సీలు విదేశాలకు పర్యాటకం లేదా ఇతరత్రా పనుల మీద వెళ్లే వారికి ఇక్కడి కరె న్సీ తీసుకుని ఆయా దేశాలకు చెందిన కరెన్సీ ఇవ్వాలి. కానీ రంజన్ మనీ కార్పొరేషన్, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు ఇలా చేయకుండా మొత్తం 903 కోట్ల రూపాయలను చైనాకు తరలించాయి. ఈ గోల్‌మాల్ కేసులో చైనాకు చెందిన కీలక నేరగాడు లెక్ అలియాస్ జొంగ్ జియుం, తైవాన్‌కు చెందిన చూ చున్ యు, భారత్ కు చెందినసాహిల్ బజాజ్, సన్నీ అలియాస్ పంకజ్, వీరేందర్ సింగ్, సంజయ్ యాదవ్, రంజన్ మనీ కార్పొరేషన్, కెడిఎస్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ల అధిపతి నవ నీత్ కౌశిక్, మహమ్మద్ పర్వేజ్, మీర్జా నదీం బేగ్ (వీరిద్దరు హైదరాబాద్ వాసులు)లను అరెస్టు చేశారు. ఇదే సమయంలో వీరికి సంబంధించిన పలు బ్యాంకు ఖాతాల్లో వున్న 1.91 కోట్ల రూపాయలను జప్తు చేశారు. కాగా ఈ కేసులో కీలక నిందితుడు చైనాకు చెందిన లెక్ ముంబాయిలోని డిటెన్షన్ కేంద్రంలో వుండగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరింత లోతుగా విచారేంచేందుకు వీలుగా ఈడీ, డిఆర్‌ఐ సంస్థలకు వివరాలు అందిస్తామని కొత్వాల్ ఆనంద్ తెలిపారు. దేశంలో ఇంత భారీ ఆర్థిక మోసం వెలుగు చూడడం ఇదే తొలిసారిగా ఆయన అభివర్ణించారు. ఈ గోల్‌మాల్‌లో రుణ యాప్‌లో వున్న నిందితులు వుండే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. దీనిపై మరింతగా విచారిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏ.ఆర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 883994
2nd Prize Rs.7000/- 39609
3rd Prize Rs.3500/-
05600 07406 10395 37649 52587
63822 91517 91694 94308 96345
4th Prize Rs.200/-
0482 0584 1825 1896 2718 4777 5463
6089 7678 9954
5th Prize Rs.100/-
0783 2414 5017 6205 6238 6443 6552
7525 7777 9450
6th Prize Rs.50/-
0110 1731 3520 4717 5865 7608 8873
0393 1783 3680 4750 5885 7709 9170
0485 1991 3793 4757 6053 7744 9207
0524 2191 3799 4859 6116 7798 9239
0550 2308 3812 4946 6356 7822 9529
0663 2380 3873 5027 6438 7930 9634
0700 2466 3970 5106 6597 7962 9644
0714 2648 3973 5136 6630 8206 9657
0917 2687 4070 5213 6640 8249 9770
1000 2729 4228 5247 6944 8254 9917
1102 2739 4280 5250 7018 8395
1155 3128 4309 5510 7180 8398
1323 3143 4322 5740 7309 8496
1334 3237 4498 5762 7441 8663
1542 3397 4636 5814 7467 8822

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 327325
2nd Prize Rs.7000/- 27243
3rd Prize Rs.3500/-
21595 21744 24361 37808 53486
56733 61277 67480 68339 85635
4th Prize Rs.200/-
0262 0835 1043 2427 4002 4837 5673
6689 7339 8890
5th Prize Rs.100/-
1445 1553 2690 2878 3391 6779 8261
8475 9321 9895
6th Prize Rs.50/-
0100 2561 3747 5209 6978 8169 9309
0960 2697 3751 5300 7104 8294 9318
1003 3104 3780 5402 7132 8341 9444
1205 3113 3936 5476 7292 8450 9489
1251 3122 4208 5480 7302 8477 9659
1369 3130 4213 5651 7470 8606 9713
1429 3169 4276 5759 7510 8621 9762
1596 3182 4573 6168 7606 8635 9801
2021 3256 4594 6305 7643 8704 9848
2253 3287 4683 6520 7654 8832 9872
2419 3356 4756 6578 7712 8842
2420 3440 4915 6627 7747 8996
2456 3455 4975 6812 7856 9052
2473 3587 5039 6903 7931 9084
2537 3680 5144 6943 8083 9197

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 732988
2nd Prize Rs.7000/- 53907
3rd Prize Rs.3500/-
00930 07189 21021 22602 31938
36046 39442 41396 65263 67399
4th Prize Rs.200/-
0310 1574 2267 2460 4338 5030 5878
6014 7685 8514
5th Prize Rs.100/-
0389 0878 5628 6030 7331 7334 8376
8700 8836 9801
6th Prize Rs.50/-
0358 1425 2880 4939 6131 7300 8823
0414 1494 2958 4972 6187 7309 9115
0424 1515 3249 4984 6257 7318 9138
0427 1561 3455 5072 6274 7320 9499
0553 1665 3486 5119 6307 7426 9686
0605 1791 3494 5235 6466 7523 9699
0722 1827 3521 5399 6684 7593 9707
0808 2046 3559 5417 6701 7890 9765
0849 2055 3815 5495 6762 7937 9767
0906 2114 3872 5513 6818 7953 9969
0914 2402 3896 5618 6856 8001
0982 2406 3918 5756 6914 8035
1032 2437 4358 6045 6998 8261
1190 2676 4517 6075 7009 8471
1206 2740 4638 6130 7025 8556

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 615187
2nd Prize Rs.7000/- 77668
3rd Prize Rs.3500/-
01515 05799 21538 22859 28298
29414 31729 33818 54902 84340
4th Prize Rs.200/-
1827 2382 2535 2608 2668 3050 5487
6904 8977 9163
5th Prize Rs.100/-
1765 2700 3623 3821 5744 6249 6999
7607 8008 9866
6th Prize Rs.50/-
0096 1668 2903 4222 5492 7255 8628
0256 1748 2974 4316 5588 7275 8686
0299 1810 3018 4382 5613 7406 8904
0351 1887 3112 4418 5668 7544 8998
0377 1927 3116 4567 5809 7606 9190
0414 2015 3155 4575 6158 7667 9212
0422 2032 3219 4637 6222 7710 9555
0736 2281 3289 4718 6376 7727 9600
0777 2499 3373 4964 6432 7728 9769
0909 2569 3417 5145 6469 7870 9860
0980 2642 3579 5172 6561 7904
1119 2685 3605 5199 6856 8014
1164 2767 3921 5230 7000 8213
1274 2780 3985 5422 7134 8257
1327 2890 4005 5474 7248 8360

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 186249
2nd Prize Rs.7000/- 87441
3rd Prize Rs.3500/-
02084 09960 34268 48181 48586
53009 63188 77214 87326 91272
4th Prize Rs.200/-
2400 3392 3652 5377 5522 6369 7218
7580 8352 8447
5th Prize Rs.100/-
1446 2826 2878 5305 6274 6896 7292
8578 9036 9262
6th Prize Rs.50/-
0242 1506 2527 4499 5668 7380 8379
0267 1638 2679 4559 5673 7458 8796
0268 1731 2777 4592 5687 7515 8960
0341 1772 2873 4652 5711 7717 9043
0713 1895 3221 4816 6228 7747 9082
0803 1936 3400 4859 6340 7870 9329
0841 1943 3472 4883 6371 7925 9470
0852 1973 3481 4975 6384 7975 9635
0883 2035 3556 5025 6708 8040 9719
0948 2069 3609 5150 6822 8056 9825
1041 2079 3681 5225 6901 8104
1051 2203 4077 5355 7000 8122
1090 2375 4081 5562 7018 8154
1254 2388 4296 5647 7161 8182
1268 2476 4470 5650 7217 8370

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 465316
2nd Prize Rs.7000/- 83600
3rd Prize Rs.3500/-
14609 17161 23023 24726 26953
53544 62254 67285 72216 94270
4th Prize Rs.200/-
1798 2022 4060 4268 4426 4897 5667
6793 8116 8162
5th Prize Rs.100/-
0230 1889 3699 3714 3984 4252 4476
5488 7815 7995
6th Prize Rs.50/-
0169 2007 3251 5579 6950 8660 9391
0195 2028 3254 5602 6988 8662 9413
0327 2106 3352 5750 7086 8672 9453
0413 2161 3663 5874 7102 8915 9461
0730 2294 3766 5938 7226 8916 9623
0735 2304 3788 5953 7402 8974 9726
0742 2498 3808 5983 7494 9029 9797
0827 2822 4208 6573 7526 9123 9807
1051 2864 4421 6581 7529 9184 9858
1184 2926 4568 6644 7713 9230 9966
1298 2986 4577 6716 7820 9232
1392 3022 5231 6739 7871 9301
1450 3051 5357 6751 8159 9331
1882 3076 5430 6810 8429 9337
1953 3179 5506 6900 8601 9343

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 842213
2nd Prize Rs.7000/- 55909
3rd Prize Rs.3500/-
03875 06801 12862 20912 27321
29404 67808 89296 94930 95495
4th Prize Rs.200/-
0178 0193 1462 4281 5318 5703 6487
7245 7271 7443
5th Prize Rs.100/-
0676 0722 0826 4182 6053 6491 7661
8442 9051 9753
6th Prize Rs.50/-
0000 2040 3421 4636 6709 8034 9505
0111 2132 3546 4778 7013 8108 9645
0277 2181 3563 5133 7077 8180 9654
0479 2182 3564 5344 7273 8181 9666
0510 2220 3656 5354 7337 8331 9691
0543 2260 3763 5391 7461 8391 9694
0894 2417 3783 5748 7463 8434 9708
0927 2444 3792 5898 7505 8898 9731
0955 2608 3931 6035 7557 8946 9783
0992 2707 4021 6099 7748 8976 9865
1065 2874 4255 6348 7905 9035
1100 3092 4283 6368 7909 9313
1459 3099 4405 6389 7922 9406
1559 3166 4418 6393 7947 9419
1736 3408 4509 6433 7988 9457

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 528520
2nd Prize Rs.7000/- 41711
3rd Prize Rs.3500/-
13879 18443 23949 28317 41109
47790 53113 76627 87862 97223
4th Prize Rs.200/-
0128 0896 2533 5345 5828 5932 7487
7884 8574 9761
5th Prize Rs.100/-
0664 3338 4385 5215 5306 5926 7595
8196 8368 8397
6th Prize Rs.50/-
0026 1166 3230 4985 6388 7941 8910
0056 1458 3339 5010 6452 7978 9319
0076 1548 3374 5126 6613 8025 9427
0114 1573 3405 5154 6772 8027 9527
0225 1576 3453 5159 7005 8056 9572
0430 1679 3502 5160 7007 8101 9599
0447 1749 3547 5485 7363 8149 9868
0475 1881 3808 5720 7592 8163 9965
0498 2028 3976 5827 7706 8188 9975
0583 2499 4044 5839 7766 8382 9989
0599 2514 4092 5988 7786 8504
0932 2522 4686 6002 7846 8589
0986 2739 4847 6105 7847 8667
1073 2748 4916 6123 7849 8790
1145 2940 4959 6321 7866 8804

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 174931
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
05164 09856 10324 30300 36890
46993 55257 65552 66468 79564
4th Prize Rs.200/-
0770 3888 4790 5987 7448 8356 8584
8724 9310 9937
5th Prize Rs.100/-
2532 3370 3455 5635 7751 8300 8433
8729 9022 9568
6th Prize Rs.50/-
0274 1309 2564 4570 6127 7730 8883
0389 1332 2610 4784 6267 7736 8981
0512 1373 2927 4932 6427 7876 9008
0540 1396 2964 5055 6533 7981 9214
0629 1545 3007 5068 6534 8260 9246
0650 1784 3017 5087 6559 8311 9728
0827 1859 3171 5203 7103 8379 9767
0852 2052 3348 5243 7250 8458 9813
0862 2094 3392 5416 7452 8608 9830
0906 2259 3652 5601 7473 8618 9910
0977 2290 3833 5671 7486 8712
0998 2297 3981 5748 7509 8741
1026 2388 4084 5908 7614 8794
1051 2454 4332 5984 7618 8802
1177 2555 4473 6104 7678 8858

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 943646
2nd Prize Rs.7000/- 54263
3rd Prize Rs.3500/-
05176 22076 27113 35507 40402
43135 45419 69159 78459 92836
4th Prize Rs.200/-
0252 0445 1703 5828 6507 7121 8966
9040 9462 9996
5th Prize Rs.100/-
0341 0770 2908 3605 3610 3680 6892
6916 8202 9466
6th Prize Rs.50/-
0142 1793 3523 4353 5359 7769 9002
0274 2161 3562 4406 5514 7812 9035
0317 2260 3579 4417 5632 7883 9160
0382 2444 3598 4569 5709 8259 9512
0451 2531 3600 4700 5729 8306 9653
0507 2661 3708 4704 6211 8308 9714
0553 2690 3745 4733 6373 8420 9787
0787 3007 3929 4815 6463 8545 9870
0819 3049 4061 4816 6686 8597 9897
1212 3119 4080 4935 6801 8736 9917
1277 3181 4104 4938 7192 8822
1488 3296 4219 4976 7212 8826
1594 3306 4280 5200 7331 8840
1599 3396 4286 5253 7340 8925
1624 3511 4287 5332 7733 8939

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728802
2nd Prize Rs.7000/- 63850
3rd Prize Rs.3500/-
17312 28721 39639 41829 52106
52803 63248 74446 85149 96549
4th Prize Rs.200/-
0356 1778 2961 7093 7201 7350 8128
8247 8284 8711
5th Prize Rs.100/-
0487 1511 2828 3418 3836 5419 6312
7089 8931 9132
6th Prize Rs.50/-
0387 2075 3568 5213 6103 7655 9531
0408 2274 3654 5235 6243 7771 9563
0440 2350 3715 5244 6318 8000 9596
0592 2488 3844 5255 6428 8042 9603
0980 2523 4098 5375 6599 8050 9626
1134 2552 4305 5397 6616 8230 9637
1336 2730 4311 5411 6704 8305 9682
1357 2839 4410 5430 6715 8495 9834
1358 2864 4526 5452 6848 8850 9843
1419 3073 4537 5831 6953 8935 9900
1606 3101 4610 5863 6973 9076
1616 3300 4672 5913 7184 9187
1673 3364 4813 6036 7194 9225
1835 3490 4837 6038 7302 9287
1862 3504 4933 6081 7360 9474

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 527467
2nd Prize Rs.7000/- 49150
3rd Prize Rs.3500/-
16929 27204 38607 49781 51462
62484 73743 84359 84744 95619
4th Prize Rs.200/-
0601 2118 2418 5285 5883 7214 7794
8077 9044 9512
5th Prize Rs.100/-
0217 0728 2252 2881 2989 4254 5946
6316 7440 9893
6th Prize Rs.50/-
0015 1880 3169 4582 5895 7454 8608
0022 1891 3284 4748 5956 7570 8641
0085 1972 3302 4772 6050 7655 8885
0093 2164 3314 4893 6173 7677 8968
0354 2446 3405 4938 6196 7707 9148
0452 2453 3516 4986 6207 7780 9488
0544 2478 3517 5187 6281 8043 9531
0612 2678 3617 5264 6322 8154 9535
0615 2691 3775 5274 6331 8194 9701
0764 2768 4028 5554 6341 8241 9776
1172 2862 4162 5644 6893 8262
1217 2872 4519 5646 7140 8374
1271 2946 4561 5685 7176 8387
1285 2979 4570 5724 7415 8412
1453 3060 4573 5871 7446 8484



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన గవర్నర్ తమిళిసై

# హిందీని రుద్దకండి

≫ పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షలను కూడా హిందీ భాషలోనే నిర్వహించడంపై ప్రధాని మోడీకి కెటిఆర్ లేఖ రాశారు. దేశంలో రాజ భాష అంటూ ఏదీ లేదని రాజ్యాంగం స్పష్టంగా చెప్పిందని, అయినా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ భాషల్లో కాకుండా కేవలం హిందీ,ఆంగ్ల మాధ్యమాల్లో ఉద్యోగాల భర్తీ పరీక్షలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సమాన అవకాశాలు పొందేలా ఈ దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుని ఈ నిర్ణయం కాలరాస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సిఎం కెసిఆర్ లేఖ కూడా రాశారని కెటిఆర్ గుర్తు చేశారు.

ఖాళీగా ఉన్న లక్షలాది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఇప్పటిదాకా నోటిఫికేషన్లు వేయని మోడీ ప్రభుత్వం, ప్రస్తుతం భర్తీ చేస్తున్న ఉద్యోగాలను హిందీ,ఇంగ్లీష్‌లో నిర్వహిస్తూ మాతృభాషలో చదువుకున్న కోట్లాది మంది ఉపాధి అవకాశాలను దెబ్బ తీస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో 20కి పైగా ఉద్యోగ నియామక సంస్థలన్ని హిందీ,ఇంగ్లీష్‌లోనే పరీక్షలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. అఖిల భారత స్థాయి ఉద్యోగాలకు యుపిఎస్సీ నిర్వహించే 16కుపైగా నియామక పరీక్షలు కూడాహిందీ,ఇంగ్లీష్ భాషల్లోనే ఉంటు న్నాయని తెలిపారు. ఇదిప్రాంతీయ భాషల్లో చదువుతున్న కోట్లాది మంది విద్యార్థులకు శాపంగా మారిం దన్నారు. ఐఐటీ-ఎన్ఐటి లాంటి ప్రపంచ స్థాయి ప్రమాణాలు కల విద్యా సంస్థల్లో హిందీ మీడియం ఖచ్చి తం చేయాలని హోమ్ మంత్రి అమిత్‌షా నేతృత్వంలోని కమిటీ రాష్ట్రపతి నివేదిక సమర్పించడంపై కెటిఆర్ మండిపడ్డారు.కేవలం 40శాతం ప్రజలు మాత్రమే మాట్లాడే హిందీ భాషను బలవంతంగా దేశం మొత్తానికి అంటకట్టడం దుర్మార్గమన్నారు. దేశ ప్రజలపై బలవంతంగా హిందీ భాషను రుద్దే ప్రయత్నాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం మరింత ముమ్మరం చేసిందని ఆరోపించారు. భారత రాజ్యాంగం ఏ భాష కు అధికార హోదా ఇవ్వలేదని, రాజభాషా అని హిందీకి పట్టం కట్టలేదని కెటిఆర్ స్పష్టం చేశారు. 22 భాషాలను అధికారిక భాషలుగా మాత్రమే మన రాజ్యాంగం గుర్తించిందని, ఇందులో హిందీ కూడా ఒకటని కెటిఆర్ తెలిపారు. ఇవాళ ప్రపంచస్థాయి సంస్థలు,కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహించడానికి, మల్టీ నేషనల్ కంపెనీల్లో మన యువత మెజారిటీ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఇంగ్లీష్ మీడియంలో చదవడమే కారణమన్నారు.గ్లోబలైజేషన్ జమానాలో మిగతా ప్రపంచంతో మనం కనెక్ట్,కమ్యూనికేట్ అవ్వ డానికి ఇంగ్లీష్‌లో మాత్రమే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. అయితే మోడీ ప్రభుత్వం హిందీ భాషకు అవనవసర ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని తిరోగమన స్థితిలోకి వేగంగా తీసుకుపోతుందని కెటిఆర్ విమర్శిం చారు. అన్ని స్థాయిలో హిందీ భాషను కచ్చితం చేయాలంటున్న మోడీ ప్రభుత్వ విధానాలతో ఉత్తరాది, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల మధ్య తీవ్రమైన ఆర్థిక, సాంస్కృతిక అసమానతలు తలెత్తుతాయని కెటిఆర్ తెలిపారు. అన్ని భాషలకు సరైన ప్రాధాన్యం ఇవ్వాలన్న భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ హిందీ భాషను బలవంతంగా దేశ ప్రజలపై రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని ప్రధాని మోడీని కెటిఆర్ డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షా సారథ్యంలోని కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్స్,రైల్వే,పోస్టల్,రక్షణ,స్టాఫ్ సెలెక్షన్ కమిషన్‌తో పాటు నెట్,జనరల్ స్టడీస్ పరీక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలలో నిర్వహించే పరీక్షలను ప్రాంతీయ భాషలలో రాసేందుకు అకవాశం కల్పించే విషయపై తక్షణం ఒక నిపుణుల కమిటీ నియమించాలని ప్రధానమంత్రి మోడీని కెటిఆర్ డిమాండ్ చేశారు.దేశంలోని చాలా రాష్ట్రాలలో విద్యార్థులు తమ మాతృభాషాలోనే విద్య అభ్యసిస్తున్నారని, ఇంగ్లీష్, హిందీ భాషలను కేవలం ఒక అంశంగా మాత్రమే చదువుతున్నారని కెటిఆర్ తెలిపారు. తాము పొందిన జ్ఞానం, భావనలు ఇతర భాషలలో అనువదించుకొని, ఆ పదజాలాన్ని అవగాహన చేసుకొని పరీక్షలలో పోటీ పడి ఉద్యోగం సాధించడం అంత సులువు కాదన్నారు. వివిధ విషయాల పట్ల మాతృభాషలో పరిజ్ఞానం,అవగాహన ఉండి కూడా ఎంతో మంది అవకాశాలను అందుకోకపోవడానికి ఇదే ముఖ్యకారణ మని పేర్కొన్నారు. ఒక ఉద్యోగి ఇతర రాష్ట్రాలలో ఉద్యోగం చేయవలసిన సందర్భాలలో హిందీ,ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమేనని,అయితే ఆయా భాషలలో ప్రాథమిక పరిజ్ఞానం పరిశీలించడానికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని సూచించారు. మొత్తం జ్ఞానమంతా పరాయి భాషలోనే ఉండాలనుకోవడం ఆశాస్త్రీయం, అన్యాయం అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు దాదాపు బ్యాంకుల ద్వారానే అమలవుతాయన్న కెటిఆర్, స్థానిక భాష తెలియని బ్యాంకు సిబ్బందితో గ్రామీణులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. 2014 ముందు వరకు ప్రాంతీయ భాషల్లో బ్యాంకు నియామక పరీక్ష రాసే అవకాశం ఉండేదని,కానీ ప్రస్తుతం ఇంగ్లీష్,హిందీల్లోనే నిర్వహిస్తుండటంతో ప్రాంతీయ భాషలో చదువుకున్న స్థానికులకు ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. బ్యాంకు నియామక పరీక్షలను ప్రాంతీయ భాషల్లో నిర్వహిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండేళ్ల క్రితం ఇచ్చిన హామీ' జుమ్లా' తప్ప మరొకటి కాదని కెటిఆర్ విమర్శించారు.

## వారం - వర్జ్యం

**13-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
చవితి రా.02-04; కృత్తిక సా.06-56
వర్జ్యం ఉ.06-18 ల 07-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొం టారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామా న్యంగా ఉంటుంది. ప్రయాణ సూచన.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** ధార్మిక చింతన అలవడుతుంది. ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేశాం తర ప్రయాణం చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** విద్యార్థులకు విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. పనివత్తిడి అధికం.

**కుంభం:** వృధా ఖర్చులను నియంత్రి స్తారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 83

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసు లు మెల్లగాతగ్గుతున్నాయి. బుధవారం సాయం త్రం వరకు ఒక్క రోజులో 83 కేసులు నమోదై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,779పాజిటీవ్ కేసులు నమో దయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రం లో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 9826 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,73,455మందికి కరో నా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,132 మంది కోలుకోగా (99.45శాతం) బుధవారం 61 మంది కోలుకు న్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 536కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జీహెచ్ ఎంసి పరిధిలో 43 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## టిఎస్ ఆర్టీసీ కార్మికులకు దిపావళికి పిఆర్సీ!

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు దిపావళికి వేతన సవరణను అమలు చేయాలని సంస్థ యాజ మాన్యం నిర్ణయించుకున్నట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా ఆదాయాన్ని పెంచుకుంటున్న ఆర్టీసీ కార్మికులకు ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న పిఆర్సీని అమలు చేసే దిశగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులోభాగంగా ఒకపిఆర్సీ బకా యి లను ఇవ్వనుంది. ఇందుకోసం దాదాపు 210 కోట్ల రూపాయలను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖకు ప్రతిపాదన అందినట్లు సమా చారం. గత కొన్నేళ్లుగా అంటే 2017, 2021 సంవత్సరాలకు సంబంధించిన పిఆర్సీతో పాటు,ఇతర బకాయిలతో కలిపిమొత్తం సుమా రు 1,200 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం ఉందని లెక్కకడుతున్నారు. అయితే కేంద్రం రుణాలపై విధించిన ఆంక్షలు తదితర కారణాలతో ఈ మొత్తాన్ని ప్రస్తుతం చెల్లించే అవకాశం లేకపోవడంతోకనీసం ఒక సంవత్స రం పిఆర్సీని అయినాఆర్టీసీ కార్మికులకు ఇవ్వా లని యాజమాన్యం గట్టి పట్టుదలతో ఉంది. ఈ నేపధ్యంలో ఒక పిఆర్సీని ఈ దీపావళికి అందించేందుకు రంగం సిద్ధంచేస్తున్నట్లు ఆర్టీసీ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా మూడు దఫాలుగా పిఆర్సీ బకాయిల విషయ మై అమలు చేయకపోవడం పట్ల తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 2021 ఏప్రిల్ నెల నుండి ఆర్టీసీ కార్మికులకు రెండో పిఆర్సీ కూడా అమలు కావాల్సి ఉంది. ఈ నేపధ్యంలో ఒక పిఆర్సీ బకాయిలను విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది.

# లిక్కర్‌స్కాంలో అభిషేక్ కీలక సూత్రధారి

- మూడు రోజుల కస్టడీ ముగియడంతో మరో దఫా కస్టడీ కోరేందుకు సిబిఐ యోచన?
- విజయ్ నాయర్, దినేష్ అరోరాతో కలిసి సౌత్ లాబీ నిర్వహించినట్లు సిబిఐ నిర్ధారణ
- రాష్ట్రం నుంచి మరికొందరు ప్రముఖులకు సిబిఐ తాఖీదులు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన తెలంగాణ వ్యాపారి బోయిన్‌పల్లి అభిషేక్ రావు అలియాస్ అభిషేక్ రావుకు ఈ కుంభకోణానికి సంబంధించి అన్ని విషయాలు తెలుసునని ఇతన్ని విచారిస్తున్న ఢిల్లీ సిబిఐ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే మూడు రోజుల కస్టడీలో అభిషేక్ రావు మొక్కుబడిగా మాట్లాడడం మినహాయించి ఈ గోల్‌మాల్‌పై ఎలాంటి వివరాలను చెప్పక పోవడంతో మరో దఫా అతన్ని కస్టడీకి కోరాలని సిబిఐ అధికారులు యోచిస్తున్నారు. ఈ కేసులో ఢిల్లీకి చెందిన ఇండో స్పిరిట్ యజమాని విజయ్ నాయర్‌ను అరెస్టు చేసిన తరువాత అభిషేక్ రావును ఈ నె ల తొమ్మిదవ తేదీన అరెస్టు చేయడం విదితమే. ఇదే సమయంలో ఇతన్ని మరింతగా విచారించేందుకు ఢిల్లీ సిబిఐ కోర్టు నుంచి మూడు రోజుల కస్టడీకి కూడా అనుమతి తీసుకోవడం తెలిసిందే.

ఈ మూడు రోజుల కస్టడీ బుధవారంతో ముగియడంతో దీనిపై ప్రాథమిక నివే దికను సిబిఐ అధికారులు ఢిల్లీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో అభిషేక్ రావు నిండి తుడేనని, ఇతనికి అన్ని విషయాలు తెలుసునని, అయితే కావాలనే అమాయకుడిగా నటిస్తున్నాడని సిబిఐ అధికా రులు కోర్టుకు విన్నవించారని సమాచారం. ఢిల్లీకి చెందిన ఇండో స్పిరిట్ యజమాని విజయ్ నాయర్ అతని మిత్రుడు దినేష్ అరోరాతో కలిసి అభిషేక్ రావు సౌత్ లాబీ (దక్షిణాది రాష్ట్రాల తరపున లాబీయింగ్ చేయడం)కు పాల్పడినట్లు సిబిఐ అధికారులు కోర్టుకు వెల్లడించారని తెలిసింది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జూలై నెల వరకు ఈ ముగ్గురు పలు దఫాలుగా భేటీ అయి ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎలా వ్యవహరించాలనే దానిపై చర్చించారని సిబిఐ కోర్టుకు తెలిపింది. ఈ క్రమంలోనే తనకు హవాలా రూపంలో అందిన మూడు కోట్ల 80 లక్షల రూపాయలను తెలంగాణలోని పలు కంపెనీల్లో అభిషేక్ రావు పెట్టుబడులుగా పెట్టినట్లు సిబిఐ గుర్తించింది. ఈ డబ్బులను విజయ్ నాయర్, దినేష్ అరోరాల మిత్రుడు సమీర్ హేమచంద్రు నుంచి అభిషేక్ రావుకు పలు దఫాలుగా అందాయని సిబిఐ ఆధా రాలను సేకరించింది. ఇందుకుగానూ అభిషేక్ రావు మూడు బ్యాంకు ఖాతాలను వాడినట్లు సిబిఐ గుర్తించింది.

ఈ క్రమంలో సిబిఐ అధికారులు అభిషేక్ రావును మూడు రోజుల వ్యవధిలో పలుమార్లు వి చారించినా ఆశించినంతగా సమాచారం రాబట్టలేక పోయారు. అంతకు ముందు అభిషేక్ రావును సిబిఐతో పాటు ఈడీ అధికారులు పదిసార్లకు పైగా విచారించడం తె లిసిందే. లిక్కర్ స్కాంలో బడా నాయకులకు నగదు బదలాయింపు అభిషేక్ రావుకు తెలిసే జరిగిందని సిబిఐ బలంగా విశ్వసిస్తోంది. అయితే ఈ విషయంలో అతన్ని ఎన్నిసార్లు విచారించినా, బ్యాంకుల ఖాతాలు ముందు పెట్టినా అతను మొక్కుబడిగా మాట్లాడడం మినహాయించి నగదు చెల్లింపులకు సంబంధించిన వివరాలను చెప్పక పోవడంతో సిబిఐ అధికారులు మరో దఫా అతన్ని కస్టడీకి కోరాలని యోచిస్తున్నారు.

**రాష్ట్రానికి చెందిన మరికొందరికి సిబిఐ తాఖీదులు**

ఇదిలావుండగా ఈ కేసులో రాష్ట్రానికి చెందిన కొందరు ప్రముఖులకు సిబిఐ తాఖీదులు జారీ చేసిందని సమాచారం. తాఖీదులు అందుకున్న వారిలో హైదరాబాద్‌కు చెందిన ఓ పత్రికాధిపతితో పాటు అభిషేక్ రావుతో సన్నిహితంగా మెలిగిన ఇంకొందరున్నట్లు తెలిసింది. ఇందులో కొందరు ఇప్పటికీ ఢిల్లీకి చేరుకోగా వారిని గురువారం విచారించే వీలుండగా మిగతా వారిని ఒకటి రెండు రోజుల్లో విచారించే వీలుందని సమాచారం.



బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సహస్రదీపాలంకరణలో సేవలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# భాగ్యనగరిలో వెలసిన తిరుమల!

## కన్నులపండువగా వైభవోత్సవాలు

### సహస్రదీపాలంకరణలో పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్(ధర్నాచౌక్),అక్టోబరు12, ప్రభాతవార్త:** లోయర్‌ట్యాంక్‌బండ్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు తిరుమల తిరుపతిని తలపిస్తున్నాయి. ఈనెల 11నుండి తిరుమలతిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రారంభమయిన వైభవోత్సవాలలో రెండవ రోజుఉదయం సుప్రభాతసేవ, తోమాలసేవ, అనంతరం సహస్రకల శాభిషేకం పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. సహస్రకలశాభిషేకం పూజలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీనివాస వైభవం నృత్యకళారూపం, కన్యాకుమారి బృందంచే వయోలిన్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీఆకర్షించాయి. సాయంత్రం వీధిఉత్సవం, రాత్రి కైకర్యసేవ, ఏకాంతసేవలతో రెండవరోజు స్వామివారి ఉత్సవాలు ముగిశాయి.

# మహిళా విఆర్‌ఏలను అర్ధరాత్రి వరకు పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం దుర్మార్గం

### ఇందిరా పార్కు దగ్గర నిరసన తెలిపే హక్కు లేదా?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్


**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** మహిళా విఆర్‌ఏలను అర్ధరాత్రి దాక పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం దుర్మార్గం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. విఆర్‌ఏల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఒక ప్రకటన విడుదలచేశారు. విఆర్‌ఏలు నీ ఫాంహౌజ్‌లో వాటా అడిగారా లేదంటే ప్రగతి భవన్‌లో రూం అడిగారా అంటూ ప్రశ్నించారు. బతుకమ్మతో ఇందిరాపార్కు దగ్గర నిరసన తెలిపే హక్కు కూడా లేదా అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ట్విట్టర్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే అరెస్టు చేస్తారా అన్నారు. ఈ ప్రభుత్వం మహిళలు అనే కనికరం లేకుండా క్రూరంగా ప్రవర్తిస్తుందన్నారు. వీఆర్‌ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం శాంతియుతంగా ఇందిరా పార్కుల వద్ద నిరసన చేస్తున్న విఆర్‌ఏలపై పోలీసులు లాఠిచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గత 79 రోజులుగా విఆర్‌ఏలు సమ్మె చేస్తుంటే కనీసం స్పందించని కెసిఆర్ ప్రభుత్వం ఆడబిడ్డలను నిర్బంధించి తన క్రూరమైన మనస్తత్వాన్ని చాటుకుందన్నారు.



ఈసమ్మె కాలంలో 50 మందికిపై విఆర్‌ఏలు మరణానికి ప్రభుత్వానికే బాధ్యత అన్నారు. అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన విఆర్‌ఏలను పిలిపించుకుని నాలుగు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానన్న ట్విట్వర్ టిల్లు ఎక్కడ ప్రశ్నించారు. బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతంటే లాఠీచార్జ్ చేస్తూ అరెస్టు చేయడంపల్ల బండిసంజయ్ తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విఆర్‌ఏలు అడుగుతుంటే దుర్మార్గంగా వ్యవహరించడం టిఆర్‌ఎస్‌లను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో విఆర్‌ఏలో కలిసి బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతంచేస్తామన్నారు.

# చైనాలో మరింత ప్రమాదకర కరోనా వేరియంట్లు

**చైనా, అక్టోబరు 12:** చైనాలో అత్యంత వేగంగా విస్తరించే గుణమున్న మరో రెండు ప్రమాదకర కరోనా వేరియంట్లు వెలుగుచూశాయి. ఒమిక్రాన్ బిఎఫ్7, బిఎ5.1.7 అనే ఈ కొత్త రకాలకు అత్యంత వేగంగా విస్తరించే లక్షణాలున్నట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. దీంతో రానున్న శీతాకాల సీజన్‌లో ప్రపంచవ్యా ప్తంగా కరోనా కేసులు గణనీయంగా పెరగొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త వేరియంట్లతో చైనాలోని మరిన్ని ప్రాంతాలకు కరోనా కేసులు విస్తరించొచ్చని నిపుణులు భావిస్తున్నారు. బిఎ5.1.7 కేసులను గ్వాంగ్ డాన్ ప్రావిన్స్‌లోని షౌగన్ పట్టణంలో గుర్తించారు. బిఎఫ్.7 కేసులను షౌగన్‌తో పాటు యాంటాయ్ పట్టణంలో గుర్తించారు. ఈ రెండూ కరోనా గత వేరియంట్ల తాలూకూ రోగనిరోధక వ్యవస్థ కళ్లు గప్పుతాయని చైనా ప్రభుత్వం అంటోంది. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా బిఎఫ్.7 మరింత ప్రభావంతమైన కరోనా రకంగా అవతరించొచ్చని హెచ్చరించడం తెలిసిందే. బిఎఫ్.7 అన్నది బిఎ.5 వేరియంట్ ఉపరకమని డబ్ల్యూహెచ్ఒ పేర్కొంది. అమెరికాలో ఈ వారంలోని కొత్త ఇన్ఫెక్షన్ కేసుల్లో 13శాతం దీని కారణంగా వచ్చినవేనని తెలిపింది. ఇప్పటి వరకు కరోనా కారణంగా ఏర్పడిన రోగ నిరోధక వ్యవస్థను కళ్లుగప్పే సామర్థ్యం ఉండడంతో బిఎఫ్.7 మరింత మందికి సోకవచ్చన్నది అంచనాగా ఉంది. దీంతో ఇప్పటికే తీసుకున్న కరోనా నిరోధక వ్యాక్సిన్ల ప్రభావంపై సందేహాలు నెలకొన్నాయి.




తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) విభాగము

ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్(1)ను అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. ఇ1/3816/2022 తేది: 01.10.2022
తేది: 16.09.2022
104/2022 తేది: 01.10.2022

[illegible]

| [illegible] |
| --- |
| [illegible] |

DIPR Ro.NO: 745/LA/PP/Advt/Pub/2022-23


# కుప్పకూలిన నావికాదళం మిగ్-29కే

**పనాజీ, అక్టోబరు 12:** నావికాదళానికి చెందిన మిగ్29కే విమానం బుధవారం కుప్పకూలింది. మిగ్ 29కే యుద్ధ విమానం తిరిగి స్థావరానికి వస్తున్న క్రమంలో గోవా తీరంలో సముద్రంలో కుప్పకూలింది. సాంకేతిక లోపం కారణంగా



గోవా తీరంలో సముద్రంలో విమానం కుప్పకూలిందని ఇండియన్ నేవీ వెల్లడించింది. విమానం అరేబియా సముద్రం మీదుగా, గోవా తీరం నుంచి తిరిగి స్థావరానికి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. విమానం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఈ ఘటనపై బోర్డ్ ఆఫ్ ఎంక్వైరీ (బిఇఐ)కి ఆదేశాలు జారీచేసినట్లు నావికాదళం పేర్కొంది. 2019 నుంచి మిగ్-29కె విమానం కూలడం ఇది నాలుగో సారి. ఈ విమానంలో రష్యాలో తయారు చేసిన కె-36డి-3.5 ఎజెక్షన్ సీట్లు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటిని అత్యంత సురక్షితమైనవిగా భావిస్తారు. 2020 నవంబర్‌లో మిగ్-29కె విమానం కూలి ఒక పైలట్ మరణించగా,మరో పైలట్‌ను కాపాడారు. ఈ ఘటన జరిగిన 11రోజుల తర్వాత గానీ మరణించిన పైలట్ నిషాంత్ సింగ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకోలేకపోయారు.

# సోనియా నుంచి మాకు ఎలాంటి మద్దతు లేదు: ఖర్గే



**లక్నో, అక్టోబరు 12:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, శశిథరూర్లఉ పోటీ పడుతున్నారు. అయితే అధిష్టానం తరపు అభ్యర్థి, అంతర్గతంగా సోనియా గాంధీ సపోర్టు మల్లికార్జున్ ఖర్గేకు ఉందంటూ కొంతకాలంగా జోరుగా ప్రచారం సాగుతోంది. తాజాగా అధ్యక్ష పదవికి ఖర్గే పేరును స్వయంగా సోనియా గాంధీనే సూచించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో నిజం లేదని మల్లికార్జున్ ఖర్గే ఖండిచారు. సోనియా గారు తన పేరును సూచించలేదని, అంతర్గతంగా తనకు సోనియా నుంచి ఎలాంటి సపోర్ట్ లేదని పేర్కొన్నారు. ‘అధ్యక్ష పదవికి నా పేరును సోనియా గాంధీ సూచించినట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. నేను ఎప్పుడూ ఆ విషయాన్ని చెప్పలేదు. గాంధీ కుటుంబం నుంచి ఎవరూ ఎన్నికల్లో పాల్గొనటం, అభ్యర్థులకు మద్దతు తెలప డం వంటివి చేయరని ఆమె స్పష్టంగా చెప్పారు. కొందరు కాంగ్రెస్ పార్టీ, సోనియా, నన్ను అప్రతిష్టపాలుచేసేందుకు రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు. ఎన్నికల్లో పాల్గొనబోనని, ఎవరికీ మద్దతు తెలపనని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 9300 మంది సభ్యులు అభ్యర్థులకు ఓటు వేసి ఎన్నుకుంటారు. మెజారిటీ వచ్చిన వారు అధ్యక్ష పదవి చేపడతారు’ అని ఖర్గే తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం దేశంలో పరిస్థితులు సరిగాలేవని, మోదీ, అమిత్ షా రాజకీయాల వల్ల ప్రజాస్వామ్యం కుంటుపడుతోందని విమర్శించారు ఖర్గే.

# పంటలపై పురుగుల దాడి

### దిగుబడిపై తీవ్ర ప్రభావం

### తగ్గనున్న వరి, పత్తి ఉత్పత్తి

### పప్పుధాన్యాలు, కూరగాయలకు నష్టం

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో పంటలకు తెగుళ్ల సోకి రైతులను నిండా ముంచుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. చేలు తెగుళ్ల బారిని పడడంతో ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బ తింది. దీంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోగా రైతులు మరింత అప్పుల పాలు కావాల్సి వచ్చింది. ప్రధానంగా వరి, పత్తి, మిర్చితోపాటు, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలతోపాటు, కూరగాయల తోటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. ఒక పక్క పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరోపక్క వర్షాలు వెరసి వానాకలం పంటలు పురుగులు, తెగుళ్ల పాడు చేస్తున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. వీటి పర్యవసానంగా పూత, కాత దెబ్బతిన దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, మహబూబ్ నగర్, వరంగల్, ఖమ్మం, సిరిసిల్లా, నల్లగొండ, జగిత్యాల, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో వరి చేలపై తెల్లని మచ్చలు ఏర్పడుతున్నాయి. చివరికి ఇవి పసుపు రంగులోకి మారి ఎండిపోతున్నాయి. తెగులు అధికంగా ఉన్న మరికొన్ని చోట్ల ఆకు మొత్తం బూడిద రంగులోకి మారి ఎండిపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని దాదాపు అధిక జిల్లాల్లో పత్తి పంటపై ఎర్ర బొమ్మిడి తెగులు దాడి చేస్తున్నాయి. ఇందువల్ల పూత, కాయలు రాలిపోతున్నాయని రైతాంగం కన్నీటి పర్యాంతవుతోంది. రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో శెనగ తోటలపై ఎండు తెగులు, పచ్చపురుగు వ్యాపించాయి. అలాగే వనపర్తి, గద్వాల తదితర జిల్లాల్లో వేరుశెనగ పంటకు ఆకుమచ్చ తెగులు, ఇతర ప్రాంతాల్లో పొగాకు లద్దె పురుగు ఎక్కువగా ఉన్నాయి. వరంగల్, నిర్మల్, ఖమ్మం, కరీంనగర్, హన్మకొండ వంటి జిల్లాల్లో మొక్కజొన్న పైరు కత్తెర పురుగుకు గురైంది. ఇది కంకులు, ఆకులను పూర్తిగా తినివేస్తుండడంతో రైతులకు మింగుడు పడడం లేదు. మంచిర్యాల, ఖమ్మం, వికారాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో కంది పంటపై శనపగపచ్చ పురుగు, మరుకా మచ్చల పురుగు, కాయ ఈగ వంటి తెగుళ్ల వ్యాపించాయి. వీటి వల్ల మొక్కలో మొగ్గ, పూత, పిందెల మీద గుడ్లు పెడుతుండగా, వీటి నుండి వచ్చిన లార్వా వాటిని తినడంతో పంట మొత్తం నష్టం అవుతు న్నట్లున రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం లోని ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా తయా రైంది. రాష్ట్రంలోనేఅత్యధికంగా ఖమ్మంతర్వాత మహబూబాబాద్, వరంగల్, గద్వాల, భూపాలపల్లి, కొత్తగూడెం, తదిర జిల్లాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే తెగుళ్లతో మిర్చి పంట దెబ్బతింది. మిర్చి పైరు ఎదుగుదల దశలో తొలుత జెమిని వైరస్ ఆశించింది. దీనికితోడు పలు ప్రాంతాల్లోన ఎండు తెగులు కూడా సోకింది. ఫలితంగా వేరు కుళ్లడం, కొమ్మలు ఎండిపోవడంతో మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. అంతలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా తామర పురుగు పంటపై దాడి చేసింది. అదేవిధంగా కూరగాయల తోటలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. చిక్కుడు కాయల్లో పురుగులు చేరి గింజలను తినేస్తున్నాయి. వంగ, టమోటాలపై తెగుళ్ల వ్యాపించి మచ్చలు పడుతున్నాయనిఅంటున్నారు. వంగ తోటల్లో కొమ్మ,కాయతొలుచు పురుగులఉధృతి ఎక్కువగా ఉంది. ఇకబత్తాయి తోటలపై నల్లిపురుగు సోకి పూత రాలుతున్నాయని దీంతో ఈ సారి దిగుబడి తగ్గి నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు కన్నీటి పర్యాంత మవుతున్నారు.

# మైడెన్ ఫార్మాకు 14 వరకు గడువు

**ముంబై, అక్టోబరు 12:** దేశీయ ఫార్మా సంస్థ అయిన మైడెన్ ఫార్మాకు మరో షాక్ తగిలింది. కంపెనీ ఉత్పత్తి చేసే దగ్గు మందులు ప్రమాణాలకు అనుగుణంగా లేవంటూ హరిమాణా ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీచేసింది. సోనెపట్‌లోని దాని తయారీ యూనిట్‌లో తనిఖీల అనంతరం హరియాణా స్టేట్ డ్రగ్ కంట్రోలర్, లైసెన్సింగ్ అథారిటీ షోకాజ్ నోటీసు జారీచేసింది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌తో సంయుక్త తనిఖీ తర్వాత హర్యానా డ్రగ్ అధికారులు మైడెన్ ఫార్మాస్యూటికల్స్‌కు ఈ నోటీసులిచ్చింది. సంస్థ డైథలిన్ గ్లైకాల్, ఇథిలీన్ ప్రొపైలిన్ గ్లైకాల్ నాణ్యత పరీక్షను నిర్వహించలేదని, సంబంధిత పత్రాలు కూడా సక్రమంగా లేవంటూ ఫార్మా కంపెనీ అక్టోబరు 14లోగా నోటీసుకు సమాధానం ఇవ్వాలి, లేని పక్షంలో దానిపై చర్య తీసుకుంటామని అక్టోబరు 7న జారీచేసిన నోటీసుల్లో తెలిపిన విషయం విదితమే. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్, హర్యానా, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 రూల్స్, 1945 రూల్ 85(2) ప్రకారం న్యూఢిల్లీలోని మైడెన్ ఫార్మాకు నోటీసులిచ్చింది. తమ తనిఖీల్లో అనేక ఉల్లంఘనలను గుర్తించిన నేపథ్యంలో కంపెనీ తయారీ లైసెన్సను ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలపాలని కోరుతూ నోటీసు జారీచేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు తన నివేదికను సమర్పించిన రాష్ట్ర ఎఫ్‌డిఎ షోకాజ్





నోటీసు అందిన 7 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని మైడెన్ ఫార్మాను ఆదేశించింది. రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ కమ్ లైసెన్సింగ్ అథారిటీ, హరియాణా ఎఫ్‌డిఎ మన్మోహన్ తనేజా తెలిపారు. ప్రొపైలిన్ గ్లైకాల్ తయారీ తేదీ సెప్టెంబరు 2021, గడువు తేదీ సెప్టెంబరు 2023ని ప్రోమెథాజైన్ ఓరల్ సొల్యూషన్, కోఫెక్స్‌మలిన్ బేబీ కాఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్‌సిరప్‌లతయారీలోఉపయోగించినట్లు కనుగొంది. అలాగే నవంబర్ 2024 నాటికి, ఉత్పత్తి షెల్ఫ్-లైఫ్ ముడి పదార్థం కంటే ఎక్కువ అని తేలింది. కాగా ఇటీవల గాంబియాలో 66 మంది చిన్నారుల మరణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మైడెన్ దగ్గు సిరప్‌లపై హెచ్చరికలు జారీచేసింది. మైడెన్ ఫార్మా ఉత్పత్తులు ఓరల్ సొల్యూషన్, కోఫెక్స్‌మలిన్ బేబీ కాఫ్ సిరప్,మాకోఫ్ బేబీకాఫ్‌సిరప్,మాగ్రిప్ సిరప్స్‌లోని నాణ్యతలేని, కలుషితమైన పదార్థాలే పిల్లల మరణాలకుకారణమని పేర్కొన్న విషయం విదితమే.

# ఉక్రెయిన్‌పై దాడులు ఇలాగే చేస్తే తీవ్రపరిణామాలు: రష్యాకు జి7 దేశాల హెచ్చరికలు

**ప్యారిస్, అక్టోబరు 12:** ఉక్రెయిన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు జి7 దేశాల అధినేతలు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. దాడులను తీవ్రంగా ఖండిఆంచారు. యుద్ధంలో రష్యా అణ్వాయుధాలను ఉపయోగిస్తే తీవ్రపరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉక్రెయిన్‌లోని పలు నగరాలపై రష్యా విరుగుకుపడిన తర్వాత జి7 దేశాలనాయకులు మంగళవారం వర్చువల్‌గా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు అన్ని విధాలుగా సాయం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆదేశానికి తాము ఆర్థిక, మానవ, సైనిక, దౌత్య,చట్టపరమైన సహాయాన్ని అందిస్తూనే ఉంటామన్నారు. ఈ కష్టకాలంలో ఉక్రెయిన్‌కు మద్దతివ్వడానికి కట్టుబడి ఉన్నామని జి7దేశాలు సంయుక్తప్రకటన విడుదలచేసాయి.

మరోవైపు రష్యాను కట్టడిచేసేందుకు తమకు గగదనతల రక్షణ సామర్థ్యాలు ఇవ్వాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ జి7 దేశాలను కోరారు. కాగా ఫిబ్రవరిలో యుద్ధంప్రారంభం అయినప్పటినుంచి పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు మందుగుండు సామగ్రిని సరఫరాచేస్తున్నాయి. రష్యాపైమరిన్ని కఠినమైన ఆంక్షలు విధించాలని జి7 దేశాలను జెలెన్స్కీకోరారు. అదే సమయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో చర్చలను మళ్లీ తోసిపుచ్చారు.


**MATRUSRI EDUCATION SOCIETY**
Hyderabad (Regd. No.938 of 1980)

**Notification for admission under Category "B" Seats (2022-23)**
Matrusri Education Society invites applications for admissions to B.E. Programs under Category "B" seats for the academic year 2022-23 for its sponsoring colleges as per details given below:
**The number of seats available is as under:**

**MATRUSRI ENGINEERING COLLEGE**
(Affiliated to Osmania University & Recognized by AICTE)
Saidabad, Hyderabad - 500 059, www.matrusri.edu.in
B.E. - Civil-18, CSE-54, CME (Computer Engineering)-18, ECE-36, EEE-18, IT-18 & Mechanical-18
For details visit college website: **www.matrusri.edu.in**

**MVSR ENGINEERING COLLEGE**
(Affiliated to Osmania University & Recognized by AICTE)
Nadergul, Hyderabad - 501510, www.mvsrec.edu.in
B.E. - Automobile-18, Civil-18, CSE-54, ECE-54, EEE-18, IT-54, Mechanical-18, CSE(AI-ML)-18, CSE(DS)-18, CSE(IoT-CS)-18 & CSIT-18*

* Subject to approval of the Govt. of Telangana.
For details visit college website: **www.mvsrec.edu.in**
Eligible students can obtain application form from the college website (for online submission) or college office on any working day between **11.00 a.m.** and **4.00 p.m.**
The application registration fee of **Rs.3000/-** is non refundable.
The last date for receipt of application is **20.10.2022** latest by **5.00 p.m** at respective college office.
For further details please visit respective college web sites.
Date: 13.10.2022 SD/- Secretary



డెట్స్ రికవరి ట్రిబ్యునల్ – II వారి సమక్షంలో, ఢిల్లీ,
4వ అంతస్తు, జీవన్ తారా బిల్డింగ్,
పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ–110 001.

ఒఎ నం.: 482/19 తేదీ: 01.08.2022

ఎక్స్‌పోర్ట్–ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... ఫిర్యాదుదారు
వర్సెస్
ట్యాగ్ ఆఫ్‌షోర్ లిమిటెడ్ మరియు ఒఆర్‌ఎస్. ... ప్రతివాది

టు,
డిఫెండెంట్స్
4. మెస్సర్స్ ఎస్.ఎస్. ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
5/2–1–11 శ్రీనగర్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్– 533 003.
మరొక చిరునామా:
201, అజిత్ సింగ్ కాంప్లెక్స్ వసుంధర ఎన్‌క్లేవ్
న్యూఢిల్లీ – 110 096.

పైన పేరు ఇవ్వబడిన ఫిర్యాదుదారు రూ. 73,68,77,917.86 (డెబ్బై మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) రికవరి కొరకు మీపై కేసు దాఖలు చేశారు. మామూలు విధానంలో మీకు నోటీసు ఇవ్వలేమనే విషయం ట్రిబ్యునల్ సంతృప్తిమేరకు చూపించడమైనది కాబట్టి, 28.10.2022న ఉదయం 10.30 గంటలకు ట్రిబ్యునల్‌లో హాజరుకావలసిందిగా మిమ్మల్ని ఆదేశిస్తూ ఈ నోటీసు ఇవ్వడమైనది.

పైన తెలియజేసిన తేదీన ట్రిబ్యునల్‌లో హాజరుకావడంలో మీరు విఫలమైన పక్షంలో, మీ హాజరు లేకుండానే కేసు విచారించి తీర్పు వెలువరించడం జరుగుతుంది.

ప్రస్తుతం కొనసాగుతున్న మహమ్మారి కారణంగా, వ్యవహారాలన్నీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడతాయి మరియు అందువలన:
I) అడ్వొకేట్‌లు/కక్షిదారులందరూ "సిస్కో వెబెక్స్" అప్లికేషన్/సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.
II) గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ తీసుకునే విచారణార్థమైన కేసులకు "సమావేశ ఐడి" మరియు పాస్‌వర్డ్ డిఆర్‌టి అధికారిక పోర్టల్ drt.gov.in లో డైలీ కాజ్ లిస్టులో ప్రదర్శించబడుతుంది.
III) ఎమర్జెన్సీ క్వా దేనిలోనైనా అడ్వొకేట్/కక్షిదారులు సంబంధిత అధికారిని ఫోన్ నం. 23748478లో సంప్రదించవచ్చు.

నేను 01 ఆగస్టు 2022న ఈ కింద సంతకం చేసి ట్రిబ్యునల్ సీలు వేశాను.

ట్రిబ్యునల్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
డిఆర్‌టి – II, ఢిల్లీ ఉత్తర్వు మేరకు

వార్త


ప్రకృతి హక్కులనివ్వదు, బాధ్యతలను గుర్తు చేస్తుంది.

-స్మిత్

# సమగ్ర చట్టమే పరిష్కారం!

సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోరకమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు.ఎండకు ఎండని,వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరనే చెప్పొచ్చు.కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవు కాకతప్పదు. వారి వారి స్థాయిలకు, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో, కోరికలతో వ్యధలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి, స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,కొంతైనా ప్రశాంతత లభిస్తుందనే ఆశతో స్వామిజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. ఎంతోమంది స్వామిజీలు, బాబాలు, గురువులు, తమ ప్రవచనాలతో భక్తిమార్గాల్లో నడిపేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. కానీ ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలు కూడా మొలకెత్తడం దురదృష్టకరం. తమ సమస్యల పరిష్కారం కోసం తపనపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది.అయితే కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక, చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరు స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు కూడా ఉన్నారు. కానీ నకిలీ స్వాములు, బాబాలు రానురాను పెరిగిపోతున్నారు. ఇది కూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి దీనిని దగ్గరదారిగా ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతలను, నాడీని పట్టు కొని విశ్వాసం కలిగించగలిగితే చాలు కనక వర్షం కురిసి నట్లే.దీనికి కనీస అర్హతలు అంటూ ఏమీ ఉండవు. ఇలాంటి వారిలో కొందరు చేసే వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. క్షుద్రపూజలు, నరబలులు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేరళలో ఒక కుటుంబం మంచి జరగడం కోసం ఇద్దరు మహిళలను నరబలి ఇచ్చిన దారుణమైన సంఘటన వెలుగుచూసింది. యాభైఏళ్లకుపైబడిన ఇద్దరు మహిళలను ఒక కుటుంబం శ్రేయస్సు కోసం నరబలి ఇచ్చినట్లు నిందితులు అంగీకరించినట్లు కూడా పోలీసులు చెప్తున్నారు. కోచిలోని పొన్నురున్నీ సమీపంలోని పంచవాడి కాలనీకి చెందిన యాభై రెండేళ్ల మహిళను త్రిశూర్ జిల్లాకు చెందిన వడెక్కన్ చెర్రీ ప్రాంతానికి చెందిన మరో యాభైఏళ్ల మహిళను చేతబడి ప్రక్రియలో భాగంగా వారి శరీరాలను ముక్కలు ముక్కలుగా చేసి సమాధి చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఈ నేరానికి సంబంధించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేతబడి, క్షుద్రవిద్యలు ప్రస్తుత ప్రగతిశీల సమాజానికి శత్రువులే కాకుండా సవాల్‌గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మానవుడు ఎంతటి విజ్ఞానాన్ని ఆర్జించినా ఎన్నెన్ని నూతన శిఖరాలను అధిరోహించినా అతనిలో ఇంకా ఆనాటి ఆదిమానవుడి ఆనవాళ్లు, మూఢనమ్మకాలు పోలేదన్న వాస్తవాన్ని ఇలాంటి సంఘటనలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లో తమకు సంతానం కలగడం కోసం ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి ఆ తర్వాత ఆమెను హత్య చేసి అవయవాలను దంపతులు భోంచేసిన అమానీయ సంఘటన చోటు చేసుకున్నది. శరీరంలోని ఒక్కొక్క అవయవాన్ని కత్తితో కోసి బయటకు తీసి అవి తింటే తమకు సంతానం కలుగుతుందన్న మూఢనమ్మకాలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో తమకు గిట్టనివాళ్లకు చెడు జరగాలని దారుణ ఆలోచనలతో కొందరు నరబలులతోపాటు బాణామతి, చేతబడి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు సాగిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో వారు చేసినా, చేయకపోయినా వాటి వల్లనే తమ కుటుంబీకులు ప్రాణాలు కోల్పోయారనే అనుమానంతో బాధితులు మూకుమ్మడిగా దాడులకు దిగి సజీవ దహనాలు చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.అనుమానమే పెనుభూతమైన దశలో బాధిత కుటుంబాలే కాక చుట్టుపక్కల వ్యక్తులు ఉన్మాదులై మంత్రగాళ్లనే నెపంతో సాటి మానవుల ప్రాణాలు తీస్తున్న సంఘటనలపై కేంద్రప్రభుత్వం గతంలో దృష్టి సారించినా ఆ కోణంలో సమగ్రమైన చట్టం తీసుకువచ్చి నిరోధించేందుకు అడుగులు పడలేదని చెప్పొచ్చు. ఒడిశా, జార్ఖండ్, బీహార్, హర్యానా, మహారాష్ట్ర తదితర పది, పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రవిద్యల జాఢ్యం దశాబ్దాల తరబడి పీడిస్తూనే ఉంది. వేలాదిమంది హత్యలకు గురవుతున్నారు. అలాగే భూతవైద్యులు, నకిలీబాబాల మాటలు నమ్మి చేయరాని ఘోరాలకు కూడా కొందరు వెనుకాడడం లేదు. మహారాష్ట్రలోని విదర్భప్రాంతంలో పుత్రసంతానం కోసం పదకొండుమంది చిన్నారులను బలి ఇవ్వాలన్న ఒక నకిలీబాబా సలహా మేరకు ఒకజంట అత్యంత కిరాతకంగా మారింది.ఆ క్రమంలో వాళ్ల అభంశుభం తెలియని ఐదుగురి పిల్లలను పొట్టన పెట్టుకోవడంతో అప్పట్లో కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా మదనపల్లిలో విద్యాధికులైన దంపతులు తమ ఇద్దరి కుమార్తెలను హత్యచేశారు. పూజలు, క్షుద్రవిద్యలతో తమ కాపురాలను చక్కబెడతారనే మూఢనమ్మకంతో ఎందరో మహిళలు అన్నివిధాలా నష్టపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్రం సమగ్రమైన చట్టం తెచ్చి అమలు చేసినప్పుడే ఇలాంటి ఘోరాలు, నేరాలు అదుపు చేసే అవకాశాలు ఉంటాయి.

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.



గ్రెగరీలెక్

## ప్రజావాక్కు



### పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో రోజురోజుకు అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. శాంతి భద్రతలను కాపాడటం పోలీసులకు చాలా క్లిష్టంగా మారింది.రాజకీయాల్లోనేరగాళ్ల ప్రభావంపెరిగిపోవడం, వారికి నేతల అండదండలుపుష్కలంగా ఉండటంతోపోలీసులు కూడా కొంత ఒత్తిడి, పక్షపాత ధోరణితో విధులు నిర్వహించవలసిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో ఈ సంఘవ్యతిరేక శక్తుల మధ్య వాటాల్లో తేడాలువచ్చి ఘర్షణలు, హత్యల వరకు వెళ్లిన వార్తలు వింటున్నాం. పోలీసులు ఏదోఒక వర్గంవైపు కొమ్ము కాయడం, ఆపై వారిపైనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. ప్రజల్లో కూడా పోలీసు వ్యవస్థపై నమ్మకంపోయింది. పోలీసులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వహిస్తే వారికి, సమాజానికి కూడా మేలు జరుగుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పేదల బియ్యం దళారులపాలు

ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్‌పంపిణీ చేస్తున్నా అక్రమదందాకు అడ్డుకట్ట పడడం లేదు. రాష్ట్రప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా కిలోబియ్యం రూ.1కి రాయితీపై అందిస్తుంటే కొంతమంది లబ్ధిదారులు వీటిని తీసుకున్న వెంటనే కిలో రూ.10 నుంచి రూ.12కు విక్రయిస్తున్నారు. దీంతో ప్రతినెలా రూ. కోట్లువిలువ చేసే పేదల బియ్యం పక్కదారి పడుతుంది. పౌరసరఫరాల సంస్థ డిటిల పర్యవేక్షణ కొరవడడంతో ఈ బియ్యం బేరాలన్నీ వీధుల్లోనే సాగుతున్నాయి. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు, మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అమ్మినా, దళారులు కొనుగోలు చేసినా, అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయాలి. అటువంటి వారి బియ్యం కార్డులను రద్దుచేయాలి. బియ్యం అక్రమ నిల్వలపై దాడులు చేసి రేషన్ అక్రమాలకు కళ్లెం వేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### డొక్కు బస్సులు

రాష్ట్రంలో బస్సు ప్రయాణం అంటేనే ప్రజలు హడలెత్తుతున్నారు. కాలం చెల్లిన బస్సులు, అధ్వానపు రోడ్లతో గమ్యం చేరతామో లేదో తెలియని పరిస్థితి. గమ్యం చేరే వరకు అసలు ప్రాణాలుంటాయా అన్న భయంతో ప్రయాణాలు సాగించవలసిన దుస్థితి నెలకొంది. ఎప్పుడు దుర్వార్త వినవలసి వస్తుందో అన్న భయంతో ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారనడంలో అతిశయోక్తిలేదు. ఇంతటి అసమర్థ పాలన గతంలో ఎన్నడూ చూడలేదు..

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

### నగరాల పేర్లని మార్చండి

నిజాం పాలనకి పూర్వంనుండే తెలంగాణలోని ప్రతి నగరానికి, గ్రామానికి ఒక చారిత్రక నేపథ్యం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యంలభించిన అనంతరం దేశంలోని రాజధానుల పేర్లతోపాటు చారిత్రాత్మక ప్రాంతాల పేర్లని కూడా మార్చలన్న డిమాండ్ వచ్చింది. టిఆర్‌ఎస్ పేరును ఇటీవల బిఆర్‌ఎస్‌గా మార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలోని జిల్లాల, నగరాలపేర్లను మాత్రం మార్చలేకపోతున్నాడు. చరిత్ర,సాంస్కృతిక ఉద్యమంతోనే తెలంగాణ సాకారం అయిందన్న విషయాన్ని నేడు ముఖ్యమంత్రి మర్చిపోవడం శోచనీయం.ఇటీవల తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, స్వాతంత్ర్య వజ్రోత్సవాల్ని అధికారికంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వంనిజాం పాలన నాటి నగరాల పేర్లని కూడా మార్చడంపై ఆలోచిస్తే బాగుంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### అణుముప్పు తప్పదేమో?

రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ఉప్పుమీద నిప్పులా రగులుతూనే ఉంది.పంతాలకు పట్టింపులకుపోయి మనవత్వాన్ని మరచినట్టున్నారు. ఆయాప్రాంతాల ప్రజలు ఆదుష్ప్రభావానికి గురవుతూనే ఉన్నారు.అమెరికా ఆధిపత్యధోరణితో తనదికాని ప్రాంతాలలో వేలు పెడుతూ తన వ్యాపారాభివృద్ధి దుగ్ధతో ఉక్రెయిన్‌కు మారణాయుధాలను సరఫరా చేస్తూ ఆ పిల్ల దేశాన్ని పిడుగులా తయారు చేస్తూ యుద్ధానికి ఆజ్యం పోస్తూ నంగనాచి మాటలతో ప్రపంచాన్నే తప్పుదోవ పట్టించడానికి చూస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని తన ఉనికిని కాపాడుకోవడానికి వ్యూహాత్మక అణు యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించాడు.దీనిమూలంగా అణు యుద్ధం తప్పదేమోననిపిస్తుంది. మేలుకొని రాజీపడకపోతే రానున్నకాలంలో ఆహారోత్పత్తి పూర్తిగా పడిపోవచ్చు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### అగ్ర రాజ్యంగా ఎదగాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా లాంటిఅభివృద్ధి చెందిన అగ్రరాజ్యంగా ఎదగాలి. భారతదేశం అవినీతి, ఆధిపత్యం, అక్రమాలను విడనాడి, ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో సమస్యలను అధిగమించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెంది అగ్రరాజ్యంగా ఎదుగుతుంది..

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పతనం అంచున స్థానిక సంస్థలు

**ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రూపుదిద్దుకోవాలన్నా, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలన్నా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలు స్వయంపాలన దిశగా ముందుకుసాగాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణక్రమం, రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టారు. 1959లో తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌ల చట్టాన్ని తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986ను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెల పంచాయతీరాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయతీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు,జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజాపరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాల ద్వారా లభించే వనరులు, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జీలో వాటా, భూములపై గ్రామపంచాయతీ విధించే సెస్సుపై లెవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాక్ బడ్జెట్ నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు మండలపరిషత్‌కు ఆదాయం. గత మూడు సంవత్సరాలుగా నిధులు లేక, వచ్చిన నిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరువయ్యాడు. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థలో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక పాలనను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై లేనిపెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు, ఆర్థిక, పాలన స్వేచ్ఛను కోల్పోతున్నాయి. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య,ఆరోగ్య, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యత పూర్తిగా విస్మరించారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ప్రతి ఐదేళ్లకు స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని, విద్యవైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు లాంటి 29 అంశాల్లో గ్రామస్థాయిలో పంచాయతీలకు, మండలస్థాయిలోమండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపల్, నగర పాలక సంస్థలకు బాధ్యతలువచ్చాయి.కానీ ఆ సవరణలు తాలూకు ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు.రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. 1994లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా 2014లో రాష్ట్రవిభజన వరకు పంచాయతీరాజ్ పాలన కొనసాగింది. ఎంపిటీసీలు, జడ్పీ టీసీలు కొంత కాలంగా అధికారాలు, నిధులులేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ఏర్పాటు అత్యంత నాటకీయంగా జరిగింది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2020లోఆర్డినెన్స్ ద్వారా తమకు అనుకూలంగా ప్రభుత్వం చట్టసవరణ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు అతిగా చేస్తున్న ప్రయత్నాలుగా ఈ చట్టసవరణలు కనిపిస్తున్నాయి.స్థానికసంస్థల ఆర్థికస్థితిపై, లావాదేవీలపైప్రభుత్వం తనకులేని పెత్తనంచేస్తోంది. ఈ చర్యల కారణంగా స్థానికసంస్థలు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, పాలనా సౌలభ్యాన్ని కోల్పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే, ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవంపోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలి. కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రప్రభుత్వాలు పొందుతున్న అన్ని ప్రాధాన్యతలు, నిధులవాటాలాగే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటానిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని ప్రభుత్వం, అధికారులు



నిరంతరం ప్రోత్సహిస్తు న్నారు. 73,74 రాజ్యాంగ సవరణలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధానాలు రావాలి.ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరంఉంది.తద్వారా జాతీయ పంచాయతీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయతీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అప్పుడే రాష్ట్రాల స్వార్థపూరిత నిర్ణయాల ద్వారా స్థానిక సంస్థల సాధికారతకు జరుగుతున్న నష్టం పూడుతుంది.అప్పుడే గ్రామాల పురోభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రాజ్యాంగ సవరణలు అమలుకు నోచుకోకపోయినా కేంద్రప్రభుత్వం చర్యలకు పూనుకోకపోవడం దురదృష్టకరం. స్థానికసంస్థలకు కనీసం ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడడం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సి నదుస్థితి కొనసాగుతోంది. రాష్ట్రప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘ నిధులను నిలువునా దోపిడీ చేస్తూ పక్కదారి పట్టించినా అడిగే నాథుడే లేడు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్ తన కిందిఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొంది. వారిని సస్పెండ్ ,రిమూవ్ చేసే అధికారాన్ని ఈ చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలలతో, సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉపసర్పంచ్‌కు చెక్ పవర్‌లో జాయింట్ సంతకం కల్పించి, రాజకీయవివాదాలను సృష్టించి ప్రభుత్వం వినోదం చూస్తోంది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజామోదంతో నేరుగా గెలిచిన సర్పంచ్ వ్యవస్థను అనుమానిస్తూ, అవమానిస్తూ, కించపరుస్తున్న తీరు అత్యంత దుర్మార్గకరం. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం ఇలా ప్రజాప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయం తోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నారు. పనులు చేసిన సర్పంచులకు నిధులు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. అధికారులు బిల్లులు చేయక, చేసినా అప్పులు తలకు మోపెడై రాష్ట్రంలో కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సొంత ఆస్తులను అమ్మి, అభివృద్ధి పనులు నిర్వహించి, పరువు కోసం వాటి అప్పులను తీర్చేందుకు నేడు సర్పంచులు ప్రయత్నం చేస్తున్నతీరును ప్రభుత్వాలు ఇకనైనాగుర్తించాలి. నూతన చట్టం అమలులో, ఆచరణలో ఉన్న లోపాలను సవరించడానికి సర్పంచ్ సంఘాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ప్రభుత్వాలకు చేరడం లేదు. నిధుల నిర్వహణలో పంచాయతీలకు చెందిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వాలు సిఎఫ్ఎమ్ఎస్ పేరుతో తన చేతుల్లోనే ఉంచుకుంటోంది. గ్రామాల్లో అనేక అత్యవసర పనులు చేయడానికి కూడా నేడు సర్పంచులు, పాలకవర్గం అధికారులపై ఆధారపడాల్సివస్తోంది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక వాటా నిధులు ఆగిపోయాయి. గతంలో ఉన్నరాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నేడు కనుమరుగైపోయాయి. ఇలా స్థానిక సంస్థల ద్వారా గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. అనేక రాజకీయ, ఆర్థిక ఒడిదుడుకులతో ప్రజాసేవ చేద్దామన్న కాంక్షతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్హత కలిగిన అనేక మంది యువత నేడు నిరుత్సాహంగా, నిస్తేజంగా మారడానికి ప్రభుత్వం నియంతృత్వ, అధికార వికేంద్రీకరణ చర్యలే కారణమవుతున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విడివిడిగా, సంఘాలుగా ఏర్పడి ఎన్నిరకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే,ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి అక్టోబరు 13నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగాప్రకృతివైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతి వనరులను ధ్వంసం చేసి ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో డిజాస్టర్ అంటారు.విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి,పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది.అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం కరవులు 19 శాతం,మహమ్మారి వ్యాధులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1 శాతం, నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తులవల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు, సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదికపేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7950 కోట్ల డాలర్లు నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తంవిలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు20ఏళ్ల వ్యవధినష్టాలకంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్న వారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తుల భారత్‌లోఏటా 10బిలియన్ల డాలర్ల నష్టంజరుగుతోంది. మనదేశంలో భూమివరదలకు 12శాతం గురవుతోంది.డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టులప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలుఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదోఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరంఉంది.నష్టం అంచనాలో పౌరసమాజం,స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా గొలుసుకట్టు హరితవనాల పెంపకానికి,మడఅడువలపునరుద్ధరణకు ప్రత్యామ్నాయ నవీకరణ నిధులను సమకూర్చాలి.●

# సమాంతర అధికారులు అవసరమా?

**బి.లలితానంద ప్రసాద్**

సమాజ సమగ్ర ప్రగతికి విద్య పునాది. దానిపైనే వర్తమానం, భవిష్యత్తు ఆధారపడేది. అలాంటి విద్యకు సంబంధించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, వారి స్థాయిలో మౌలిక మార్పులు తెస్తున్నాయి. వీటిలో చట్రం (స్ట్రక్చర్) దగ్గర నుండి బోధనా మాధ్యమం, పాఠ్యాంశాల వరకు ఉన్నాయి. మంచి కొరకు మార్పు ఎప్పుడైనా అవసరమే. తప్పనిసరి. అయితే అంతిమంగా అవి ఎలాంటి పరిణామాలకు, పర్యవసానాలకు దారితీస్తుందన్న విచక్షణ, వివేకాలతో జరగాలి. వీరు తెచ్చిన, చేస్తున్న ఈ మార్పులు ఇవన్నీ ఎంతవరకు వాస్తవ దృక్పథంతో, బహుముఖ సత్ఫలితాలను అందించేవిగా ఉన్నవి అన్నది సందేహాస్పదం. ఇందుకు వీటిపై జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రత్యక్ష నిదర్శనం. ఏ స్థాయిలో ఏ అంశంపై ఎవరు నిర్ణయాలైనా వారికి గల భిన్న ప్రత్యామ్నాయాలపై వాటినాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యామ్నాయాలలో అన్ని విధాల ఉత్తమమైనది ఎంచుకోవడమే సరైన నిర్ణయం కాగలదు. ప్రత్యామ్నాయాలు వాటిలో ఉత్తమమైన వాటి ఎంపిక ప్రక్రియలో భాగస్వాములైన వారి ప్రజ్ఞపైన, ప్రజల పట్ల వారి చిత్తశుద్ధి, వృత్తిపట్ల నిబద్ధత ఉంటేనే అది సాధ్యం. వాటికి అనుగుణంగానే తదుపరి అన్ని పర్యవసానాలు, పరిణామాలు ఉంటాయి. ఇలాంటి వాటి అంచనాల్లో ఆలోచనాపరులు, పరిశీలకులు కూడా రాగద్వేషాలకు అతీతంగా ఉండి స్పందించాలి. అన్నింటా విషయం ప్రాధాన్యత ముఖ్యం.ఏకైక ప్రాధాన్యంకావాలి. సమాజ వికాసం, పురోగతిలో ప్రాథమిక విద్య కీలకం. దీని వేళ్ల పటిష్టతపైనే జాతీయ వృక్షం వికసించి పదికాలాలపాటు వర్ధిల్లుతుంది.దీనికి సంబంధించి నిరంతరం వస్తున్న మార్పులు, సామాజిక స్పృహగల వారికి భవిష్యత్‌పట్ల భయాందోళన కలిగిస్తున్నాయి. వీటిలో అనేకం తరగతుల విభజన, విలీనం, సిలబస్‌లో మార్పు, బోధనా మాధ్యమం లాంటి వాటిపై ఇప్పటికే సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఈ పరంపరలో ఇటీవలరాష్ట్రంలో మండలస్థాయిలో విద్యాధికారులను రెట్టింపు చేసి బాధ్యతలు పంచాలని సరికొత్త నిర్ణయం తెరపైకి వచ్చింది. దీనికి ప్రేరేపించిన కారణాలు ఏమైనా, నేపథ్యం ఎలా ఉన్నా దీనివలన అన్ని విధాల మేలు కన్నా హానీ ఎక్కువ అనేది సర్వత్ర వినిపిస్తున్నది. వీటిపై తప్పక సంబంధిత బాధ్యులంతా దృష్టి పెట్టాలి. ఈ మండల విద్యాధికారుల రెట్టింపు కారణంగా దాదాపు 679 మంది ఎంఈఓలు అదనంగా గెజిటెడ్ అధికారులుగా నియమితులవుతారు. వీరికొరకు అదనంగా అయ్యే భారమంతా సామాన్య ప్రజలు మోయాల్సి ఉంది కదా? వీరివలన ఎలాంటి అదనపు ఉపయోగం ఉండటానికి అవకాశం లేనప్పుడు ప్రజలపై ఈ అదనపు భారం మోపడం భావ్యమేనా? ఇప్పటికే భారీ ప్రభుత్వాలని, వారి యంత్రాంగాన్ని, వాళ్ల అధికారి అనుబడే ప్రతి ఒక్కరిని అన్ని విధాలా మోసేటువంటి సామాన్యుని ఎముకలలోని మూలుగు అరిగిపోయింది. ఇక అదనంగా వీరిని కూడా భరించు శక్తి వారికి ఎక్కడిది? ఒకే ఒరలో ఇరువురు ఎలా ఇముడుతారు? ఇది కొండ నాలుక సామెత కాదా? ఈఎంఇఓల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత లాంటి విద్యాసంస్థలు ఉంటాయి. వారి బాధ్యత ప్రాంత పరిధిలోనే పరిమితమై ఉంటుంది. అంచెలంచెల పాలన పర్యవేక్షణలో వారి అంకితభావం, సాధికారత, కార్యాచరణలో, కర్తవ్య నిర్వహణ నైపుణ్యంలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. ప్రస్తుతం వారి పనితీరును పటిష్టత కొరకు మెరుగుపరచి మంచి ప్రమాణాలు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నించాలి. అందుకై తగు రీతిలో మార్పులు తీసుకురావచ్చు. ఇటీవల ప్రభుత్వ పరీక్షల ఫలితాలు, నానాటికీ సిలబస్ పెరిగి ప్రమాణాలు తగ్గటం, ప్రభుత్వ పాఠశాలల నుండి తిరిగి ప్రైవేట్ స్కూళ్లకి పిల్లలు మళ్లడం వాటి అవశ్యకతను సుస్పష్టంగా తెలుపుతున్నాయి. ఇందుకు ప్రతిగా వారికి సమాంతరంగా మరొకరిని బాధ్యతల పంపిణీ పేరుతో తీసుకురావడంలో ఏమాత్రం ఔచిత్యం కనిపించదు. ఇంతేకాక ఈ కారణంగా ఒకే వ్యవస్థలో, ఒకే రంగానికి సంబంధించి, ఒకే విద్యారంగంలో పని చేయాల్సిన వారిని సమాంతరంగా నియమించిన కారణంగా రాబోవు పరిణామాలకు ఎవరు బాధ్యులు? పలురూపాల్లో దైనందిన కార్యాచరణలో పరస్పర ఘర్షణలకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఈ కారణంగా అవకాశం కల్పించినట్లు కాదా? ఒకసారి ఏర్పడినఈ ఘర్షణ వాతావరణాన్ని ఎవరు ఎంత కాలం సరిదిద్దగలరు? అవకాశవాదులు, స్వార్థపరులు వీటిని స్వప్రయోజనాలకు వృత్తి ఔన్నత్యాన్ని బలిపెట్టి వినియోగించుకోకుండా ఉంటారా? అందువలన వాటిల్లు అరిష్టాలకు ముగింపు ఎప్పుడు? మరోవంక రెండు అధికార కేంద్రాల కారణంగా ఇప్పుడు ఏం జరుగుతున్నదో అన్నింటా నిత్యం చూస్తూనే ఉన్నాం. వాటి దుష్ఫలితాలు వివిధ రూపాల్లో ప్రతి ఒక్కరం అనుభవిస్తూనే ఉన్నాం. ఇవి, ఇలాంటివి ఇక్కడ కూడా పునరావృతం కావనే పూచీ లేదు. వాటి విపరిణామాల దుష్ప్రభావం విద్యావ్యవస్థపై అందునా భవిష్యత్తు పౌరులైన బాలబాలికలపై బహురూపాల్లో పడుతుంది.వీటిని ఆ పసిహృదయాలు ఏవిధంగా ఎదుర్కోగలవు? అది వారిదైనందిన విద్యాభ్యాసాన్ని ఆటంకపరచకుండా ఉంటుందా? ఇలాంటి అనేక బాలల శ్రేయస్సు కోరే మౌలికప్రశ్నలకు బదులేది?రాష్ట్రంలోని నాడు-నేడు పేరుతో మెరుగుపరచిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు నిష్పాక్షిక ఆలోచనాపరుల అందరి మన్ననలు పొందాయి.అందుకు ఇలాంటి అనుచిత నిర్ణయాలు ప్రతి బంధకం అవుతాయి.కాబట్టి తప్పక పునరాలోచించాలి. లేకప్రస్తుతం ఉన్నవారికి సహాయకులుగా నియమించి అవసరమైతే ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటికే ఈ నిర్ణయంపట్ల ఎంఈఓలు అందరూ కక్కలేకమింగలేక ఎంతో మదనపడుతున్నారు. వారిని నిస్సహాయ అసంతృప్తి, అసహనం అంతరంగంలో నివురుగప్పి నిప్పులా రగులుతూనేఉంటుంది. అది తప్పక వారి దైనందిన కర్తవ్య నిర్వహణలో ఏదోరీతిలో ప్రతిఫలిస్తుంది. అంతిమంగా ఆక్రీనీడలు అధ్యాపక వర్గంపైన పలువిధాలా ప్రసరింపక మానవు. ఇప్పటికే రాష్ట్రంలో అధ్యాపకులు ప్రభుత్వం పరస్పరం కక్షదారులుగా పలుసందర్భాల్లో వ్యవహరించడం సర్వసాధారణం అవ్వటం విచారకరం.మండల పరిధిలోని మిగతా ఏవిభాగం రెవెన్యూ, డెవలప్‌మెంట్,వ్యవసాయ, ఇంజినీరింగ్ విభాగాల్లోలేని ఈ సమాంతర అధికారులు అవసరంఎంతో కీలకమైన ఈ విద్యాధికారుల విషయంలో ఎందుకు అవసరమైంది? ఈ నిర్ణయానికి నేపథ్యం ఏదైనా ఇవన్నీతప్పక గమనంలోకి తీసుకోవాలి. ఈరంగంలో ఉద్యోగులకు చెందినహక్కులకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనల సమస్యను సహృదయంతో సానుకూలంగా పరిష్కరించాలి.తద్వారా ప్రస్తుత విద్యాప్రమాణాలు, భవిష్యత్తు విద్యావ్యవస్థ పటిష్టత,ప్రమాణాలు,బాలల భవిష్యత్తు మెరుగుపడగల అవకాశంఉంది. ప్రజ్ఞతో కూడిన సరైన ప్రత్యామ్నాయాలలో ఉత్తమమైనవి ఎంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి. ●

# నష్టాల భర్తీకి ఆయిల్ కంపెనీలకు భారీ ప్యాకేజీ

**రూ.22 వేల కోట్ల గ్రాంటుకు కేబినెట్ ఆమోదం**

**రైల్వే ఉద్యోగుల బోనస్ చెల్లింపునకు కేబినెట్ ఓకే**

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వరంగ చమురు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సాయం ప్రకటించింది. గత రెండేళ్లలో వంటగ్యాస్ విక్రయాల్లో వచ్చిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వీలుగా ఆయా సంస్థలకు పరిహారం ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలకు వన్‌టైం గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గత రెండేళ్ల కాలంలో అంతర్జాతీయంగా వంటగ్యాస్ ధరలు దాదాపు 300 శాతం పెరిగినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఈ మూడు సంస్థలు వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరా చేసినట్లు తెలిపింది. అలాగే రైల్వే ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత బోనస్‌ని ప్రకటించింది. 78 రోజుల వేతనాన్ని బోనస్‌ను ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఇందుకోసం రూ.1832.09 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపింది. పిఎల్‌బి చెల్లింపులకు గాను నెలకు రూ.7 వేల చొప్పున లెక్కించి అర్హులైన 11.27 లక్షల మంది ఉద్యోగులకు బోనస్‌గా ఇవ్వనున్నారు. దీంతో ఉద్యోగులకు గరిష్టంగా రూ.17,951 చొప్పున బోనస్‌గా వచ్చే అవకాశం ఉంది. ప్రయాణికులు, వస్తు రవాణా సేవలందించడంలో రైల్వే ఉద్యోగులు కీలక పాత్ర పోషించి ఆర్థిక వ్యవస్థకు ఉత్ప్రేరకంగా పనిచేశారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకుర్ ప్రశంసించారు. లాక్‌డౌన్ సమయంలోనూ ఆహారం, ఎరువులు, బొగ్గు, ఇతర నిత్యావసర వస్తువులను నిరంతరాయంగా తరలించేందుకు సహకరించారన్నారు. మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. 15వ ఆర్థిక సంఘం నాలుగేళ్ల కాలానికి ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

## బస్టాండ్‌లోనే విద్యార్థుల పెళ్లి చివరకు అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 12:** పెళ్లంటే ఆటలాడినంత ఈజీ అనుకున్నాడు ఒక యువకుడు. తనకు నచ్చిన అమ్మాయికి బస్టాండ్‌లోనే తాళి కట్టేశాడు. ఇక పెళ్లిచేసుకున్నాను కదా అని సంబరపడిపోయాడు. ఆ విద్యార్థిని కూడా ముసిముసి నవ్వులతోమురిసిపోయింది. కానీ చివరకు ఆ యువకుడు కటకటాల పాలయ్యాడు. తమిళనాడులోని కడలూరుజిల్లాకు చెందిన 17 ఏళ్లయువకుడు పాలిటెక్నిక్ చదువుతున్నాడు. తనకు తెలిసిన 16 ఏళ్ల అమ్మాయి ఇంటర్ చదువుతోంది. వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అయితే బస్టాండ్‌లోనే ఆ విద్యార్థినికి యువకుడు తాళికట్టేశాడు. ఫ్రెండ్స్ కూడా పూలు చల్లి ఆశీర్వదించారు. పెళ్లిచేసుకున్నామని ఎంతో సంతోషపడిన వారికి ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్‌కావడంతో పోలీసులు స్పందించారు. చైల్డ్ మ్యారేజ్ చట్టం కింద వారిపై పోలీసులు కేసులునమోదుచేసారు. పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ అమ్మాయికి వారి తల్లి తండ్రులకు పోలీసులు కౌన్సెలింగ్‌నిర్వహించారు. బాలల సంక్షేమ అధికారి రమ్య నేతృత్వంలో ఈఘటనపై అధికారుల బృందం విచారణ జరుపుతోంది. విద్యార్థుల పెళ్లి విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన బాలాజీ గణేశ్‌ను కూడా అరెస్టుచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2135, మృతులు 9 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,18,533

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2135 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,18,533కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,63,406 మంది కోలుకోగా 26,292మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



## మీ పిల్లల్ని స్కూలుకు పంపిస్తున్నారా?

## త్రిపుర పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నలు

**అగర్తలా, అక్టోబరు 12:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం త్రిపురలో పర్యటించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం అగర్తలా విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవతర్నర్ సత్యనారాయణ్ ఆర్య, సిఎం మాణిక్ సాహా, కేంద్ర సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా నర్సింగర్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము హైకోర్టు సిజె జస్టిస్ ఇంద్రజిత్ మహంతితో కలిసి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె దుర్గాబారి తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారు. అక్కడి తేయాకు కార్మికులతో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్రపతి పలు ప్రశ్నలు అడిగారు. మీ పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నారా? మీకు ఉచిత బియ్యం, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని అష్టమి ముండా అనే మహిళను రాష్ట్రపతి అడిగారు. ఈ పర్యటనలో తన వెంట ఉన్న సిఎం మాణిక్ సాహా, స్థానిక ఎమ్మెల్యే కృష్ణధాన్ దాస్‌లను గుర్తుపట్టగలరా? అని కార్మికుల్ని అడగ్గా వారంతా తెలుసు అన్నట్లుగా స్పందించారు. వీళ్లు ఇక్కడివారే మీకు ఏ సమస్య ఉన్నా వారిని సంప్రదించండి అని తేయాకు కార్మికులకు రాష్ట్రపతి సూచించారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతి త్రిపుర స్టేట్ రైఫిల్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తేయాకు కార్మికులతో రాష్ట్రపతి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే దాస్ మీడియాతో మాట్లాడారు. తొలిసారి ఒక రాష్ట్రపతి తమ తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారని ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి రాక సందర్భంగా తేయాకు గార్డెన్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## సైనిక శక్తితో సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరు స్పష్టం చేసిన తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** తమ దేశం క్షేమంగా ఉంటేనే ప్రపంచానికి సెమీకండక్టర్ల సరఫరాలు సురక్షితంగా ఉంటాయని తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా పేర్కొన్నారు. ఆమె అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా చిప్స్ సరఫరాపై కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా ఏ మాత్రం దుందుడుకుగా వ్యవహరించినా దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సైనిక శక్తితో తమ సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరన్నారు. వాంగ్ తన పర్యటనలో భాగంగా సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో మాట్లాడారు. తైవాన్ విషయంలో జోక్యం చేసుకొంటే చైనాపై ఆ ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన చిప్స్ తయారీ కాంట్రాక్టర్ అయిన తైవాన్ సెమీకండక్టర్ మానిఫ్యాక్చరింగ్ కంపెనీని సైనిక శక్తితో స్వాధీనం చేసుకుంటే అది కార్యకలాపాలను నిలిపివేస్తుందని పేర్కొన్నారు.

తైవాన్‌కు ఏమి జరిగినా దాని ప్రతికూల ప్రభావం ప్రపంచంపై పడుతుంది అని గతంలో అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను వాంగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదే విషయాన్ని తాను మరోరకంగా చెప్పాలనుకుంటున్నట్లు వెల్లడించారు. తైవాన్ క్షేమంగా ఉంటే ప్రపంచ సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. అమెరికా దాని మిత్రదేశాలతో కలిసి అత్యంత సమర్థంగా చిప్స్ ఉత్పత్తి చేయడానికి తైవాన్ అత్యంత ఆసక్తిగా ఉంది అని పేర్కొన్నారు. అమెరికా, తైవాన్ సంబంధాలు బలోపేతం చేయడంపై అమెరికా కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు మద్దతునివ్వడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. అమెరికా దేశీయంగా చిప్స్ తయారీ పరిశ్రమను ప్రోత్సహించడంపై తాము ఆందోళన చెందడం లేదని



వాంగ్ పేర్కొన్నారు. తైవాన్‌లో దాదాపు 40 ఏళ్లుగా నిర్మించుకొంటూ వచ్చిన సెమీకండక్టర్ పరిశ్రమ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. తైవాన్ వంటి మరో సరఫరా వ్యవస్థను సృష్టించడంగానీ, భర్తీ చేయడంకానీ చాలా కష్టమని వాంగ్ పేర్కొన్నారు.



## వివిటి,ఎపి, ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 12 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అవగాహనా ఒప్పందాని న్ని ఇరు సంస్థల ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఐబిఎస్ గ్లోబల్ ఒక పోలండ్ ఆధారిత సంస్థ. సాంకేతిక ఉత్పత్తి అభివృద్ధికి సహకరించడానికి మరియు ప్రపంచ స్థాయిలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయం ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వివిధ కార్యక్రమాలు మరియు ఈవెంట్‌లను అమలు చేయడానికి ఐబిఎస్ గ్లోబల్ తన మద్దతును అందిస్తుంది. ఇన్నోవేటర్లు మరియు స్టార్టప్‌లకు నిధులు మంజూరు అవకాశాలను అన్వేషించడానికి అవాహనా ఒప్పందం ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి తెలిపారు. ఐబిఎస్ గ్లోబల్‌తో అవగాహనా ఒప్పందం ద్వారా విఐటి-ఎపి విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఆచార్యులు అంకుర సంస్థల ఏర్పాటు మరియు నూతన ఆవిష్కరణలకు అవసరమైన గ్రాంట్ పొందేందుకు ఐబిఎస్ గ్లోబల్ సహాయపడుతుందని ఆ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామన్ తేజ వెనిగళ్ల తెలియజేశారు.

## మనీలాండరింగ్‌కేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట ఆధారాలు లేవని కొట్టివేసిన ఫెడరల్‌కోర్టు

**ఇస్లామాబాద్, అక్టోబరు 12:** మనీలాండరింగ్‌కేసులో పాకిస్తాన్‌ప్రధానితోపాటు ఆయన కుమారుడిని నిర్దోషిగా తేలుస్తూ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేక న్యాయస్థానం బుధవారం తీర్పుచెప్పింది. ఈకేసులోప్రధాన మంత్రి షెహబాజ్ ఆయన కుమారుడు పంజాబ్ మాజీ సిఎం హంజా షెహబాజ్‌లకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంటూ న్యాయమూర్తి ఇజాజ్ హసన్ తీర్పు వెల్లడించారు. అయితే ఈకేసులో ప్రధానమంత్రి చిన్నకుమారుడు సులేమాన్‌ను మాత్రం కోర్టు ఇప్పటికే నేరస్థుడిగాప్రకటించింది. 2019నుంచి పరారీలో ఉన్న ఆతడు యుకెలో ఉన్నట్లు సమాచారం. రూ.1600 కోట్ల పాకిస్థాన్ కరెన్సీకి సంబంధించి షెహబాజ్‌తోపాటు ఆయన కుమారులపై అవినీతినిరోధక చట్టం, యాంటి మనీలాండరింగ్‌చట్టంలోని పలుసెక్షన్లకింద 2020 నవంబరులో కేసులునమోదయ్యాయి.

వీటిలో ఇప్పటికే షెహబాజ్ చిన్నకుమారుడు నేరస్థుడిగా నిర్ధారణకాగా ప్రధానిపై విచారణకొనసాగింది. ఇందులోభాగంగా తుదివాదనలు అక్టోబరు రెండోవారంలో మొదలయ్యాయి. ప్రధాని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది అమ్జద్ పర్వేజ్ ఎఫ్ఐఎ చేసిన ఆరోపణలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని తెలిపింది.

## 62.78 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు 65.64 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఎక్కడా తగ్గుతున్న దాఖలాలులేవు. కొత్తకేసులు స్వల్పస్థాయిలోనే ఉన్నా నమోదవుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 62.78 కోట్లమందికికరోనాసోకి 65.64 లక్షలమంది చనిపోయారు. మరో 38,677 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.73కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.03 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,023 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు.



# లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు తెలుసు

## నోట్ల రద్దు కేసులో కేంద్రానికి సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రభుత్వ విధాన నిర్ణయాల సమీక్షపై లక్ష్మణరేఖగురించి తమకు తెలుసునని అయితే ఈసమస్య కేవలం విద్యాపరమైన కసరత్తుగా మారిందా లేదా అనే నిర్ధారణకు రావాలంటే 2016 నోట్లరద్దునిర్ణయాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ ధర్మాసనం ముందు ఏదైనా సమస్య తలెత్తినపుడు సమాధానం చెప్పడం తన విధి అని గమనించిన జస్టిస్ ఎస్ఎ నజీర్‌నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులధర్మాసనం కేంద్రాన్ని భారతీయ రిజర్వుబ్యాంకులను తమ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 500 నోట్లరద్దును సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమగ్ర అఫిడవిట్లు ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. వెయ్యినోట్ల రద్దుపై చట్టాన్ని సరైన కోణంలో సవాలుచేయనిపక్షంలో సమస్య తప్పనిసరిగా విద్యాపరంగానే ఉంటుందని అటార్నిజనరల్ ఆర్ వెంకటరమణి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు హానికలిగించే అక్రమ నగదు బదిలీని అరికట్టేందుకు అధిక విలువకలిగిన బ్యాంకునోట్లను ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధిక విలువకలిగిన బ్యాంకునోట్లచట్టం 1978లో ఆమోదించామని అడ్వకేట్‌జనరల్ తెలిపారు. ఈ కసరత్తు విద్యాపరంగా ఉందా లేక అసంబంధంగా మారిందా అన్నది ప్రకటించాలంటే ఇరుపక్షాలు అంగీకరించనందున సమగ్రపరిశీలన అవసరమని పేర్కొన్నారు. లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు ఎల్లప్పుడూ తెలుసని కానీ అదిచేసిన విధానాన్నే పరిశీలించాలని జస్టిస్‌లు బిఆర్ గవాయి, ఎఎస్‌బోపన్న, వి. రామ సుబ్రహ్మణియన్, బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా విద్యారంగ సమస్యలపై కోర్టుసమయాన్ని వృథా చేయకూడదని అన్నారు. పిటిషనర్ వివేక్ నారాయణ శర్మ తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ మాట్లాడుతూ ఈకేసులను రాజ్యాంగ ధర్మాసనం ముందు ఉంచాలని మునుపటి బెంచ్ చెప్పినందున రాజ్యాంగ ధర్మాసనం సమయం వృథా అనే పదాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు. సీనియర్ న్యాయవాది చిదంబరం తన వాదనలు వినిపిస్తూ ఈసమస్య అకడమిక్‌గా మారలేదని, అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించాల్సి ఉందన్నారు. ఈ తరహా నోట్లరద్దుకు పార్లమెంటుప్రత్యేక చట్టం అవసరయిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇపుడు ఈకేసును నవంబరు తొమ్మిదవ తేదీకి విచారణ చేస్తామని వాయిదావేసింది. 2016 డిసెంబరు 16న అప్పటి చీఫ్‌జస్టిస్ టిఎస్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసన నిర్ణయం చెల్లుబాటు ఇతర సంబంధిత అంశాలను అధికారిక ప్రకటనకోసం ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి సూచించింది. బ్యాంకు ఖాతాలలో జమచేసిన నిధులనుంచి నగదు ఉపసంహారణపై పరిమితి చట్టంలో ఎటువంటి ఆధారంలేదని, మరియు ఆర్టికల్ 14,19, 21ని ఉల్లంఘించినట్లుందా అన్నది ధర్మాసనం పరిశీలనలో ఉండాలన్నారు. 14వ అధికరణం చట్టంముందు సమానత్వాన్ని అందిస్తుందని, 19వ అధికరణం వాక్, భావప్రకటనాస్వేచ్ఛకు సంబంధించినదని, 21వ అధికరణం జీవితం వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించే ప్రాథమిక హక్కుతో వ్యవహరిస్తుందని అన్నారు. ధర్మాసనం విచారణకోసం అనేక ప్రశ్నలను కూడా రూపొందించింది.

## రిటైల్ ద్రవ్యోల్బణం 7.41%

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత్‌లో రిటైల్‌ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 7.41శాతానికిపెరిగింది. గడచిన ఏప్రిల్‌నుంచి చూస్తే అత్యంత గరిష్టానికి చేరింది. ఆహారం, విద్యుత్ వ్యయాలుపెరగడంతో ఏప్రిల్‌నుంచి గరిష్టస్థాయిలోపెరిగినట్లు తెలుస్తోంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన గణాంకాలనుచూస్తుంటే సిపిఐ ద్రవ్యోల్బణం ఏడాది క్రితం ధరలతరహాలోనే నమోదయింది. గత ఏడాది ఇదేనెలలో కూడా 7.41శాతంగా నమోదయింది. అదే అంతకుముందు ఆగస్టునెలలో ఏడుశాతంగా ఉంది. ధరలపెరుగుదలకారణంగా ఆర్‌బిఐ తన మానిటరీ పాలసీ కమిటీలో ద్రవ్యోల్బణం ప్రామాణికంగా వడ్డీరేట్లను మరోసారి సరవించే అవకాశాలున్నాయని నిపుణులుచెపుతున్నారు. కీలక రెపోరేట్లను మూడేళ్ల గరిష్టానికి అంటే 5.9శాతానికి పెంచింది. నాలుగుసార్లు రెపోరేట్లను పెంచింది. కేంద్ర బ్యాంకు మరింతగా పాలసీ సిరవణలకు వచ్చే అవకాశాలను ఈ ద్రవ్యోల్బణ పెరుగుదల స్పష్టంచేస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ గతంలోనే ద్రవ్యోల్బణం కట్టడికిచర్యలుచేపట్టాల్సి ఉందని, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం పడకుండాచూడాలని తెలిపిన సంగతి తెలిసిందే. రిటైల్‌ద్రవ్యోల్బణంలో ఎక్కువగా ఆహార విభాగంలోనే ధరలుపెరిగాయి. నిత్యావసర పంటలు గోధుమలు, బియ్యం, పప్పుదినుసులు వంటివి గృహావసరాల బడ్జెట్‌ను పెంచుతూ పోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగాకూడా కొన్ని పరిణామాలు ధరలపై ప్రభావంచూపించాయి. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే కొవిడ్ సంబంధిత ఆర్థిక షాకులు ఎదుర్కొంటున్నది.ఆహారం, ఇంధన ధరలుపెరగడంతో సామాన్యమధ్యతరగతి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 79 నుంచి 82 రూపాయలకు చేరింది. ఇప్పటివరకూ డాలరుతో చెలామణిచూస్తే పదిశాతం వరకూ తగ్గింది. దీనితో రిజర్వుబ్యాంకు డార్లకొనుగోలుపై దృష్టిపెట్టింది. 100 బిలియన్ డాలర్లుతో డాలర్లకొనుగోలుకు మార్కెట్ జోక్యంతో కొంతమేర కట్టడి అయింది. డాలర్‌చెలామణి పెరగడంవల్లనే భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు అడుగంటిపోతున్నాయి.





## శాశ్వత అధ్యక్ష పదవి కోసం

# జిన్‌పింగ్ కలలు

## కమ్యూనిస్టు సమావేశాలే ఇందుకు వేదిక

**బీజింగ్, అక్టోబరు12:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం అయిన చైనా అధ్యక్షుడిగా జీజిన్‌పింగ్ మూడోసారి ఆదేశ అధ్యక్షుడగా వచ్చేందుకు తన శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. ఈనెల 16వ తేదీ జరిగే 20వ చైనా కమ్యూనిస్టుపార్టీ మావేశాల్లో మరోసారి అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన కసరత్తులు వేగవంతంచేసారు. మావో జెడాంగ్ తర్వాత జిన్‌పింగ్ అత్యంత శక్తివంతమైన సమర్ధనేతగా చైనాలోకనిపిస్తున్నట్లు రాజకీయ నిపుణుల విశ్లేషణ. ఎనిమిదవ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ కాలక్రమేణా పార్టీపై పట్టు బిగించారు. చైనాను సమిష్టి నాయకత్వ సాంప్రదాయ నుంచి బైటికి తెచ్చేందుకు కృషిచేసాడు. కొన్నిసార్లు నిస్పందేహంగా, కొన్నిసార్లు సంయమనం పాటించి అన్ని వ్యూహాలద్వారా తన ప్లాన్ చాపకిందనీరులా అమలుచేసాడు. అయితే వాటిని అమలుచేడం అంత తేలికకాదని తేలిపోయింది. 2013లో చైనా అధ్యక్ష బాద్యతలు తర్వాత జిన్‌పింగ్ ద్రోహులు, అవినీతిపరులు, అసమర్థులని భావించే అధికారులను తొలగించాలనే నిర్ణయించారు. ఆ ఖాళీ స్థానాలను తనమిత్రపక్షాలతో భర్తీచేయడంతో జిన్‌పింగ్ అధికారాలు పటిష్టంచేసుకున్నారు. జిన్‌పింగ్ తన పదవీకాలంలో ఇప్పటివరకూ 47 లక్షలమంది అధికారులపై విచారణలు జరిపించారని అంచనా. 2013లో పదవికి వచ్చినా 2015 తర్వాత చైనా ఆర్మీపై తన పట్టును బలోపేతం చేసేందుకు కృషిచేసారు. చనిపోయేంతవరకూ చైనాకు శాశ్వత అద్యక్షుడుగా కొనసాగాలనికలలు కంటున్న జిన్‌పింగ్ కలలకు ఆదేశ సైన్యం ప్రతిబంధకం కావచ్చు.

ముందే పసిగట్టిన జిన్‌పింగ్ అన్ని తిరుగుబాట్లను అరికట్టేందుకు 2015నుంచి సైన్యంలో విస్తృత సంస్కరణలు తొలగింపులను షురూ చేసారు. తనకు నమ్మకస్తులైన వారిని ఉన్నతస్థానాల్లో నియమించుకున్నాడు.

## నరబలి కేసులో నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ

కోచి, అక్టోబరు 12: కేరళలోని పతనంతిట్టలో నరబలికి పాల్పడ్డారని అరెస్టుచేసిన నిందితులు ముగ్గురికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు. కడవంత్ర పోలీసులు బుధవారం ఉదయం ఎర్నాకుళంలోని జ్యుడిషియల్‌ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మహ్మద్‌షఫీ, భగవత్‌సింగ్, ఆతనిభార్య లైలాలను హాజరుపరిచారు. మృతురాలు పద్మసోదరి పళని అమ్మ ఫిర్యాదు మేరకు కేరళపోలీసులు దర్యాప్తు చేపట్టారు. లాటరీ టికెట్లు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్న పద్మ ఈ ఏడాది సెప్టెంబరు 26 నుంచి కనిపించకుండాపోయిందని ఎమ్మెల్యే పళని అమ్మ ఫిర్యాదుచేసారు. గతనెల 26న షఫీ ఆమెను వాహనంలో తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడు బాధితురాలిని వాహనంలో తీసుకెళుతున్న దృశ్యాలు సిసిటివి విజువల్స్ నుంచి లభించాయనిపోలీసులు అందచేసిన రిమాండ్‌రిపోర్టులో వెల్లడించారు. నిందితుడిని పోలీసు శైలిలో విచారించగా ఆరోజు పతనంతిట్ట జిల్లా ఎలంతూరులోని ఓ ఇంట్లో ఆమెను ముగ్గురుకలిసి హత్యచేసినట్లు తేలింది. ఒక అడల్ట్‌మూవీలో నటించేందుకు డబ్బులు ఇస్తానని నిందితులు ఆమెకు ఎరవేసినట్లు నివేదికలో వెల్లడించారు. రిమాండ్‌రిపోర్టుప్రకారం ఈ ఏడాదిజూన్‌లో రోస్లిన్ అనే మరో మహిళను నిందితులు హత్యచేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్యకు గురైన ఇద్దరు మహిళల మృతదేహాలను ఇంటి ఆవరణలో వెలికితీసారు. ముగ్గురునిందితుల్లో సింగ్ ఆతనిభార్య లైలాలు భౌతిక శ్రేయస్సుకోసం నరబడికి కుట్రపన్నారు.



నిందితులు బాధితురాలి శరీరాన్ని 56 ముక్కలుచేసి నరబలి ఇచ్చినట్లు తేలింది. ఇందుకోసం తవ్విన గుంతల్లోనే శరీరభాగాలను పూడ్చిపెట్టినట్లు రిమాండ్‌రిపోర్టులోపేర్కొన్నారు. బాధితురాలిని తీసుకెళ్లేందుకు ఉపయోగించిన వాహనం నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును మరింతగా విచారించేందుకు బాధితులకు సంబంధించిన మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకునేందుకు నిందితుల కస్టడీ అవసరమని పోలీసులు కోర్టుకు నివేదించారు.

# వర్కింగ్ కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తా పార్లమెంటరీబోర్డు పునరుద్ధరిస్తా

## కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే తాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కూడా ఎన్నికలు నిర్వహిస్తానని అధ్యక రేసులో ఉన్న అభ్యర్థి శశిథరూర్ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అమలుచేసిన డిక్లరేషన్‌నుపూర్తిగా అమలుచేస్తానని మేధోమధనం కీలకనిర్ణయాలన్నింటినీ అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరువనంతపురం ఎంపి పేర్కొన్నారు. అలాగే పార్లమెంటరీ బోర్డు పునరుద్ధరణ అవసరమయితే ప్రస్తుత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపరంగా అధి కారాలను వికేంద్రీ కరించాలని, పార్టీలోని అట్టుడుగుస్థాయి ఆఫీస్‌బేరర్లకు నిజంగా అధి కారాలు అవసరమేనన్నారు.



కాంగ్రెస్ అధ్యక్షపదవిలో తాను ఎన్నికైతే పార్టీకోసం తన ప్రణాళికలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. మా అంతర్గతంగా పార్టీని శక్తి వంతం చేసేందుకు వర్కింగ్‌కమిటీకి ఎన్నికలను పిలవడం ఒక ముఖ్యమైన కీలక అడుగు అని అన్నారు. అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంచుతామన్నారు. సిడబ్ల్యుసి ఎన్నికలు 25 ఏళ్లకాలంగా నిద్రాణంగా ఉన్న పార్లమెంటరీబోర్డు పునరుద్ధరణ ఏకగ్రీవంగా ఆమోదించిన ఉదయ్‌పూర్ డిక్లరేసన్‌కు అవసరమైన ప్రస్తుత సంస్థాగత రాజ్యాంగ క్రమాన్ని పూర్తిగా అమలుచేస్తానని శశిథరూర్ అన్నారు. 2020 డిసెంబరులో సంస్థాగత సంస్కరణలు రావాలని సోనియా గాంధీకి లేఖరాసిన 23 మందినేతల్లో శశిథరూర్‌కూడా ఉన్నారు. 50 సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్నవారికి విస్తృత ప్రాతినిధ్యం కల్పించాలని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకోసం పార్టీని సమాయత్తంచేయడానికి విస్తృత స్థాయి సంస్థాగత సంస్కరణలున్నాయని ఒకే వ్యక్తికి ఒకే పదవి ఒకే కుటుంబం ఒక టికెట్ వంటి నియమాలు అమలుకావాల్సి ఉందేనన్నారు. పిసిసిలు, బ్లాక్‌కాంగ్రెస్ నేతలకు అధికారాలిచ్చి రాష్ట్రాల్లో పార్టీని బలపరచాలని తాను భావిస్తున్నట్లు తెలిపారు. మనందరం అన్న నినాదాన్ని ఇష్టపడతానని క్షేత్రస్థాయి నాయకులకు అధికారాలను అప్పగించడం, కార్య కర్తలను భాగస్వాములను చేయడం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడమే పరిపాలన కీలకాంశాలన్నారు.

## రూ.12 వేల కోట్లతో ఎన్టీపిసివిస్తరణ

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)ని 12 వేల కోట్ల రూపాయలతో విస్తరించనున్నారు. ఇందుకు గాను ప్రైవేటు ప్లేస్‌మెంట్‌లో నాన్‌కన్వర్టబుల్ బాండ్ల జారీ ద్వారా సమకూ ర్చుకోవాలని నిర్ణయించింది. నిధుల సమీకరణకు కావాల్సిన మెజార్టీ వాటాదార్ల ఆమోదం కూడా ఇప్పటికే లభించింది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా వివిధ విడతలుగా ఈ మొత్తం నిధులను సమకూర్చుకోవాలని భావిస్తోంది. వీటిని నిర్వహణ మూలధనం, మూలధన వ్యయంతో పాటుగా, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని ఎన్టీపీసీ యాజమాన్యం తీర్మానించింది.

## సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్‌గా హర్షారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:**సింగరేణి కాలరీస్ నూతన స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్టు సీనియర్ న్యాయవాది పి శ్రీహర్షరెడ్డినియమితులయ్యారు. ఈ సందర్భంగా సింగరరేణి జీఎం కె సూర్యనారాయణ, సింగరేణి న్యాయ సలహాదారు లక్ష్మణ్, న్యాయ విభాగం అధిపతి జి ప్రదీప్ బుధవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన న్యాయ పరమైన అంశాలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. కంపెనీకి న్యాయ పరమైన సహాయ సహకారాల్లో విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు. సంస్థ తరపున వివిధ కేసుల్లో న్యాయ స్థానానికి ఇవ్వాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. దీన్ని పురస్కరించుకుని హర్షారెడ్డి మాట్లాడుతూ సింగరేణి న్యాయ పరమైన విషయాల్లో పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. స్టాండింగ్ కౌన్సిల్‌ను కలిసిన వారిలో డిప్యూటీ లా మేనేజర్ మాధవి, సీనియర్ లా అధికారులు కౌశల్, వెంకట్రావ్ ఉన్నారు.

## రైతులను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ వరి విత్తనాలు పలువురు రైతులను నిండాముంచాయి. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో నకిలీ వరి విత్తనాలతో పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంటియు రకానికి చెందిన వరి విత్తనాలు పలుజిల్లాల్లో సాగు చేయగా, ఇప్పుడు అవి దిగుబడి రావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఈవిధంగానే వరంగల్ జిల్లా దోర్నకల్ మండలంలోని పలువురు రైతులు ఎంటియు 1156రకం వరి విత్తనాలను సాగు చేయగా అవి దిగుబడి రావడం లేదని రైతులు గుర్తించారు. 20 మంది రైతులు 50ఎకరాల్లో ఈరకం వరి విత్తనాలు సాగుచేసి నష్టపోయినట్లు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇప్పటివరకూ ఎకరానికి 25వేల రూపాయల పెట్టుబడి పెట్టారు. వరి పిలక దశకు రావడంతో కంకులు రాకుండా పోయాయి. ఈ నేపథ్యంలో ఎకరానికి 10బస్తాలు కూడా ధాన్యం అయ్యే పరిస్థితి లేకుండాపోయిందని పలువురు రైతులు చెబుతున్నారు.

## లంపి స్కిన్‌తో 19 పశువులు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:**తెలంగాణలో పశువులకు లంపి స్కిన్ వ్యాపించడంతో 19 పశువులు మృతి చెందాయి.రాష్ట్రంలోని 5 జిల్లాల్లో ఈ పశువులుచనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 537 గ్రామాల్లోకి లంపి స్కిన్ వైరస్ వ్యాపించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ మొత్తంగా 4,564 లంపిస్కిన్ వైరస్ కేసులు నమోదు కాగా, వీటికి సంబంధించి 288 పరీక్షలు నిర్వహించగా, 46 కేసులు పాజిటివ్‌గా తేలాయి. వీటిలో భువనగిరి జిల్లాలో 8కేసులు, నాగర్‌కర్నూలులో 6, గద్వాలలో 3, నల్లగొండలో 1 కేసు,జనగామ జిల్లాలో 1 కేసు నిర్ధారణ అయింది. మరోపక్క స్కిన్ వైరస్‌ను ఎదుర్కొనేందుకు 3,90 లక్షల గోట్‌ఫ్యాక్స్ వ్యాక్సిన్‌ను పశువులకు వేశారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 16న నిర్వహించనున్న ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో కలిసి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించగా బుధవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రాష్ట్రంలో ప్రిలిమినరీ పరీక్షను నిర్వహిస్తున్న 1019 పరీక్షా కేంద్రాల చీఫ్‌సూపరింటెండెంట్లతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీఎస్‌పీఎస్సీ చేపట్టే నియామకాల్లో గ్రూప్-1నియామకాలు ఎంతో ప్రతిష్టాత్మకమైవన్నారు. ఇందుకు సంబంధించిన నియామకాల్లో భాగంగా ఈ నెల 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా 1019 కేంద్రాల్లో నిర్వహిస్తున్నందున అధికారులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ ఆదేశించారు. పరీక్షకు ముందు చేపట్టాల్సిన పనులతోపాటు పరీక్ష నిర్వహణ రోజు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. పరీక్ష ముగిసిన అనంతరం చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతోపాటు రెవెన్యూ అధికారులకు సూచించారు. కమిషనర్ కార్యదర్శి అనితా రామచంద్రన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడుతూ వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషన్ సభ్యులు రమావత్ ధన్‌సింగ్, కారెం రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ బి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్ర ఆనంద్ తనోబా, డాక్టర్ ఆరవెల్లి చంద్రశేఖరరావు, ఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ యతిరాజులు, వర్రె వెంకటేశ్వర్లు, దుశ్చర్ల సత్యనారాయణ తదితరులు

## సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం

### అవగాహన సదస్సులో వక్తలు

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త :**సమాచార హక్కుచట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని పలువురు వక్తలకు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం సమాచార హక్కుచట్టం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గురుగుపల్లి యతిరాజులు, ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఐఏఎస్ దాసరి శ్రీనివాసులు, జలసాధన సమితి అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ తదితరులు హాజరై సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో సమాచార హక్కు చట్టం సామన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని అది అధికారులకు సామాన్యుడికి మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. ఈచట్టం వచ్చిన తర్వాత సమాచార సేకరణతోపాటు అధికారుల అలసత్వాన్ని నిరోధించడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో ఈచట్టాన్ని వినియో గించుకున్నట్లయితే అవినీతి రహిత పాలన అందించిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో రచయిత కొండవీటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు 28 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఎకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలి

- ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఉండాలి
- రెండు సంవత్సరాల కొకసారి జేఎల్ నియామకాలు జరిగేలా చూడాలి
- నవీన్ మిత్తల్‌కు ఇంటర్ విద్యపరిరక్షణా సమితి విజ్ఞప్తి



బుధవారం నవీన్‌మిత్తల్‌ను కలిసిన ఇంటర్ విద్యపరిరక్షణా సమితి

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల కంటే 3 నెలల ముందు నుంచి మధ్యాహ్నం భోజనం అందజేస్తే విద్యార్థులు విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని ఇంటర్ విద్య పరిరక్షణా సమితి నేతలు ఇంటర్ విద్య కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటర్ విద్య కమిషనర్, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా అదనపు బాధ్యతలు చేపట్టిన నవీన్ మిత్తల్‌కు ఇంటర్ విద్య పరిరక్షణా సమితి నేతలు కలిసి పలు విషయాలను పరిష్కరించాలని కోరారు. నవీన్ మిత్తల్ బుధవారం సంఘం నేతలు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్ విద్య కమిషనర్‌ను కలిసిన వారిలో ఇంటర్ విద్య పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామ కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, సమన్వయకర్త మైలారం జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, కోశాధికారి శోభన్ బాబు, నాయకులు లక్క స్వామి, సంగీత, విశాల, దుర్గాప్రసాద్, మృత్యుంజయ తదితరులు కలిశారు. ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌ను క్రియేట్ చేయాలని సూచించారు. అందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు సంబంధించిన పూర్తి సమాచారం ఉండేలా చూడాలన్నారు. ఈ-ఆఫీస్‌ను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కార్యాలయాలకు కూడా వర్తింపు చేయాలన్నారు. ఆర్‌జేడీ ఆఫీసుతోపాటు డీఐఈవో ఆఫీసుల్లో సిబ్బందిని నియమించి బలోపేతం చేయాల న్నారు. ఆర్‌జేడీ ఆఫీసును హైదరాబాద్‌కు తరలిం చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఏడాది డీపీసీని నిర్వహించేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి సర్క్యులర్ కూడా డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో ఉండేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఉండేలా చూడాలని, జేఎల్, లైబ్రేరియన్ పోస్టుల 10 శాతం నియామకం కోసం డీపీసీని నిర్వహిం చాలన్నారు. 317 జీవో అమలులో జరిగిన అవకతవకలను సరిచేయాలని నవీన్ మిత్తల్ దృష్టికి తీసుకెళ్లారు.

## కల్మషంలేని మహోన్నత వ్యక్తి మహమూద్ అలీ : పోచారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 12 ప్రభాతవార్త :** తాను ఎంత ఎదిగినా ఒదిగివుంటే గొప్ప మనస్తత్వం, మనస్సులో ఎలాంటి కల్మషంలేని మహోన్నతవ్యక్తి మహ్మూద్‌అలీ అని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర హోంశాఖమంత్రి మహ్మూద్‌అలీకి మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారమందించడం ఎంతో సబబుగా ఉందని యావత్ తెలంగాణ రాష్ట్రప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైనదని స్పష్టం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతిపిత పూజ్య బాపూజీ కన్నకలలు నిజంచేసేందుకు గాంధీజీ సత్యధర్మ శాంతి అహింస మార్గాలలో పయనిస్తూ తెలంగాణ శాంతి భద్రతలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మణికిరీటంగా వెలుగొందుతున్న అజా తశత్రువు, స్నేహశీలి రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీని శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, తిరుమల బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి సిరికొండ మధుసూదనాచారి సభాధ్యక్షతన బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ డా. బి.భీమ్‌రెడ్డి, తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, శిరోమణి వంశీరామరాజు, వసీముల్లాఖాన్, ఎంఎ రహీమ్, సీనియర్ పాత్రికేయుడు మహ్మద్‌రఫీ, డా. కుసుమ భోగరాజు, ఎం.శివకుమార్, ప్రముఖ గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితరులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి మహ్మూద్ అలీని ఘనంగా సత్కరించి మహాత్మాగాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం సీల్‌వెల్ సినీసుస్వరాలు 2సంవత్స రాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా పది రోజుల్లో 100 నవరసగీతాలను రికార్డు చేయించి వివిధసంస్థల ద్వారా 11 ప్రపంచరికార్డులు సాధిం చిన సోమ విజయప్రకాష్‌కు శృతిలయ సీల్‌వెల్ సంస్థలు ప్రత్యేక అభినందన సత్కారం గావించి కళాసేవా ప్రపూర్ణ బిరుదు ప్రదానం చేశారు. ముందుగా సీల్‌వెల్ బండారు సుబ్బారావు స్వాగతోపన్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని వివ రించారు.

మహ్మూద్‌అలీ మాట్లాడుతూ తన స్పందనలో తెలంగాణ మహాత్మ సిఎం కెసిఆర్ అని, ఆయన శిష్యుడైన నేను అహింసామార్గంలో శాంతి యుతంగా పోరాడి భారతదేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చిన భారత జాతిపిత మహాత్మా గాంధీ శాంతి స్ఫూర్తి పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, అందించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

జీవితాంతం మహాత్మా గాంధీ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానని వాగ్దానం చేశారు.



మహాత్మాగాంధీ శాంతిస్ఫూర్తి పురస్కారంతో మహ్మూద్‌అలీని సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి, మధుసూదనా చారి, బండారు సుబ్బారావు, ఆమని, దామోదర్ గుప్తా, మహ్మద్‌రఫీ, భీంరెడ్డి తదితర అతిథులు

## భారత్ జోడోయాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు

### ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రపై కామెంట్ చేసే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్‌కు, టిఆర్‌ఎస్ నేతలకు పదవులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ బిక్ష అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా అనూహ్య స్పందన వస్తుం దన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర భారత్ దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుంది. ఈనెల 24న తెలంగాణలో భారత జోడో యాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నుంచి రంగారెడ్డి జిల్లా శంషాబాద్, షాద్‌నగర్, జోగిపేట, మద్నూర్ మీదుగా మహారాష్ట్రలోకి ఎంట్రీ అవుతుందన్నారు. తెలంగాణలో 13 నుంచి 15 రోజులు పాటు 330 నుంచి 350కిలోమీటర్ల మేర సాగుతుం దన్నారు. రాహుల్‌యాత్రకు భారీ స్పందన ఉంటుందన్నారు. ప్రజలంతా యాత్రకోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏఐసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ తెలంగాణలో భారత్ జోడో యాత్రపై గాంధీభవన్‌లో గురువారం సమీక్షి స్తారన్నారు.



## పోచారం, గత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్‌ఎస్‌కు కొమ్ముకాస్తున్నారు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి టిఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని చెప్పడం బాధకరం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుత్తా రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న విషయాన్ని మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రచారం చేయాలంటే ముందు ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకసభ, రాజ్యసభ ఛైర్మన్ పదవులు, శాసనసభ స్పీకర్ పదవులు, గవర్నర్ పదవులు రాజ్యాంగ పరమైన పదవులుఅన్నారు. పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసిన తరువాత ఈ పదవులు చేపడతారు అన్నారు. అలాంటి రాజ్యాంగ పదవుల్లో కూర్చుని ఒక పార్టీకికొమ్ముకాయడం ఏమిటన్నారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎంపికయ్యే ముందు పార్టీకి రాజీనామా చేశారన్నారు. కానీ రాష్ట్రంలో టిఆర్‌ఎస్, బిజెపి పాలన వచ్చిన తరువాత రాజ్యాంగ పదవులకు విలువ లేకుండా పోయిందన్నారు. పోచారం, గుత్తా రాజ్యాంగ పదవుల్లో ఉంటూ టిఆర్‌ఎస్‌కు కొమ్ముకాస్తున్నారన్నారు. రాజ్యాంగ పదవుల విలువలు కాపాడాలని, వెంటనే గుత్తా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## నిజాం షుగర్స్ తక్షణమే తెరవాలి, పసుపు బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు వేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి సెక్రటరీ, రైతు ఐక్యవేదిక అధ్యక్షులు శేర్‌నర్సా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు,ప్రజాప్రతినిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకునివెళ్లి వాటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్దరణ చేయాలని, పసుపు బోర్డును ఏర్పాటుచేసి, పసుపు పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చి రూ.15వేల రూపాయల మద్దతు ధరను కల్పిం చాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో అకాల వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులందరికి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

## చెరువులోకి దూకి విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్(దుండిగల్), అక్టోబర్12 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు మందలించారని మనస్థాపానికి గురై ఓ కుమారుడు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కండ్లకోయ మల్లన్న కాలనీకి చెందిన బాలమాశన్న, అరుణల కుమారుడు ప్రభాజన్(21) బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. గత కొంతకాలంగా ప్రభాజన్ రాత్రి వేళలో చాలా లేటుగా ఇంటికి రావడం, ఉదయం పొద్దపోయిన తరువాత లేవడం గమనించిన తల్లిదండ్రులు పద్ధతి మార్చుకొని బద్దిగా ఉండాలని మందలించారు. తల్లిదండ్రులు తిట్టారని కోపంతో తన ద్విచక్రవాహనంపై బయటకు వెళ్ళి తిరిగిరాలేదు. ప్రభాజన్‌కు తల్లిదండ్రులు పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో కోపం తగ్గాక ఇంటికి తిరిగి వస్తాడని తల్లిదండ్రులు భావించారు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, చుట్టపక్కల గాలించినా ఫలితం లభించలేదు. తమ కుమారుడు కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఉదయం దుండిగల్ చెరువు సమీపంలో బైకు, చెప్పులు గమనించిన పోలీసులు ప్రభాజన్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఆ వస్తువులు తమ కుమారుడివేనని నిర్ధారించారు. వెంటనే పోలీసులు ఈతగాళ్ళ సహాయంతో చెరువులో గాలించగా ప్రభాజన్ మృతదేహంలభించింది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్‌లోనూ నుమాయిష్!

### హైదరాబాద్ తరహాలో నిర్వహణకు సన్నాహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** తెలంగాణతో పాటు యావత్ దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నుమాయిష్ కరీంనగర్‌లో తొలిసారిగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర ప్రణాళికా బోర్డ్ వైస్ చైర్మన్‌బోయినపల్లి వినోద్‌కుమార్ మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి నుమాయిష్ ఏర్పాటుపై చర్చించారు. చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ వెలుపల ఈ ఎగ్జిబిషన్‌ను కరీంనగర్‌లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తీగల వంతెన,మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్స్ వంటి అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో నిర్వహించాలని గతంలో నుమాయిష్ సభ్యులను మంత్రి గంగుల కోరారు. ఈ మేరకు బుధవారం నుమాయిష్ సభ్యులు మంత్రిని,ప్రణాళిక బోర్డు వైఎస్ చైర్మన్ కలిసి కరీంనగర్‌లో ఎగ్జిబిషన్ నిర్వహణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ వైఎస్ ప్రెసిడెంట్ అశ్విన్ మార్గం, ఫార్మర్ వైఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాశంకర్, సెక్రటరీ సాయినాథ్ దయాకర్,సభ్యులు వి.జయరాజ్ పాల్గొన్నారు.



స్థలాల పరిశీలన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## భారత్ జోడో యాత్రకు సభా ప్రాంగణాల పరిశీలన

### హాజరైన వీహెచ్, మాణిక్యం ఠాగూరు, బోసుబాబు, మహేష్‌గౌడ్ తదితరులు

**షాద్‌నగర్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి షాద్‌నగర్ మీదుగా వెళ్లనుండటంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో సభ ఏర్పాటు చేయడానికి టీ కాంగ్రెస్ నాయకులు సభ ప్రాంగణాల పరిశీలన చేపట్టారు. బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మాణిక్యం ఠాగూరు, సీనియర్ నాయకుడు వీహెచ్, బోసుబాబు, మహేష్‌గౌడ్, పొన్నం ప్రభాకర్ తదితర అగ్రనేతలు స్థలాలను పరిశీలించడానికి షాద్‌నగర్‌కు వచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్, కొత్తూరు తదితర ప్రాంతాల్లో సభ నిర్వహించడానికి అనువైన ప్రదేశం కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ముందు ఫెడరల్ ఫ్రంట్ అంటూ హల్‌చల్ చేశారని అది కుదరకపోతే ఇప్పుడు భారతీయ రాష్ట్ర సమితి అంటూ కొత్తగానం అందుకున్నారని వారు ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ భారత్ జోడో యాత్ర ప్రారంభించారని, ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారు పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ అగ్రనాయకులకు ఇచ్చిన హామీ ప్రకారం జోడో యాత్రకు ఘనస్వాగతం పలికి యాత్రను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నందిగామ ఎంపీటీసీలు కుమారస్వామిగౌడ్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కొమ్ము కృష్ణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ జాకారం శేఖర్, డైరెక్టర్ అంజిబాబుయాదవ్, ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్య, సత్యంరెడ్డి, చౌదరిగూడెం ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, కందివనం సింగిల్ విండో డైరెక్టర్ నర్సింలుగౌడ్, గుట్ట రాజు, మొగిలిగిద్ద గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, వార్డు మెంబర్ తబ్రీజ్, మాలిక్, రఘు, లతీఫ్, బ్యాగరి వెంకటేష్, హాజీపల్లి ఉప సర్పంచి సుదర్శన్, లింగారెడ్డిగూడ అశోక్, నవీన్, శివ, బుగ్గ శ్రావణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో రూ.2కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం



**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్ భారీలో మొత్తంలో హవాలా సొమ్ము పట్టుబడింది. బుధవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12లో ఓవాహనంలో తరలిస్తున్న రూ.2కోట్ల నగదు బయటపడింది. డబ్బును తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగదును సీజ్ చేశారు.డబ్బుతోపాటు నిందితులను బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. డబ్బుతో పట్టుబడ్డ కారు గుజరాత్‌కు చెందిన వ్యాపారి వ్యాస్ నవీచంద్ర భోగిలాల్‌దిగా గుర్తించారు. మార్వేల్ మెడోస్ అపార్ట్‌మెంట్, రామ్‌కోఠివ అడ్రస్‌తో కారు రిజిస్ట్రర్ అయ్యినట్లు పోలీసులు చెప్పారు. నిందితులు బిజినెస్ నిమిత్తం ఈడబ్బును తీసుకెళ్తున్నట్లు చెప్పినా అందుకు తగ్గ సాక్ష్యాధారాలు చూకపోవడంతో నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నగరంతో గత 10రోజుల వ్యవధిలో భారీ మొత్తంలో హవాలా సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పట్టుబడుతున్న నగదు మునుగోడు ఉప ఎన్నికకోసమే చేతులు మారుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో టాస్కు ఫోర్సు పోలీసులు మరింత నిఘా పెంచారు.

## ముగ్గురు ఉగ్రవాదులకు ఆరు రోజుల కస్టడీకి నాంపల్లి కోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా జంట నగరాలలో వరుస బాంబు పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన జాహెద్, సమీయు ద్దీన్, మజాన్‌లను మరింతగా విచారించేందుకు ఆరు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఈ ఉగ్రవాదులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని సిట్ పోలీసులు కోర్టులో గత సోమవారం నాడు పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై బుధవారం వాదనలు ముగిసిన తరువాత ముగ్గురు ఉగ్రవాదులను పది రోజులు కాకుండా ఆరు రోజుల కస్టడీ ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. గురువారం నుంచి ఆరు రోజుల పాటు వీరి విచారణ జరగనుంది. అనంతరం తిరిగి వీరి ని చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. కాగా ఈ ఉగ్రవాదులకు పాకిస్తాన్‌లో తలదాచుకున్న నలుగురు హైదరాబాద్ ఉగ్రవాదులతో పాటు ఆ దేశానికి చెందిన ఐఎస్ఐ తీవ్రవాదులతో సంబంధాలున్నాయని, ఈ క్రమంలో ముగ్గురిని మరింతగా విచారించేంకు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరడం తెలిసిందే. తమ వినతికి కోర్టు అంగీకరించడంతో వీరిని విచారించి హైదరాబాద్‌లో ఉగ్ర కుట్ర కేసుల్లో మరిన్నివిషయాలు వెలికితీయాలని పోలీసులు భావిస్తున్నారు.

## పోడు భూములపై కమిటీ పేరుతో మరోసారి సిఎం మోసగిస్తున్నాడు

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** పోడు భూముల పరిష్కారం కోసం మరో కమిటీ అని సిఎం కెసిఆర్‌మోసం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ధ్వజమెత్తారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 15వ తేదిన గాంధీభవన్‌లో పోడు భూములపై అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మునుగోడు ఎన్నిక, రాహుల్ టూర్ అయిపోయిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా బస్‌యాత్ర ఉంటుందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు యాత్ర చేపడతామన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దున్నుకున్న వాడిని భూయజమానిగా గుర్తించాలన్నారు. అటవీ భూములను సాగుచేసుకుంటున్న వారికి పట్టాలిచ్చి రైతు బంధుకల్పించాలన్నారు. సర్కార్ స్పందించకుంటే బస్‌యాత్రతో ఆగదని తరువాత ఛలో హైదరాబాద్ ఉంటుందన్నారు.

# మునుగోడులో తగ్గేదేలే! అంటున్న పార్టీలు

నేడు వెళ్లనున్న మంత్రి కెటిఆర్

హుటాహుటిన ఢిల్లీకి బండి సంజయ్

మునుగోడు పోటీకి సిద్ధమైన టి.టిడిపి

ఉపఎన్నిక సందర్భంగా స్థానిక సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** మునుగోడు ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఆరు నూరైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉన్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు తగ్గేదేలే అంటూ ఎంత ఖర్చయినా పెట్టడానికి ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ప్రలోభాలు తారా స్థాయికి చేరాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానిక డబ్బుల పంపిణీ జోరందుకుంది. మద్యం విక్రయాలు కూడా రికార్డు స్థాయిలో పెరిగాయి. కుల, మహిళా, యువజన సంఘాలను మచ్చిక చేసుకునేందుకు అడిగినంత ముట్టచెబు తున్నాయి. మరోవైపు విందులు, వినోదాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఇస్తున్న తాయిలాలు ఓటర్లతో పాటు ఇతర ప్రాంతాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇప్పటికే ప్రధాన పార్టీల ఖర్చు వంద కోట్లు దాటిందనే ప్రచారం జరుగుతోంది. చౌటుప్పల్, మునుగోడులో బతుకమ్మ పండుగ సమయంలోనూ మహిళలకు ఒక్కొక్కరికి రూ.500 చెల్లించారని అంటున్నారు. ఈ మేరకు ఒక్కో చోట సుమారు 4వేల మందితో బతుకమ్మ పండుగ నిర్వహించారు. కొన్ని పార్టీల వారు, అభ్యర్థుల కుటుంబ సభ్యులు మున్సిపాలిటీలు, మండలాల్లో ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రతి చోట 8వేల మందికి విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని తెలుస్తోంది. నామినేషన్ సందర్భంగా కూడ వెంట వచ్చిన ప్రతి ఒక్కరికీ రూ.500, బిర్యానీ ప్యాకెట్, క్వార్టర్ లిక్కర్ కోసం లక్షల్లో ఖర్చు చేశారు. అదీగాక ఇతర పార్టీల్లో చేరి ఆ వెంటనే తిరిగి వచ్చిన నేతలకు కూడా పెద్ద ఎత్తున ప్యాకేజీలు ప్రకటించారని సమాచారం.

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రధాన పార్టీల సభలకే కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయి. సెప్టెంబర్ 20న మునుగోడులో కెసిఆర్, 21న అమిత్‌షా సభల కోసం దాదాపు 50 కోట్లకు పైగా ఖర్చయినట్లు ప్రచారం. చేరికల కోసం ఒక్కో సర్పంచ్‌కు రూ.20లక్షల నుంచి రూ.30లక్షల వరకు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులకు రూ.10లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఇచ్చి చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దసరా పండుగ రోజు నియోజకవర్గంలోని 298 బూత్‌లకు ప్రధాన పార్టీలు స్థానికంగా పండుగలు చేసుకునేందుకు రూ.5 వేల నుంచి రూ.10వేల అందజేశారని సమాచారం. అదీగాక ఎన్నికల్లో గెలవాలనే తపనతో అటు బిజెపి, ఇటు టిఆర్ఎస్ పోటాపోటీగా ఎంపీటీసీ స్థానాల స్థాయిలో రాష్ట్ర స్థాయి నేతలను ఇన్‌చార్జీలుగా నియమించుకున్నాయి. ఒక్కో నేత వెంట 25 నుంచి 30 మంది వరకు ఆ పరిధిలో ప్రచారం చేస్తున్నారు. వీరికి భోజనాలు, రవాణా ఖర్చులు భారీగానే అవుతున్నాయి, కుల సంఘాల సమావేశాలకు అంచనాలకు మించి లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, వనభోజనాలకు మున్సిపాలిటీలు, మండలాల వారీగా లక్షలు ఖర్చు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా, నల్లగొండ జిల్లా పరిధిలోని మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికకు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం ఉదయం తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించనున్నారు. బంగారిగడ్డ నుంచి చండూర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ హాజరు కానున్నారు. ఈ విషయాన్ని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీ ర్యాలీలో సిపిఐ, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ... రాజగోపాల్‌రెడ్డి ఓడగొట్టేందుకు మునుగోడు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి తన వ్యాపార లావాదేవీల కోసమే రాజీనామా చేసి, ఉప ఎన్నికకు కారణమయ్యారు. నాలుగేండ్లలో మునుగోడును పట్టించుకోని, రాజగోపాల్ ఇప్పుడేం అభివృద్ధి చేస్తారు అని ప్రశ్నించారు. మిషన్ భగీరథకు డబ్బులు ఇవ్వమని నీతి నీతి అయోగ్ కేంద్రానికి సిఫారసు చేస్తే మోడీ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా మునుగోడు ప్రజలు ఎప్పట్నుంచో ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్ సమస్యకు సిఎం కెసిఆర్ శాశ్వత విముక్తి కల్పించారని తెలిపారు. ఇదిలా ఉండగా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరారు. ఆయన గురువారం కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు. మునుగోడు ఉప ఎన్నిక వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు టిడిపి సన్నద్ధమైంది. టిడిపి నుంచి పోటీ చేయనున్న అభ్యర్థి గురువారంనాడు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

కాగా మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం స్థానిక సెలవు ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ రోజు(నవంబర్ 3)న స్థానికంగా సెలవు ప్రకటించేందుకు నల్లగొండ, యాదాద్రి భువనగిరి కలెక్టర్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పోలింగ్ కేంద్రాలు ఉన్న కార్యాలయాలు, సంస్థలకు పోలింగ్ ముందు రోజు కూడా సెలవు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేసే కార్యాలయానికి లెక్కింపు రోజున కూడా సెలవు ఇవ్వాలని ఆదేశించింది. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సమ్మె విరమించిన విఆర్ఎలు

≫ గురువారం నుంచి విధుల్లోకి వెళ్లనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంతో విఆర్ఏల చర్చలు సఫలమయ్యాయి. గత కొద్దిరోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఏలు... సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం బిఆర్కేఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో విఆర్ఏల సంఘం ప్రతినిధులు సమావేశమై చర్చలు జరిపారు. సమ్మె విరమణ దిశగా సిఎస్ చేసిన ప్రతిపాదనలకు వారు అంగీకరించారు. ఆ వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు విఆర్ఏలు ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారం కోసం 80 రోజుల క్రితం నిరాహార దీక్షలకు దిగిన విఆర్ఏలు... తమ సమస్యలు పరిష్కారం అయితేనే సమ్మె విరమిస్తామని భీష్మించారు. ఈ క్రమంలో పలువురు వీఆర్ఏలు కూడా చనిపోయారు. అయినా కూడా విఆర్ఏలు వెనక్కు తగ్గలేదు. ఇటీవలే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విఆర్ఏలతో మంత్రి కెటిఆర్ చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. నాడు విఆర్ఏలు ప్రస్తావించిన ప్రధాన డిమాండ్లను సూత్రప్రాయంగా కెటిఆర్ అంగీకారం తెలపగా... తాజాగా సిఎస్ ఆ డిమాండ్ల పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతోనే విఆర్ఏలు సమ్మె విరమించారు. సిఎస్‌తో చర్చలు ముగిసిన అనంతరం ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి మాట్లడుతూ... సిఎస్ సోమేశ్‌కుమార్‌తో జరిపిన చర్చలు సఫలం కావడంతో గురువారం నుంచి విధులకు హాజరవుతామని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన తర్వాత సమస్యలను పరిష్కారిస్తామని సిఎస్ చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ప్రమోషన్లు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరామని, సిఎస్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. విఆర్ఏలు గత 80 రోజులుగా వారి హక్కుల కోసం ఉద్యమం చేశారు. సమ్మెకాలం జీతం, దానితో పాటు సమ్మె చేస్తున్నప్పుడు చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవడం వంటి వాటిపై మునుగోడు ఉప ఎన్నిక తర్వాత విఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని సిఎస్ తెలిపారని పేర్కొన్నారు. ప్రమోషన్లు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరగా సిఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సిఎస్ హామీతో నవంబర్ 7 నుంచి కొత్త పేస్కేలు అమలు కానున్నట్లు తెలుస్తోంది. విఆర్ఏలు గురువారం నుంచి విధులకు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ హాజరు

≫ యూనివర్సిటీలు తప్పకుండా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని మెమోలో పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యాసంస్థలన్నీ అమలు చేయాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లోని విద్యార్థులకు పై తరగతులకు వెళ్లడానికి అటెండెన్స్ ఆధారంగా ఉపయోగపడుతుందని.. అలాగే వారికి ఈ-పాస్‌లో అటెండెన్స్ చేర్చడానికి, ఫీజురీయింబర్స్‌మెంట్ అమలుకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల తోపాటు బోధన, బోధనేతర సిబ్బందికి కూడా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు. సిబ్బంది అటెండెన్స్ ఆధారంగా వారికి పని దినాలను లెక్కించడానికి వీలవుతుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను అక్టోబర్ 1 నుంచి తప్పకుండా అమలు చేయాలని పేర్కొంటూ మెమో జారీ చేశారు. ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు అమలు చేస్తాయా? లేదా? అనేది చూడాల్సి ఉంటుంది. గతంలో రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బయోట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని సూచించగా విద్యార్థులందరికీ బయోమెట్రిక్ అమలు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు జేఎన్‌టీయూకి విజ్ఞప్తి చేశాయి. ఇప్పుడు రాష్ట్రంలోని కాలేజీల నుంచి యూనివర్సిటీల వరకు అన్ని విద్యా సంస్థలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడంతో అమలు ఎలా ఉంటుందనేది వేచి చూడాలి. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ అటెండెన్స్‌ను అమలు చేస్తుండగా.. రెండు రోజుల క్రితం మరో 4 జిల్లాల్లోనూ అమలు చేయాలని కోరుతూ పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలకు ఆదేశాలు ఇచ్చారు.

## 'నిఘా' నీడలో తిరుమల ఘాట్‌రోడ్లు

### అలిపిరి నుంచి జిఎన్‌సి వరకు త్వరలో సిసికెమెరాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ రెట్టింపవు తున్న భక్తుల సంఖ్య....ఏడుకొండల వెంకన్న ఆలయానికి కల్పించాల్సిన మరింత అదనపు భద్రత వెరసి ప్రపంచం లోనే అత్యంత పవిత్రమైన హిందూ దేవాలయం, శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండకు ఉన్న ప్రధాన ఘాట్‌రోడ్లను నిఘానీడ క్రిందకు తీసుకువచ్చే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుం టోంది. ఇందుకు అవసరమైన మేరకు రెండు, మొదటి ఘాట్‌రోడ్లపై నిఘానేత్రాలను ఏర్పాటుచేయడానికి చూస్తున్నారు. ఘాట్‌రోడ్లు రెండూ కూడా అటవీప్రాంతం నడుమన ఉండటం... ఈ రోడ్లపై నిత్యం రాకపోకలు సాగించే వాహనాల కదలికలతోబాటు భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యతనిచ్చేందుకు చర్చసాగుతోంది. ఘాట్ రోడ్లపై ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా.. వన్యప్రాణులు రోడ్లపైకి వచ్చినా వెంటనే గుర్తించి కనుక్కోవడానికి సులభమవుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఘాట్‌రోడ్లపై సిసికెమెరాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ టిటిడి నిఘాభద్రత విభాగం నివేదికలు సిద్ధంచేసింది. ఈ విషయంగా ఇటీవల ముగిసిన వెంకన్న సాలకట్ల బ్రహ్మో త్సవాల ముందు సివిఎస్‌ఓ నరసింహకిశోర్ ఘాట్‌రోడ్లను కూడా నిఘానీడలోనికి తీసుకువస్తామని సూచాయప్రా యంగా ప్రకటించారు. ఇప్పటికే తిరుమలక్షేత్రం ప్రాధాన్యత, భద్రత దృష్ట్యా మూడంచెల తనిఖీలు నిరంతరాయంగా జరుగుతోంది. దేవదేవుడు కొలువైన తిరుమలేశుని ఆలయంతో బాటు పరిసరాలు 24గంటలూ ప్రత్యేక భద్రత బలగాలు, ఆక్టోపస్, ఏపిఎస్‌పి, ఎస్‌పిఎఫ్ బలగాలు డేగకళ్లతో నిఘాను పర్యవేక్షిస్తున్నాయి. వీరితోబాటు అధునాతన నిఘా నేత్రాలు కూడా తిరుమల కొండంతా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు కేంద్ర కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తోంది. వీటిని పరిశీలించేందుకు ఈకేంద్రంలో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా అనుమానా స్పదంగా సంచరించినా, నేరస్థులు తచ్చాడినా, ఆలయం లోపల, వెలుపల పరిసరాల్లో మరింత నిశితంగా గమనిస్తుంటాయి. అయినా తిరుమల భద్రతను మరింత బలో పేతం చేసి అనుక్షణం అప్రమత్తంగా వుండేందుకు తిరుపతి అలిపిరి వద్ద సప్తగిరి తనిఖీ కేంద్రంలో నిశిత తనిఖీలు చేస్తుంటారు.

ఆ తరువాత తిరుమల ఆలయంలోనికి ప్రవే శించే ముందు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలో, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌లోనికి ప్రవేశించే ముందు భక్తులను భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది. ఇప్పటికే కలియుగవైకుంఠమ్ తిరుమల పుణ్యక్షేత్రంలో అటు లక్షలాదిమంది భక్తుల భద్రత, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ రక్షణ అంశాలకు సంబంధించి 1,679 సిసికెమెరాలు అందు బటులో ఉన్నాయి. వీటిద్వారా తిరుమలకొండపై నలు మూలలా నిఘా గమనిస్తూ పర్యవేక్షణ ఉంది. తరచూ ఆలయంలోపల హుండీ ప్రాంతం, ఆలయం వెలుపల దొంగలు, ఇతరత్రా కార్యకలాపాలకు సంబంధించి నిఘానేత్రాలు పసిగట్టి పోలీసులకు పట్టిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

**ఘాట్‌రోడ్లపై అవసరం ఎంతైనా..**

ప్రపంచనలుమూలల నుంచి ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. రెండేళ్ల ముందు వరకు రోజుకు సరాసరి 70వేలమంది వరకు వచ్చిన భక్తులు గత రెండు నెలలుగా ఏకంగాలక్షపైగానే చేరుతున్నారు. వస్తున్న భక్తులకు భద్రత, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పన తదితర వాటిపై టిటిడి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత సామాన్యభక్తులకు దర్శనం, వసతి మరింత సులభతరం చేస్తున్నారు. ఇదే సమయంలో తిరుమల ఘాట్‌రోడ్లపై నిఘాను మరింత నిశితంగా పర్యవేక్షించేందుకు ఆలోచన చేస్తున్నారు.

ఇప్పటికే తిరుమలకు నిత్యం వస్తున్న విఐపిలతోబాటు వివిఐపిల పర్యటన సమయంలో భద్రత బలగాలు తుపాకులతో, తనఖీ పరికరాలతో ఘాట్‌రోడ్లను జల్లెడ పడుతుంటాయి. కొన్ని సందర్భాల్లో భారీ వర్షాలు కురి సినా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తనిఖీలు ఆగవు. ఈ నేపథ్యంలో ఇరువైపులా 18 కిలోమీటర్ల దూరం ఉన్న తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌రోడ్డు, తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులపై అధునాతన సిసికెమెరాలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఏ మేరకు కెమెరాలు అవసరమవుతాయి, ఎంతదూరంలో ఈ కెమెరాలు అమర్చాలి, కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం, దాతల నుంచి సహకారం వంటి అన్ని కోణాల్లో యోచనచేస్తున్నారు. రానున్న పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆచరణలోకి తీసుకురావాలని టిటిడి అధికారులు అభిప్రాయంతో ఉన్నారు. ఇది సఫలీకృతమైతే ఘాట్‌రోడ్లపై నిఘా మరింత పెంచేదిశగా అడుగులుపడతాయి.

## వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసగిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా వ్యక్తి అరెస్ట్

క్యూఆర్ లింకుల ద్వారా లక్షల రూపాయలు కాజేసిన ముఠా

9 బ్యాంకులకు చెందిన రూ.7.34లక్షల రూపాయలు ఫ్రీజ్

విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న దేశ వ్యాప్త ముఠాకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడు పి.వెంకటేష్‌ను కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 2 నెలల కాలంలో జిల్లాలో ఒక పథకం ప్రకారం కోవిడ్-19 సందర్భంగా మరణించిన వ్యక్తుల ఆధారాలు సేకరించి వారి బంధువులకు ఓటీపీలు పంపి అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ముఠా వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాజీపేట మండలం మిడుతూరుకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కోవిడ్-19తో మృతి చెందిన వారి వివరాలు సేకరించి వారి బంధువులకు ఫోన్ చేసి తాము కలెక్టర్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా మృతి చెందిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపి వారిని మభ్యపెట్టి వారి బ్యాంకు ఖాతాల నుంచి లక్షలు కాజేశారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కడప నగరానికి చెందిన రమణారెడ్డి, నిర్మల, సునీత, ఖాజీపేటకు చెందిన నాగవేణి, పెండ్లిమర్రికి చెందిన విగ్నేశ్వరి, కృష్ణచైతన్య, ప్రొద్దుటూరుకు చెందిన జింక హరిత, బద్వేలుకు చెందిన ఆదిలక్ష్మిలు ఈ ముఠా చేతిలో సుమారు రూ.9లక్షల పైచిలుకు మోసపోయారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ నాగరాజును ఆదేశించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఈనెల 6వ తేదీ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ నాగరాజు, కడప సైబర్ క్రైం టీంల సహాయంతో ఈ కేసును ఛేధించి ఈ మోసానికి పాల్పడిన ముద్దాయి కడప-తాడిపత్రి రహదారి ఇర్కాన్ సర్కిల్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎపోలీసుల విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. ముద్దాయి మరికొందరితో కలిసి ఢిల్లీలో ఓ కాల్ సెంటర్ నడుపుతూ సదరు ముఠాలో ప్రధాన వ్యక్తులకు తన సమాచారం మేరకు వివరాలు సేకరించి మోసగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిబ్బందికి అభినందించి రివార్డులు అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ, డీఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో రూ.400కోట్లలో ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు

మంత్రి కెటిఆర్‌తో సమావేశమైన సంస్థ ఎండి ప్రదీప్ చౌదరి

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** వంట నూనెలలో అగ్రగామిగా ఉన్న ఫ్రీడం అయిల్ ఇకపై తెలంగాణ గడ్డపై తయారు కానుంది. ఈ మేరకు ఫ్రీడం ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు కోసం జెమిని ఎడిబుల్స్ సంస్థ రూ.400కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. సింగపూర్‌కు చెందిన గోల్డెన్ అగ్రిమెంట్ ఇంటర్నేషనల్, ఫ్రీడమ్ అయిల్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఈ పెట్టుబడి పెట్టనున్నారు. రూ.400కోట్లతో హైదరాబాద్ సమీపంలో ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేయనున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌తో జెమిని ఎడిబుల్స్ ఎండి ప్రదీప్ చౌదరి బుధవారం సమావేశం అయ్యారు. అనంతరం సంస్థ ఎండి ఈ ప్రకటన చేశారు. జెమిని ఎడిబుల్స్ సంస్థ నిర్ణయాన్ని మంత్రి కెటిఆర్ స్వాగతించారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాల సహకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో హరిత, నీలి, గులాబి, శ్వేతవిప్లవాలు కొనసాగుతున్నాయ న్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగుతో పసుపు విప్లవం దిశగా వెళ్తున్నట్లు మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. జెమిని ఎడిబుల్స్ సంస్థ పెట్టుబడి రాష్ట్రంలో వంటనూనెల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానంగా స్థానిక రైతులకు ఎంతో ఉపయోగపడు తుందని, భవిష్యత్తులో తెలంగాణలో మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేస్తామని సంస్థ ఎండి ప్రదీప్ తెలిపారు. వెయ్యిమందికిపైగా స్థానికులకు ఉపాధి లభించడంతోపాటు రాష్ట్ర రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



## ఢిల్లీలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని పరిశీలించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్12:** టిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రస్తుతం ఢిల్లీ పర్యనలో బిజీ బిజీగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్లిన కెసిఆర్ అటు నుంచి అటే ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. మంగళవారం రాత్రి ఢిల్లీలోనే బస చేసిన కెసిఆర్ బుధవారం వసంత్ విహార్‌లో నిర్మాణంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు గంటకుపైగానే అక్కడే ఉన్న కెసిఆర్ కార్యాలయ నిర్మాణాలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లతో పనులపై సమీక్షించారు. కార్యాలయ భవన నిర్మాణంలో ప్రతి అంశాన్ని కెసిఆర్ కూలంకషంగా పరిశీలించారు. కాగా, మంగళవారం బిఆర్ఎస్ తాత్కాలిక కార్యాలయాన్ని కెసిఆర్ పరిశీలించిన సంగతి తెలిసిందే. మరో నాలుగు రోజుల పాటు అక్కడే ఉండనున్న సిఎం కెసిఆర్ పలువురు రాజకీయ ప్రముఖులు, మాజీ ఐఎఎస్ అధికారులు, జర్నలిస్టులు, వివిధ సంఘాల నేతలను కెసిఆర్ కలిసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రముఖులతో చర్చించి జాతీయ స్థాయిలో పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే దానిపై తెలంగాణ సిఎం వ్యూహరచన చేయనున్నారు.

## విశాఖపై కాలకూట విషం చిమ్ముతున్నారు: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించినప్పటి నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు, కులమీడియా కాలకూట విషం చిమ్ముతున్నారని వైఎస్ఆర్‌సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై ఆయన సోషల్ మీడియా వేదికగా బుధవారం స్పందించారు. తెలుగుదేశం పార్టీ అనుకుల మీడియా విశాఖ నగరం సముద్రపు కోతకు గురై అదృశ్యం అవుతుందని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ నగరంలో భూ ఆక్రమణలంటూ పెయ్ ఆర్టిస్టులతో కొత్త కథలు చెబుతోందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

చంద్రబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకుడదని కేవలం ఆ అమరావతి 24 గ్రామాలే అభివృద్ధి చెందాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆయన అనుకూల మీడియా ఒక అబద్దాన్ని వెయిసార్లు చెప్పినా అబద్దమే కాని, అని నిజం ఎప్పటికీ కాదని అన్నారు. అలా ఒక అబద్ధం నిజమౌతుందని అనుకోవడం ఒక భ్రమ అని అన్నారు. ఆ భ్రమలో బతికిన వారికి ఏమైందో చరిత్ర చెబుతోందని అన్నారు. అసలు చరిత్రనే నిషేదిద్దామని అనుకునే వారికి ఒక అర్ధం కాదు అంటూ జర్మన్ హిట్లర్, జోసెఫ్ గ్లోబల్స్ ఫోటోల పక్కన చంద్రబాబు ఆయన అనుకుల మీడియా ఫోటోలను పోస్టు చేశారు.

**అవినీతి పరుల గుండెల్లో 14400...**

అనినీతిపై సులభంగా ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన 14400 మొబైల్ యాప్ విజయ వంతమైందని చెప్పారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎసిబి అధికారులు నిర్ణీత వ్యవధిలో పరిష్క రిస్తున్నారని అన్నారు. ఈ యాప్ ద్వారా 88శాతం ఫిర్యా దులను ఎసిబి పరిష్కరించిందని తెలిపారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా 94శాతం ఫిర్యాదులను పరిష్కరించిం దని పేర్కొన్నారు.

## బీహారీలకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

**గంగవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** గ్రామంలో అనుమానంగా తిరుగుతున్న బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులను గ్రామంలో మాటేసి గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు మండలంలోని కలగటూరు గ్రామంలో బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు బ్యాగులతో తిరుగుతుండగా గ్రామస్తులకు అనుమానం వచ్చి బీహారీలను విచారించగా వారు పొంతన లేని సమాధానం చెప్పడంతో పాటు ప్రశ్నించిన స్థానికు లపై తిరగబడడంతో గ్రామస్తులు కలిసి గ్రామ సచివాలయ స్థంబానికి కట్టేసి యువకులకు దేహశుద్ధి చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపిటిసి భర్త మహేష్‌కు గ్రామస్తులు తెలియజేయడంతో ఎంపిటిసి భర్త మహేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బీహారీలను విచారించి వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేస్తూ బ్యాగులో ఉన్న ద్రవ పధార్థంను వాసన చూశాడు. వాసన చూసిన వెంటనే మహేష్ అపస్మారకస్థితిలోకి వెళ్ళి కిందకు పడిపోవడంతో వెంటనే గ్రామస్తులు మహేష్‌ను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్‌కు వాంతులు కావడం, స్పర్శ కోల్పోయి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు మరలా బీహారీలను చితకబాది పోలీసు లకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు రాజధానుల కుట్రతో ప్రాంతీయ చిచ్చు

### అభివృద్ధి వికేంద్రీకరణ అంటే జగన్‌రెడ్డికి అర్థం తెలుసా?: ఏపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి అంగీకారం తెలిపిన జగన్‌రెడ్డి..పచ్చి అబద్దాలతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోనికి వచ్చాక అమరావతి కట్టే సత్తా లేక, కడితే చంద్రబాబుకు పేరొస్తుందనే కక్షతో మూడు ముక్కల ఆటతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు పించారపచ్చని నాయుడు విమర్శించారు. శివరామకృష్ణన్ నివేదికను వక్రీకరిస్తుందన్నారు. నారాయణ కమీటిపై విమర్శలు చేస్తున్నారన్నారు. శివరామకృష్ణన్ కమిటీకి 52శాతం మంది విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటుకు అంగీకారం తెలిపారని, ఆ నివేదిక ప్రకారమే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని చెప్పారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి విధి విధానాలు రూపొందించేందుకు ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ గురించి కనీస అవగాహన లేకుండా మంత్రులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాజధానిగా అమరావతి నిర్మాణానికి మద్దతిస్తున్నట్లు జగన్ అసెంబ్లీలో ఏకపక్షంగా ఆమోదం తెలియజేయడం నిజం కాదా? అని గుర్తుచేశారు. మూడున్నర సంవత్సరాల పాలనలో జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదని, నవరత్నాల పేరుతో చేస్తున్న నవమోసాలపై పన్నులు, ధరల బాదుడుపై ప్రజలు తిరగబడుతున్నారని విమర్శించారు. గడపగడపకు వెళ్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల్ని ప్రజలు తరిమితరిమి కొడుతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రైల్వే జోన్, పెట్రోకెమికల్ కారిడార్, వెనుక బడిన జిల్లాల నిధుల కోసం రాజీనామా చేస్తే, ప్రజలు హర్షించేవారని అలాకాకుండా ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజీనామాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యమంటే ఏమాత్రమన్నా గౌరవం ఉంటే... న్యాయస్థానాలంటే గౌరవం ఉంటే... రైతుల పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్న అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## కిడ్నీ సమస్య ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు

**ఎ కొండూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కిడ్నీ మహమ్మారి ప్రభావిత ప్రాంత ప్రజలకు శుద్ధి చేసిన కృష్ణా జలాలను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విజయ వాడ ఆర్‌డబ్లుఎస్ ఎస్‌ఇ డి.వెంకటరమణ, తిరువూరు డిఇ వి.సత్యనారాయణ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలోని సంప్‌వెల్‌ను మైలవరం మండలం పుల్లూరు గ్రామంలోని సంప్‌వెల్‌ను బుధవారం ఎస్‌ఇ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ పరిశీలించారు. రామచంద్రా పురం సంప్ వెల్ నీటి సరఫరాకు కొంత ఆటంకం ఏర్పడటంతో పుల్లూరు సంప్ వెల్ నుండి కృష్ణాజలాలు సరఫరాకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. మండలంలో కిడ్నీ ప్రబావిత గిరిజన (లంబాడా) తండాల్లో యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు, దశల వారీగా మండలంలోని అన్ని గ్రామాలకు ఈ శుద్ధి చేసిన కృష్ణాజలాల సరఫరాకు చర్యలు తీసుకుంటామన ఎస్ వెంకట రమణ, డిఇ సత్యనారాయణ తెలిపారు.

# కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే 'కాంతారా'

హోంబలే ఫిల్మ్ సంస్థ తీస్తున్న సినిమాల్లో ఎక్కువగా పాన్ఇండియా రేంజ్ సినిమాలే ఉండటం గమనార్హం.. యశ్, ప్రశాంత్‌నీల్‌తో కేజీఎఫ్ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోపేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. హోంబలే ఫిల్మ్ సంస్థ ఆ తర్వాత కేజీఎఫ్2 కూడ సంచలన విజయం సాధించింది.. ప్రస్తుతం ఈసంస్థ రిషబ్ శెట్టి కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం కాంతారా.. రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కిశోర్ కుమార్, అచ్యుత్‌కుమార్, సప్తమి గౌడ, ప్రమోద్‌శెట్టి , ప్రకాష్ తదితరులు నటించారు. ఈచిత్రాన్ని విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్ ,ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నడలో సెప్టెంబర్ 30న



ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఈచిత్రంలో భారీ స్పందన రాబట్టింది.. తాజాగా ఇతర భాషల్లో కూడ డబ్‌చేసి రిలీజ్ చేస్తున్నారు.. తెలుగు రైట్స్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకుని గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేయనున్నారు.. కాంతారా అంటే సంస్కృత భాషలోఎ అడవి ప్రేమ చూపిస్తే.. అంతకుమించిన ప్రేమను, విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని రిటర్న్ గిఫ్ట్‌ఆ ఇవ్వటం అడవి తల్లి నైజం.. ప్రేమ భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణాన్నిఆహ్లాదంగా చూపించిన ఈచిత్రం ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, డిఫరెంట్ ఫిల్మ్ కావాలనుకునేవారికి కాంతారా కచ్చితంగా నచ్చుతుందన్నారు. రిషబ్‌శెట్టి డైరెక్టు చేయటమే కాకుండా అద్భుతంగా యాక్ట్‌చేశాడని అన్నారు.. హీరో, డైరెక్టర్ రిషబ్‌శెట్టి మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ భారత పరిశ్రమలో అగ్రస్థానంలో ఉందన్నారు. యూనివర్సల్ కథతో వస్తున్న ఈచిత్రం అందరికీ నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సప్తమి గౌడ, లిరిసిస్ట్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.

# 'ఓరి దేవుడా' నుంచి బ్యూటిఫుల్ సాంగ్

గుండెల్లోన గుండెల్లోన నిన్ను దాచేసి.. జాగ్రత్తగా చూసుకుంటాను.. అని తన ప్రేయసి బుజ్జమ్మకి చెబుతున్నాడు హీరో విశ్వక్‌సేన్. ఇంతకీ ఆ బుజ్జమ్మ ఎవరు,..ఆమెను విశ్వక్‌సేన్ ఎందుకు ప్రేమించాడు. అనే విషయాలు తెలియాలంటే ఓరి దేవుడా సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్ , ఆశాభట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఓరి దేవుడా... ప్రముఖ నిర్మాణ సంస్థ పివిపి బ్యానర్స్ ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్ మారి ముత్తు



ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్టార్ హీరో వెంకటేష్ ఇందులో దేవడు పాత్రలో కన్పించబో తున్నారు. ఈసినిమాను దీపావళి కానుగా అక్టోబర్ 21న విడుదల చేస్తున్నారు. రీసెంట్‌గా ఈ రొమాంటిక్ కామెడీ నుంచి విడుదలైన ట్రైలర్‌నుచూసిన వారందరూ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ అప్రిషి యేట్ చేస్తున్నారు. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈనేపథ్యంలో యూనిట్ ఈచిత్రం నుంచి గుండెల్లోన.. అనే బ్యూటిఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. కోలీవుడ్ సంగీత దర్శకుడు అనిరుథ్ సంగీతం అందించారు.. అనిరుథ్ తనదైన వాయిస్‌తో ఈ పాటను పాడి దానికి మరింత అందాన్ని తీసుకొచ్చారు.. స్టార్ హీరో వెంకటేష్ ఈచిత్రంలో స్టైలిష్ దేవుడిగా కన్పించనున్నారు.. దీపావళి సందర్భంగా ఈచిత్రం అక్టోబర్ 21న విడుదల కానుంది.

# సాయితేజ్ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం

సుప్రీమ్ హీరో సాయితేజ్ నటిస్తున్న నూతన చిత్రానికి పాన్‌ఇండియా సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విక్రాంత్ రోణ , కాంతారా చిత్రాలకు సంగీతం అందించిన ఆయన ఇపుడు సాయితేజ్ చేస్తున్న మిస్టీకల్ థ్రిల్లర్‌కు అద్భుతమైన స్వరాలు, నేపథ్య




సంగీతం అందించబోతున్నారు.. భారీ బడ్జెట్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం ఎల్‌ఎల్‌పి వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్‌గా నిలిచే సుకు మార్ రైటింగ్ సంస్థల సంయుక్త నిర్మాణంలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు సుకుమార్ వద్ద రచన విభాగంలో పనిచేసిన కార్తిక్ దండు ఈచిత్రానికి దర్శకుడు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలోఉంది.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 'దోస్తాన్' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీసూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయరెడ్డి ఇందుప్రియ, ప్రియపల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని సెన్సార్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని చేసుకుని తీశారని అన్పిస్తోందన్నారు. మంచి కథను సెలక్ట్ చేసుకుని తెరకెక్కించిన దర్శక, నిర్మాత సూర్యనారాయణకు ఈసినిమా బిగ్‌హిట్ ఇవ్వాలన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శక, నిర్మాత సూర్యనారాయణ మాట్లాడుతూ, కథ నచ్చటంతో ఈసినిమా చేసినట్టు తెలిపారు. అందరి సహకారంతో సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని, అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. నటుడు సిద్ స్వరూప్ తదితరులు మాట్లాడారు.





# 'తగ్గేదే లే' జానపద గీతం

భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రూపొందిన న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ 'తగ్గేదే లే'.. యువ హీరో నవీన్ చంద్ర లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీనివాస్ రాజు తెరకెక్కిస్తున్నారు... ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు మేకర్స్ ఈసినిమా నుంచి తగ్గేదే లే.. అనే స్పెషల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటనుమరో యంగ్ హీరో రాజ్‌తరుణ్ విడుదల చేశారు.. ఈ మాసివ్ జానపద పాటలోమాస్ బీట్‌కు నైనా గంగూలీ ఆకట్టుకునే డ్యాన్స్ చూసిన ప్రతి ఒక్కరికీ ఓ ట్రాన్స్‌లోకి తీసుకెళ్తుంది.. ప్రోమోలో అద్భుతమైన డాన్స్ మూమెంట్స్ కన్పిస్తుండగా, లిరికల్ వీడియోలోఇంకా ఏదో కొత్త ఉంటుందనే ఓ అభిప్రాయం కల్గిస్తోంది.. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మాసివ్ బీట్‌కు నైనా గంగూలీ చేసిన డాన్స్ అందరినీ మెప్పిస్తుంది.. దివ్యా పిళ్లై, అనన్య సేన్ గుప్తా హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# దేవిశ్రీ 'ఓ పరి' తెలుగు వెర్షన్‌లాంచ్

టీసిరీస్ అధినేత భూషణ్‌కుమార్, రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్‌ను సరి కొత్తగా చూపించేశారు. ఓ సరి అంటూ ప్రైవేట్ అల్బమ్‌ను హిందీ లో రిలీజ్ చేశారు. ఈపాటకు రణ్ వీర్ సింగ్ విడుదల చేయగా, ఆడి యెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది.. ఇక ఇపుడు ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేశారు. తెలుగులో కింగ్ నాగార్జున ఈ పాటను విడుదల చేశారు. తమిళంలో కమల్‌హాసన్ రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ బిగ్‌బాస్ స్టేజ్ మీద దేవిశ్రీ ప్రసాద్ చేసిన ఈ పాటను



రిలీజ్ చేసి అభినందించారు. అనంతరం నాగార్జున మాట్లాడారు. దేవిశ్రీ రాసి, పాడి, కంపోజ్ చేసిన ఓ పరి పాట హిందీలో అద్భుతమైన విజయం సాధించిందన్నారు.. ఇపుడు ఈపాటను తెలుగులోనూ రిలీజ్ చేశారని, మన తెలుగువారికి కూడ ఈ పాట కచ్చితంగా నచ్చుతుంద న్నారు. దేవిశ్రీ ప్రతిభను చూస్తే నాకు ముచ్చటేస్తుందన్నారు. ఇంత మంచి పాటను కంపోజ్ చేసినందుకు దేవిశ్రీకి కంగ్రాట్స్ అని తెలిపారు. దేవిశ్రీప్రసాద్ మాట్లా డుతూ, నాగార్జున్, కమల్‌సార్‌లకు ధన్యవాదాలు అని తెలిపారు. నా ఈ కష్టంలో వారి సాయం ఎంతో విలువైందన్నారు. ఇంటర్నేషనల్ సాంగ్ చేయాలనే నా ఆలోచనను ముందు కమల్‌హాసన్ గారితోనే పంచుకున్నానని అన్నారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే ఈపాటను పూర్తిచేయ గలిగానని అన్నారు. ఓ పరి పాటకు హిందీలో మంచి స్పందన వచ్చిందన్నారు.

# సెన్సేషనల్ హిట్ రీరిలీజ్



ప్రస్తుతం టాలీవుడ్‌లో మరో కొత్త ట్రెండ్ నడుస్తోందనే చెప్పాలి.. స్టార్‌హీరోలకు సంబంధించి అనేక సినిమాలు మళ్లీ విడుదలై ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాయి..తాజాగా మాస్ మహారాజా రవితేజ సెన్సేషనల్ హిట్ మూవీ విక్రమార్కుడు చిత్రం తన బర్త్‌డే కానుకగా 4కె వెర్షనల్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. వచ్చే ఏడాది జనవరి 26న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు మరోసారిరాబోతోందని సమాచారం. పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

**అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరోహీరోయిన్లుగా డైరెక్టర్ బాలు శర్మ దర్శకత్వం వహించిన చిత్రం నీతో.. పృధ్వి క్రియేషన్స్ మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది.. ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా సాత్వికా రాజ్ ఈచిత్రం గురించి మాట్లాడారు.**




## రెగ్యులర్ లవ్‌స్టోరీగా ఉండదు:

ఈచిత్రంలో నా పాత్ర. పెద్దగా ప్రాబ్లమ్స్ అంటూఏమీ లేని ఒక బిజినెస్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయిగా కన్పిస్తాను. ఒక ఎంగేజ్మెంట్ అయిన అమ్మాయికి కొన్ని అనుకోని పరిస్థితుల వల్ల ఎటువంటి ప్రాబ్లమ్స్ వచ్చాయి.. వాటిని ఎలా ఫేస్ చేసింది అనేదే కథ.. పూర్తిగా చెప్పాలంటే ఇదొక లైట్ లవ్‌స్టోరీ జర్నీ.. కానీ రెగ్యులర్ లవ్‌స్టోరీగా కాకుండా డిఫరెంట్‌గా ఉంటుంది. వెడ్డింగ్ ఇన్స్యూరెన్స్ అనే థీమ్‌తో ఈసినిమా సాగుతుంది.. వివేక్‌సాగర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన తో అంతగా ఇంటరాక్షన్ లేదు..కానీ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు.. సాంగ్స్ అన్నీచాలా బాగుంటాయి.. కథకు ఏం కావాలి.. అది తన మ్యూజిక్ ద్వారా వివేక్ సాగర్ అందించారు.అభిరామ్ చక్కటి కోస్టార్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. అభిరామ్ మంచి సపోర్టివ్ యాక్టర్.. కొన్ని సీన్స్ తీసినపుడు కానీ షాట్స్‌లో రియాక్షన్స్ లో డైలాగులు విషయంలో చాలా మంచి హెల్ప్ చేశాడు.. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

# షూటింగ్ తుది దశలో కళ్యాణ్‌రామ్ మూవీ

వైవిధ్యమైన పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నంద మూరి కథానాయకుడు, డైనమిక్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్, రీసెంట్‌గా విడుదలైన బింబిసారతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సాధించిన ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొం దుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ 19వ చిత్రమిది.. రాజేంద్రరెడ్డి



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు.. కళ్యాణ్‌రామ్‌సరసన ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రీసెంట్‌గా జరిగిన గోవా షెడ్యూల్‌తో దాదాపు సినిమా పూర్తయ్యింది. చివరి షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుంది. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# టొవినో థామస్ త్రిపాత్రిభినయం

స్టార్ హీరో టొవినో థామస్ తన కెరీర్‌లో తొలిసారిగా త్రిపాత్రాభినయం చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అజయంతే రందం మోషణం'. ఈచిత్రానికి నూతన దర్శకుడు జితిన్‌లాల్ దర్శకత్వం వహిస్తున్నారు. మూడు యుగాల కథాంశంతో తెరకెక్కుతున్న ఈచిత్రంలో టొవినో మూడు పాత్రల్లో కన్పించనున్నారు.. టైటిల్ క్యారెక్టర్స్ మణియన్, అజయన్, కుంజికే పాత్రలు పోషించ



నున్నారు.. సుజిత్ నంబియార్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం పూజాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. అజయంతే రందం మోషణం పాన్ ఇండియన్ చిత్రంగా రూపొందుతోంది. ఈచిత్రం 3డిలో విడుదల కానుంది.. కృతిశెట్టి,. ఐశ్వర్యరాజేష్, సురభి లక్ష్మి కథానాయికలుగా నటిస్తున్నారు.. సౌత్‌ఇండియన్ సెన్సేషన్ కృతిశెట్టికి ఇది తొలి మలయాళ చిత్రం.. యూజిఎం ప్రొడక్షన్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మేజిక్ ఫ్రేమ్స్ కూడ నిర్మాణంలో పాల్పంచుకోనుంది.. ఈసినిమా కథలో కేరళలోని కలరి అనే మార్షల్ ఆర్ట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది.. ఈచిత్రానికి తమిళ హిట్ మ్యూజిక్ డైరెక్టర్ దీపు నైనాన్ థామస్ సంగీతం అందిస్తున్నారు. యాక్షన్ సీన్స్ ఉన్నందున టొవినో ఇటీవల కలరి విద్యలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

**మంచి స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటూ, విభిన్న సినిమాలు రూపొందించే నిర్మాత కెకె రాధామోహన్. హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌లో ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ఆయన నిర్మించిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ క్రేజీ ఫెలో.. దిగంగన సూర్యవంశీ, మిర్నా మీనన్ హీరోయిన్లు.. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**



## అందరూ ఎంజాయ్ చేసే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్:

**ఈచిత్రం దసరా, దీపావళికి మధ్యలో విడుదల అవుతోంది కదా.. ఇది ఎలాంటి సమయం అనుకుంటున్నారు?**

కోవిడ్ కారణంగా ఆగిన చిత్రాలు గత మూడు నెలలుగా వరుసగా రిలీజ్ అవుతున్నాయి.. సెప్టెంబర్‌లో విడుదల చేద్దామని అనుకున్నాం. కానీ చాలా సినిమాలు వరుసలోఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్టోబర్ 14న మంచి డేట్ అన్పించింది.. నవంబర్, డిసెంబర్‌లో కూడ వరుసగా సినిమాలు ఉన్నాయి.. అయితే ప్రస్తుతం ఆడియెన్స్‌ను థియేటర్స్‌కు రప్పించటం పెద్ద సవాల్.. క్రేజీ ఫెలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు వైవిధ్యమైన ప్రమోషన్స్ చేస్తున్నాం.. రెండు వెహికిల్స్ తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతున్నాయి.. ప్రతి చోటా ట్రైలర్, సాంగ్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశాం.. దీంతోపాటు టివి కమర్షియల్, పోస్టరన్స, గూగుల్ యాడ్స్, అన్నిరకాలుగా కూడ జోరుగా ప్రచారం చేస్తున్నాం.. క్రేజీఫెలో మంచి వినోదం ఉన్న చిత్రం.. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తారనే నమ్మకం ఉంది..

**కథలో మీకు నచ్చిన అంశాలు?**

క్రేజీ ఫెలో కథ చాలా బాగుంటుంది.. నేను కథనే బలంగా నమ్ముతాను.. బలమైన కథ ఇది.. నూతన దర్శకుడు ఫణికృష్ణ చెప్పినట్టే చక్కగా తీశారు.. అదికి సరిపడే కథ ఇది. ఆది లుక్ డిఫరెంట్‌గా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆది క్యారెక్టర్ చాలా క్రేజీగా కొత్తగా ఉంటుంది.. కథలో చాలా క్యూరియాసిటీ ఉంటుంది. చాలా క్లీన్ సినిమా... యూత్, ఫ్యామిలీ, ఇలా అన్నివర్గాల ప్రేక్షకులు చూసి రెండున్నర గంటపాలు హాయిగా ఎంజాయ్ చేసే సినిమా క్రేజీఫెలో..

**మీ నిర్మాణంలో తృప్తినిచ్చిన చిత్రాలు?**

కథ పరంగా అధినేత నాకు చాలా తృప్తినిఇచ్చింది.. ఏమైయింది ఈ వేళ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. మారుతి లాంటి దర్శకులు ఆ సినిమాతోనే స్ఫూర్తి పొంది సినిమాలు చేశామని చెబుతుంటారు. పంతం సినిమాలో ఇచ్చిన సందేశం కూడ నచ్చుతుంది.. కమర్షియల్‌గా మంచి గుర్తింపు తెచ్చిన చిత్రం. రవితేజ బెంగాల్ టైగర్, బెంగాల్ టైగర్ నిర్మాత అనే గుర్తింపు తెచ్చింది..

**సంగీతం గురించి?**

ఆర్‌ఆర్ ధ్రువన్ అప్ కమింగ్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. 5 పాటలు డిఫరెంట్ వేరియేషన్స్‌లో చేశాడు.. ఆర్‌ఆర్‌ని కూడ చాలా బ్రిలియంట్‌గా చేశాడు.. మ్యూజిక్ విషయంలో తృప్తిగా ఉంది.

**కొత్తగా చేయబోయే చిత్రాలు?**

ప్రస్తుతం ఆయుష్ శర్మతో ఒక హిందీ ప్రాజెక్టు చేస్తున్నాను. ఇంకో రెండు ప్రాజెక్టులు ఫైనల్ చేశాం.. త్వరలోనే వివరాలు తెలియజేస్తాం.

# భర్తకు బుద్ధిచెప్పటానికి చేసిన పోరాటం



సింహా కీలకపాత్రలోనటించిన తాజా చిత్రం 'అమ్ము'.. ఐశ్వర్యలక్ష్మి, నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటించారు.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటిటిలో ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్‌ను విడుదల చేశారు.. మంచి భర్త దొరకాలని, అతనితో సంతోకరమైన జీవితాన్ని గడపాలని కలలు గనే మధ్యతరగతి అమ్మాయి అమ్ము... పోలీసు ఆఫీసర్ అయిన రవి (నవీన్ చంద్ర)ను వివాహం చేసుకుంది.. వివాహం అనేది ఒక అద్భుత కత అని నమ్మిన అమ్ము లైఫ్‌లో ఏదీ సరిగ్గా జరగటం లేదు. కొన్నాళ్లపాటు అన్యోన్యంగా కాపురం చేసినప్పటికీ కోపిష్టి పోలీసైన రవికారణంగా గొడవలు స్టార్ట్ అవుతాయి. తన భర్తకు గుణపాఠం చెప్పటానికి పోలీసు శాఖను ఉపయోగిస్తుంది అమ్ము. అక్టోబర్ 19న అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# గొప్ప ఉపకారవేతనం అందుకొన్న విద్యార్థిని



ఏడులక్షలమంది పోటీపడ్డ ఎరాస్మస్ మండస్ సెరెనా ఉపకారవేతనాన్ని మనదేశం నుంచి అందుకున్న ఏకైక విద్యార్థిగా ప్రశంసలు అందుకుంటోంది **చల్లమల్ల ఇక్షిత.**

చిన్నతనం నుంచీ నాకు అణు పరిజ్ఞానం అంటే చాలా ఇష్టం. అబ్దుల్ కలాం కూడా న్యూక్లియర్ ఫిజిక్స్ చదివే అంతటి గొప్పవ్యక్తి అయ్యారని చిన్నతనంలో అనుకొనే దాన్ని. నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే. నాన్న వెంకటేశ్వర్లు. ఉస్మానియా యూనివర్సిటీ, పొలిటికల్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్. అమ్మ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రిసెర్చ్ సెంటర్‌లో రిసెర్చ్ అసిస్టెంట్. సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్‌లో చదివేటప్పుడే నాకు సైన్స్‌పై ఇష్టం పెరిగింది. అందుకే ఇంటర్‌తర్వాత.. నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో న్యూక్లియర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బిటెక్ చేశా. 'ఆడపిల్లలని అంత దూరం పంపించడ అవసరమా? ప్రైవేట్ యూనివర్సిటీ అంటే ఖర్చు కదా అన్నారు' తెలిసినవాళ్లు, బంధువులు. కానీ నా ప్రణాళిక నాకుంది. విదేశాల్లో న్యూక్లియర్ ఫిజిక్స్ చదావలన్నా, ఇలాంటి ఉపకారవేతనాలు అందుకోవాలన్నా.. అణు పరిజ్ఞానానికి సంబంధించి ఎంతోకొంత అనుభవం ఉండాలి. అందుకే ఇందులో చేరి రెండో సంవత్సరం నుంచే ఆటమ్స్ ఫర్ పీస్ క్లబ్‌కి ప్రెసిడెంట్‌గా పనిచేశా. చాలామందికి న్యూక్లియర్ ఎనర్జీపైన అపోహాలున్నాయి. అది వినాశనానికి దారి తీస్తుందనుకుంటారు. కానీ సంప్రదాయ ఇంధన వనరులు అయిపోత అణుశక్తినే మనం నమ్ముకోవాలి. దీంతో వైద్యరంగంలోనూ ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చు. వీటిపై స్కూల్ పిల్లలకి అవగాహన కలిగిస్తూ ఉండేదాన్ని. గత డిసెంబర్‌లో ఎరాస్మస్ మండస్ ఉపకారవేతనానికి దరఖాస్తు చేసుకున్నా. ప్రపంచవ్యాప్తంగా ఏడు లక్షల మంది న్యూక్లియర్ విభాగంలో పోటీపడ్డారు. ఫిబ్రవరిలో ఇంటర్వ్యూ అయ్యింది. క్లబ్ ప్రెసిడెంట్‌గా నా అనుభవం ఉపయోగపడింది. అలా ఐరోపాలో న్యూక్లియర్ సైన్స్‌లో పిజి చేయడానికి రూ.50లక్షల ఉపకారవేతనం అందింది. ఫ్రాన్స్, ఫిన్లాండ్, స్పెయిన్, ఇటలీ స్లొవేనియా.. దేశాల్లో ఒక్కో సెమిస్టర్ చదువుకొనే అవకాశమూ ఉంది. నచ్చిన అంశంపై ప్రణాళిక ప్రకారం చదవడంవల్లనే ఈ ఉపకారవేతనం అందుకొన్నా. ఈ మొత్తం ప్రణాళికని బిటెక్‌లో చేరడానికంటే ముందే అమ్మానాన్నలకు చెప్పా. దాంతో వాళ్లు కూడా మరోమాట అనకుండా ఒకె చెప్పారు. ఎవరేమన్నా 'మా అమ్మాయికి మేమిచ్చే ఆస్తి డిగ్రీలే' అనేవారు వాళ్లిచ్చిన ధైర్యంతోనే ఈ విజయాన్ని సాధించా. ❑

'అమ్మాయిని అంత దూరం పంపించి చదివించడం అవసరమా? ఆ డబ్బుతో ఘనంగా పెళ్లిచేయొచ్చు!' అన్నారు తెలిసినవాళ్లు. బంధువులు. కానీ న్యూక్లియర్ ఫిజిక్స్‌పై ఆ అమ్మాయికి ఉన్న ఇష్టం అమ్మానాన్నలూ ప్రోత్సహించేలా చేసింది. ఫలితమే ప్రపంచవ్యాప్తంగా

# మర్దనతో మరిన్ని లాభాలు..



**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!**

ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.** మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివుర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..** ▸ మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.

▸ మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.

▸ చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

# గోడపై మొక్కలు

మొక్కలు పెంచుకోవాలన్నా స్థలాభావం చాలామంది సమస్య! అలాంటి వారు ఎంచుకుంటున్న మార్గం గోడకే మొక్కల్ని పెంచేయడం. వారికి ఉపయోగపడేలా సంస్థలూ గోడకే అత్తుకునేలా వివిధ అమరికల్ని తయారు చేస్తున్నారు. తక్కువ నిర్వహణ అవసరమయ్యే మొక్కల్ని వీటిలో పెంచుకోవచ్చు. అనవసర ఖర్చు అనుకుంటే ప్లాస్టిక్ వ్యర్థాలు, వాడని సీసాల్ని అయినా ఇలా వేలాడదీసుకోవచ్చు. గోడకీ అందం, మనకూ మొక్కల్ని పెంచుకునే వీలు. బాగుంది కదూ!















# కాకరతో.. రక్తహీనత దూరం !



కాకరకాయ పేరు చెబితే చాలు కొందరు ముఖం వెగటుగా పెట్టేస్తారు. కానీ దాని వల్ల ఒకగూరే లాభాల గురించి తెలిస్తే ఆశ్చర్యంతో బుగ్గలు నొక్కుకోవాల్సిందే! ఇంటిల్లిపాది ఆరోగ్యాన్నీ సంరక్షించే ఇల్లాలు వాటి మీద కాస్తంత మక్కువ పెంచుకుంటే ఆ చేదైన కాయలతోనే రుచకరమైన వంటలు చేయొచ్చు. ఇంతకీ అందులో ఉన్న సుగుణాలేంటో చూద్దాం.

◆ కాకరకాయలో విటమిన్లు, ఐరన్, జింక్, పొటాషియం, కొవ్వు, పీచు, పిండిపదార్థాం అధికంగా ఉన్నందున మంచి పోషకాహారం. అధిక బరువుతో బాధపడే మహిళల పాలిట కాకరకాయ వరం. కొద్ది రోజుల పాటు కాకరకాయ రసం ఒక చెంచా సేవించినట్లయితే బరువు తగ్గుతారు.

◆ అందచందాలకు మూలం చర్మం. అది ముడతలు పడకుండా, నిగారింపుతో ఉంటే ముప్పావు మార్కులు సంపాదించినట్టే. కాకరకాయ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా, తేటగా ఉంటుంది. దేశంలో 40 శాతం స్త్రీలు ఎనీమియాతో బాధపడుతున్నట్టు సర్వేల్లో తేలింది. కాకరకాయ తినడం వల్ల హిమోగ్లోబిన్ వృద్ధి చెందుతుంది.

◆ కాకరకాయలోని యాంటీమైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. పేగుల్లో చేరిన మలినాలు తొలగుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జీవప్రక్రియ సమయంలో విడుదలయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఇతర ప్రమాదకర సమ్మేళనాలను ఎలాంటి సైడ్ ఎఫెక్టలూ లేకుండా నాశనం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

◆. కాలేయానికి మంచిది. మూత్రపిండాల్లో ఉన్న ఇన్‌ఫెక్షన్లు, ఇతర సమస్యలు తొలుగుతాయి. శరీరం డీహైడ్రేట్ కాదు. ఇందులో ఉండే పాలిపెప్టయిడ్-పి, విసైన్ రక్తంలో ఉన్న గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో దోహదం చేస్తాయి. తరచుగా కాకరకాయ తినడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది.

◆ ఇది యాంటీ హిస్టామిన్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. ఉబ్బసం, బ్రాంకైటిస్, ముక్కులో మంట లాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో ఉన్న ఎ-విటమిన్ కళ్లకు మంచిది. చర్మ వ్యాధులు ఉన్నవారికి ఇది దివ్య ఔషధం.గజ్జితో సహా అనేక చర్మ సంబంధ రుగ్మతలను నివారించినట్లుగా పరిశోధనలు తెలియజేస్తున్నాయి. క్యాన్సర్‌కు వ్యతిరేకంగానూ పోరాడుతుంది. ❑

**చెలి చిట్కా**

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్నప్పుడు పెరుగన్నంతో పాటు తినచ్చు.



# కురులకు షుగర్, రోజ్‌వాటర్..



ఒత్తిడి, కాలుష్యం కారణంగా బలహీనమైన కురులను దృఢంగా మార్చుకునేందుకు షాంపూ వాడతాం. అయితే వంటింట్లో లభించే చక్కె, తేనె, నిమ్మరసం లేదా రోజ్‌వాటర్‌ను షాంపూలో కొద్దిగా కలిపి తలస్నానం చేస్తే వెంట్రుకలు దృఢంగా, ఆరోగ్యంగా మారతాయి. అదెలాగంటే..

**షుగర్:** షాంపూ చక్కెర మిశ్రమం వెంట్రుకలకు మృదుత్వాన్ని, మెరపును ఇస్తుంది. మాడు మీద మృత కణాలు, మురికి తొలగిస్తుంది. షాంపూలో టీ స్పూన్ షుగర్ వేసి బాగా కలిపి కేశాలకు నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**రోజ్‌వాటర్ :** షాంపూలో కొద్ది రోజ్‌వాటర్ కలిపి తలస్నానం చేస్తే శిరోజాలు ఆరోగ్యంగా, వేగంగా పెరుగుతాయి. రోజ్‌వాటర్ మాడు పీహెచ్‌ను స్థిరంగా ఉంచి చుండ్రును వదిలిస్తుంది. దాంతో మాడు తాజాగా ఉంటుంది.


# విడాకులు కాదు చికిత్సే పరిష్కారం



**డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నా కోడలు ప్రవర్తన అర్థం కావడం లేదు. నా కొడుకు మీద లేని పోని ఆరోపణలు చేస్తున్నది. అతను ఎవరెవరో అమ్మాయిలతో మాట్లాడుతుంటాడని చెపుతుంది. తాను దగ్గరికి పోగానే ఫోన్ ఆపేసి పక్కకు పోతాడని అంటున్నది. అమ్మాయిలకు వాట్సాప్ మెసేజ్‌లు చేసి తరువాత డిలీట్ చేసేస్తాడని చెప్పింది. అలాగే కొందరు అమ్మాయిలకు ఫోన్ పే ద్వారా డబ్బు పంపుతుంటాడని పలు సార్లు ఆరోపణలు చేసింది. నేను దీనిపై మా అబ్బాయిని వివరణ కోరితే తన భార్య చెప్పేది అన్నీ అబద్దాలని అంటున్నాడు. కావాల్సి వస్తే తన ఫోన్ కాల్ రికార్డు పరిశీలించుకోమని చెప్పాడు. తన భార్యకు తొలి నుంచి తనపై అనుమానమేనని, రోజు ఏదో ఒకటి ఆరా తీసి వేధిస్తుందని చెప్పాడు. మా అబ్బాయి చెప్పే మాటల్లో నిజం ఉందనిపించి, కోడలిని సున్నితంగా మందలించాను. దీంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. పోతూ, పోతూ ఆరు నెలల పసిబిడ్డను తనతోనే తీసుకెళ్లింది. ఆ పాప ఏడవ నెలలోనే బరువు తక్కువగా పుట్టింది. చాలా డబ్బు ఖర్చుపెట్టి బిడ్డను బతికించుకున్నాము. తల్లివద్ద పాలు రావడం లేదు. దీంతో డబ్బాపాలపై ఆధారపడవలసి వస్తోంది. పుట్టింటిలో బిడ్డను సరిగా చూసుకుంటుందో లేదో అన్న భయం కలుగుతున్నది. ఆ విషయం ఫోన్ చేసి మా అబ్బాయి మామకు చెపితే ఆయన చాలా చులకనగా మాట్లాడారు. భార్యా పిల్లలను సరిగా చూసుకోలేని చవటదద్దమ్మ అంటూ మా అబ్బాయిని హేళనగా మాట్లాడారు. మీ మీద పోలీసుస్టేషన్‌లో కేసు పెడతామని భయపెడుతున్నారు. దీంతో మాకు విసుగువచ్చి విడాకులు ఇచ్చేస్తే మంచిదని భావిస్తున్నాము. మా అబ్బాయి ఎం.టెక్ చదివాడు. వయస్సు **28** సంవత్సరాలు. మా కోడలికి **24** ఏళ్లు, బి.టెక్ చదివింది. మా వాడు ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మా కోడలు ఇంటిలోనే ఉంటుంది. బరువు **35** కిలోలు ఉంది. చాలా తక్కువగా అన్నం తింటుంది. పెళ్లిచూపులప్పుడు ఆ అమ్మాయిని చూసి వద్దన్నాను. అయితే మా వాడు అలా సన్నగా ఉండటమే అందమని వెర్రిమాటలు చెప్పాడు. గర్భం దాల్చినప్పుడు గైనకాలజిస్టు పరీక్షంచి మంచి బలవర్థక ఆహారం తీసుకోమని సలహా ఇచ్చింది. లేకపోతే కడుపులో పెరిగే బిడ్డ ఆరోగ్యంగా ఉండదని హెచ్చరించింది. అయినా మా కోడలి ఆహారపు అలవాటు, ప్రవర్తనలో మార్పు రాలేదు. దీనివల్లనే నెల తక్కువ బరువు తక్కువ బిడ్డ పుట్టిందని నా భావన. ఆ మాట చెపితే మా వియ్యపువారు వినడం లేదు. పైగా మాపైనే నిందలు వేసి కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఈ దశలో ఆమెను మార్చి బాగుచేసి సంసారం కొనసాగించే అవకాశం ఉందంటారా? లేక జీవన భృతి ఇచ్చేసి విడాకులు ఇచ్చి వదిలించుకోవడం మేలంటారా? తెలపండి. **- ఒక సోదరి, గుంటూరు**

**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీ కోడలు శారీరక, మానసిక సమస్యలతో బాధపడుతున్నదని భావించక తప్పదు. సహజంగా 18 ఏళ్ళ దాటిన అబ్బాయిలు అమ్మాయిలు 45 కిలోల కంటే తక్కువ ఉండరు. మీ కోడలు ఈ వయస్సులో 35 కిలోల బరువు ఉందంటే శారీరకంగా బాగలేదనే చెప్పాలి. ఇలా బరువు తక్కువగా ఉన్నవారిలో రక్తహీనత ఉంటుంది. అలసట నీరసం తప్పదు. రుతక్రమంలో తేడాలు ఉంటాయి. గర్భవతుల యితే నెల తక్కువ పిల్లలు పుట్టే అవకాశం ఎక్కువ. అలాగే కోపం, ఆందోళన, అనుమానం లాంటి మానసిక సమస్యలు తలెత్తవచ్చు. కాగా తక్కువ బరువు ఉండటానికి పలు కారణాలు ఉంటాయి. జన్యు సమస్యలు, జీవ రసాయన చర్యల్లో సమస్యలు ఆహార లేమి లాంటి వాటిని చెప్పవచ్చు. అయితే ఎక్కువ మందిలో అనరొక్సియా నర్వోసా అన్న సమస్య ప్రధాన కారణంగా ఉంటుంది. ఈ సమస్యతో బాధపడేవారు చాల తక్కవగా తింటుంటారు. సన్నగా, బలహీనంగా ఉంటారు. కాబట్టి మీరు అందించిన వివరాలను బట్టి ఆమె తక్కువ బరువు సమస్యతో బాధపడుతున్నదని చెప్పవచ్చు దీనికి సరైన కారణాలు తెలుసుకుని చికిత్స చేయిస్తే సరిపోతుంది. అంతే తప్ప సమస్యపై అవగాహన లేకుండా, చికిత్స చేయించకుండా కేసులు, విడాకులు గూర్చి ఆలోచించడం మంచిది కాదు. మీ రెండు కుటుంబాలకు సన్నిహితుల ద్వారా అమ్మాయి తల్లిదండ్రులను ఒప్పించి ముందు సైకాలజిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ చేయించడి. అతను వివిధ పద్ధతుల ద్వారా ఆమెలో సమస్య పట్ల అవగాహన కల్పిస్తారు. దృక్పథం, ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. అలాగే డాక్టరుకు చూపించి శారీరక సమస్యలకు చికిత్స చేయించండి. కౌన్సెలింగ్, చికిత్సతోపాటు చక్కని వ్యాయామాలు లేదా యోగ సాధన చేయించండి. పోషక విలువలుకల ఆహారం సమకూర్చండి. భార్యా భర్తలు అన్యోన్యంగా ఉండే పరిస్థితులను కల్పించండి. విసుక్కోకుండా ఆమెపట్ల ప్రేమ ఆదరణ చూపండి. ఈ సమస్య నుంచి బయటపడి ఆరోగ్యం మెరుగు పడటానికి ఆరు నెలల నుంచి ఏడాది కూడా పట్టవచ్చు. అప్పటి వరకు ఓర్పుగా ఆమెకు చికిత్స కొనసాగించండి. తప్పకుండా మార్పు వస్తుంది. ❑



**వ్యథ**

# ప్రాపంచికమా? ఆధ్యాత్మికమా ?

**కుటుంబంలో ఒకరు సాయి భక్తులైతే చాలు,** రక్షణ ఆ కుటుంబానికి ఉంటుంది. కాక సాహెబ్ షిరిడీకి వెళ్లి సాయిని దర్శించాడు. పూవును విడిచి తుమ్మెద బయటకురానట్లు కాకా ఇంక బయట ప్రపంచం మరచాడు. ఫకీరు వలలో పడ్డాడని బొంబాయిలో పెద్ద సంచలనం. కాకా సాహెబ్ దీక్షిత్ కనిష్ఠ సోదరుడు సదాశివరావ్ దీక్షిత్. అతను కూడా అన్నవలె న్యాయ శాస్త్ర పట్టభద్రుడు. ప్రాక్టీసు కూడా ప్రారంభించాడు. అతడు 1912లో ఖాండ్వాలో ప్రాక్టీసు చేస్తున్నాడు. అన్న షిరిడీలో ఉన్నాడని తెలిసి, ముంబాయికి వెళ్లి మరల ప్రాక్టీసు పెట్టించేటట్లు చేద్దామని షిరిడీకి వచ్చాడు జనవరి 20, 1912న.

అన్నగారిని తిరిగి ప్రాక్టీస్ చేయమని పరిపరి విధముల ప్రాధేయపడినను కాకా సాహెబ్ దీక్షిత్ తమ్ముని మాటలను పెడచెవిని పెట్టాడు. ఇక సదాశివుడు సరాసరి బాబా వద్దకే వెళ్లి అన్ని విషయాలు చెప్పాడు. సాయిబాబా కాకా ఇష్టానికే వదిలి వేశాడు షిరిడీలో ఉండటమా? మానటమా? అనే విషయాన్ని కాక సాహెబ్ సాయి సన్నిధిలో మహత్తును గుర్తించాడు. ఇది ఇలా జరుగుతున్న సమయంలోనే దాదా సాహెబ్ కపర్దే అనే న్యాయవాది పెళ్ళాం బిడ్డలతో షిరిడీకి వచ్చాడు. కాకసాహెబ్‌కు కపర్దేకు అనేక పోలికలున్నాయి. వారిద్దరి వృత్తి ఒక్కటే. ఇద్దరి ఆదాయం నెలకు నాలుగు అంకెలకు పైనే ఉండేది. కవర్దే బాట గంగాధరునికి హితుడు. అదే శాపమైంది. కపర్దేను శిక్షించాలని ప్రభుత్వం కుట్రలు పన్నుతుంటే అతని కుటుంబానికి బాబా రక్షణ ఇచ్చాడు. కాని కపర్దే సాయి నుంచి ఆధ్యాత్మిక శిక్షణను ఎక్కువగా గ్రహించలేక పోయాడు. కారణం ఏ మాత్రం అవకాశం వచ్చినా సాయి నుండి అనుమతి పొంది తిరిగి అమరావతి వెళ్లి తన వృత్తిని కొనసాగించాలని భావించేవాడు. అదే సమయంలో అతనిని ఉచ్చులో బిగించటానికి ఒక సిఐడి షిరిడి వచ్చాడని పర్దేకు తెలియదు. సాయికి తెలుసు. సాయి ఇచ్చే అధ్మాత్మిక సంపదను బళ్లలో తరలింప చేసుకుందామని కాకా సాహెబ్ కోరిక తనను బొంబాయికి తీసుకుపోవటానికి వచ్చిన సదాశి దీక్షిత్ విఫలుడయ్యాడు. తిరిగి ఖాండ్యా పోదామనుకుని సాయిని అనుమతి కోరాడు. 21 జనవరి, 1912న. మరుసటి రోజు పొమ్మన్నారు సాయి. అలాగే చేశాడు జనవరి 22న. సాయి అనుమతితోనే షిరిడీ ప్రవేశం అని తేలింది. సాయి అనుమతితోనే షిరిడీలో ఉండటం గాని, వెళ్లటం గాని జరుగుతుంది. నూటికి నూరు పాళ్లు. ధనానికై తాపత్రయం వద్దు అనే సూచన లభిస్తుంది.



**- యం.పి.సాయినాథ్**

**ఆధ్యాత్మికం**

ఆట



## మన్కడింగ్ ఇకపై రనౌట్

# నిర్లక్ష్యంచూపిస్తే పెనాల్టీలు

## టి20 వరల్డ్‌కప్‌కు ఐసిసి రూల్స్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియాలో ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరునంలో ఐసిసి అన్ని జట్లకూ హెచ్చరికలుజారీచేసింది. క్రికెట్‌ప్లేయింగ్ నిబంధనల్లో ఇటీవల మార్పులుజరిపినట్లు గుర్తుచేసింది. మ్యాచ్‌లు ఆడే సమయంలో జట్లు ఆ రూల్స్‌ను గుర్తుంచుకోవాలనిసూచించింది. భారత మహిళాక్రికెటర్ దీప్తిశర్మ చేసిన మన్కడింగ్ వివాదమే ఇందుకు కారణం. రూల్స్‌కు అనుగుణంగానే ఇంగ్లండ్ బ్యాటర్‌ను దీప్తి మన్కడింగ్ చేసినా క్రికెటర్లు అసహనం వ్యక్తంచేసారు. దీప్తికి ఐసిసితోపాటు భారత క్రికెటర్లుకూడా అండగానిలిచారు. మన్కడింగ్‌లో బౌలర్ బంతిని విసరకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్‌క్రీజును వదిలితే బ్యాటర్‌ను రనౌట్‌చేసేందుక బౌలర్‌కు అధికారం ఉంది. ఇదేమి రూల్స్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కానేకాదని ఐసిసి స్పష్టంచేసింది. ఇప్పటివరకూ మన్కడింగ్‌గా పరిగణించిన ఈ ఔట్‌చేయడాన్ని ఇకపై రనౌట్‌గా పరిగణిస్తారు. బౌలింగ్‌టీమ్ కేటాయించిన సమయంలోపు నిర్ణీత ఓవర్లను పూర్తిచేయాలి. కానీ బౌలర్లతో చర్చలు, ఫీల్డింగ్ కూర్పుకోసం కెప్టెన్లు ఎక్కువసమయం తీసుకుంటున్నారు. దాంతో మ్యాచ్ టైమ్ వేస్ట్ అవుతోంది. ఈనేపథ్యంలో స్లో ఓవర్‌రేట్ తప్పిదాలకింద జరిమానాలు ఎక్కువయ్యాయి. కానీ జట్లు మారడంలేదు. దాంతోకొత్తరూల్ తెచ్చింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత స్లోఓవర్‌రేట్ తప్పిదాన్ని గుర్తించి శిక్షవేసేవారు. ఇపుడు మ్యాచ్‌ని చివరి ఓవర్‌టైమ్‌కే టీమ్ స్లో ఓవర్‌రేట్ తప్పిదానికి పాల్పడినట్లు తేలితే 30 యార్డ్ సిర్కిల్ వెలుపల లాస్ట్ ఓవర్‌లో ఒక ఫీల్డర్‌ను తగ్గిస్తారు. ఇది ఫీల్డింగ్ టీమ్‌కి చివరిలో ఇబ్బంది అవుతుంది. మ్యాచ్ ఏసమయంలో అయినా ఏపరిస్థితుల్లో అయినా కొత్తగా క్రీజులోకి వచ్చే బ్యాటర్‌స్ట్రైక్ తీసుకోవాలి. ఫీల్డర్ క్యాచ్‌పట్టకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్ స్ట్రైక్ ఎండ్ బ్యాటర్‌ని పిచ్‌మధ్యలోక్రాస్‌చేసినా సరే కొత్తగా వచ్చే బ్యాటరే స్ట్రైక్‌తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఫీల్డర్ అసందర్భంగా కదిలితే జరిమానా వేస్తారు. బంతినివిసిరేందుకు రన్నప్‌తో వస్తే మైదానంలో ఏఫీల్డర్‌కూడా కదలకూడదు. అలా కదిలినట్లు తేలితే ఫీల్డింగ్ టీమ్‌కు ఐదు పరుగుల పెనాల్టీ విధించి ఆ పరుగులు బ్యాటింగ్ టీమ్ స్కోరుకు కలుపుతారు. బ్యాటర్ ఏవైపునైనా షాట్ ఆడేందుకు బంతిరాకముందే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తే దానికి తగినట్లుగా ఫీల్డర్ కదలవచ్చు. స్పిన్నర్ బౌలింగ్‌లో బ్యాటర్ స్వీప్ ఆడేందుకు ఆఫ్‌స్టంప్‌లైన్‌పై వెళితే అప్పుడు ఫైన్‌లెగ్‌లోని ఫీల్డర్‌కదిలే వెసులుబాటు ఉంటుంది. అంతే తప్ప అసందర్భంగా కదిలితేమాత్రం పెనాల్టీతప్పదు.

# ఆస్ట్రేలియా టి20 వరల్డ్‌కప్‌కు ముగ్గురుపేసర్లు!

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటికే మేజర్ టోర్నీకి దూరం కాగా రిజర్వు బౌలర్ దీపక్ చాహర్‌సైతం పొట్టిఫార్మాట్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య వన్డేసిరీస్‌కు ముందు చాహర్ గాయపడ్డాడు. దీనితో ఆతడిస్థానంలో వన్డేసిరీస్‌కు వాషింగ్టన్ సుందర్‌ను ఎంపికచేసారు. చాహర్ గాయపడటంతో ఆతనిస్థానంలో శార్దూల్‌ఠాకూర్‌ను రిజర్వు ఆటగాడిగా ఎంపికచేసారు. బుమ్రాస్థానంలో మహ్మద్‌సిరాజ్, మహ్మద్ షమీల్లో ఒకరుచోటు దక్కించుకోవచ్చని భావిస్తుండగా ఠాకూర్‌తోపాటు వారిద్దరూ గురువారం ఆస్ట్రేలియా బయలుదేరి వెళుతున్నారు. బుమ్రా స్థానంలో షమీని ఎంపిక చేయడం దాదాపుగా ఖాయమైందనిభావించారు. కొవిడ్‌కారణంగా షమీ ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌కు దూరం కాగా దక్షిణాఫ్రికాతో వన్డేసిరీస్‌లో అద్భుత ప్రనదర్శనతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచిన హైదరాబాద్‌పేసర్ సిరాజ్ అనూహ్యంగా రేసులోకి వచ్చాడు. దీనితో వీరిద్దరిలో ఒకరిని టి20 ప్రపంచకప్‌కోసం ఎంపికచేయడం కష్టంగా మారింది. ఈనెల 23న పాకిస్థాన్‌తో పోటీపడటంద్వారా టీమిండియా తన టి20 ప్రపంచకప్ జర్నీని ప్రారంభిస్తోంది. అంతకుముందు వెస్టన్ ఆస్ట్రేలియాతో మరోప్రాక్టీస్‌మ్యాచ్‌తోపాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో వామప్‌మ్యాచ్‌లు కూడా ఆడుతుంది.





# 11మందితో బౌలింగ్ చేయించిన జింబాబ్వే కెప్టెన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ముంగిట బుమ్రా గాయపడటంతో ఆతని స్థానంలో ఎవరిని ఆడించాలో భారత్ మల్లగుల్లాలుపడుతుంటే టి20 ప్రపంచకప్ కు ముందు జింబాబ్వే జట్టు 11 మంది ఆటగాళ్లతో బౌలింగ్‌చేయించి అందరినీ విస్తుపోయేలాచేసింది. మంగళవారం శ్రీలంకతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు భిన్నంగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు సాగుతాయి. వార్మప్ మ్యాచ్‌ల్లో అవసరమైతే బెంచ్‌మీదున్న ఆటగాల్లుసైతం బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయవచ్చు. ఈ వెసులుబాటును ఉపయోగించుకున్న ఇర్విన్ 11 మందితో బౌలింగ్‌చేయించాడు. శ్రీలంకతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్, వికెట్‌కీపర్ రెజిస్ చకబవ, టోనీ మున్యోగ, క్లైవ్ మదండే మాత్రమే బౌలింగ్‌చేయలేదు.

మరోవైపు శ్రీలంక జట్టుమాత్రం తమ అత్యుత్తమ ఆటగాళ్లను వార్మప్‌మ్యాచ్‌లో ఆడించింది. 11మందితో బౌలింగ్‌చేయించినా శ్రీలంక బ్యాట్స్‌మాన్‌ను కట్టడిచేయడానికి జింబాబ్వే కష్టపడింది. అంతర్జాతీయ టి20ల్లో అత్యధికమందితో బౌలింగ్‌చేయించిన రికార్డు పపువాన్యూగునియా పేరిట ఉంది. 2019లో బెర్ముడాతోజరిగిన మ్యాచ్‌లో ఆజట్టు 9 మందితో బౌలర్లను ఉపయోగించింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లోజరిగిన ఈ వార్మప్‌మ్యాచ్‌లో శ్రీలంకజట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 188 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు బాదిన కుశాల్‌మెండిస్ 29 బంతుల్లోనే 54 పరుగులుచేయగా దసన్ షనక 16 నాటౌట్‌గా నిలిచింది. వనిందు హసరంగ 37 నాటౌట్‌గానిలిచాడు. జింబాబ్వేజట్టు గురువారం నమీబియాతోమరోప్రాక్టీస్‌మ్యాచ్ ఆడుతుంది. 17న ఐర్లాండ్‌తో తొలి క్వాలిఫయర్‌మ్యాచ్‌లో ఆఫ్రికన్‌జట్టు తలపడనుంది.

## వీసా సమస్యలతో ఇద్దరు పేసర్లు దూరం?



**న్యూఢిల్లీ:** అస్ట్రేలియాలోజరిగే టి20 ప్రపంచకప్‌కు టీమిండియాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గాయాలతో స్టార్‌పేసర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, దీపక్‌చాహర్‌లు మెగా టోర్నీకి దూరం కాగా మహ్మద్‌షమీ రాణింపుపై సందేహాలున్నాయి. తాజాగా నెట్‌బౌలర్లుగా ఎంపికైన కశ్మీర్ డైనమైట్ ఉమ్రాన్ మాల్లిక్, కుల్దీప్‌సేన్‌కూడా జట్టుకు దూరం అయ్యారు. వీసా సమస్యలతో ఈ ఇద్దరు బౌలర్లు ఆస్ట్రేలియా విమానం మిస్సయ్యారు. అయితే వారు మళ్లీ వెళతారా లేదా అనేదానిపై స్పష్టతలేదు. ఇప్పటికే ముకేష్ చౌదరి, చేతన్ సకారియాలు నెట్‌బైలర్లుగా భారత జట్టుకు సేవలందిస్తున్నారు. దీపక్ చాహర్‌జట్టునుంచి వైదొలిగినట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆతనిస్థానంలో స్పీడ్‌స్టర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఎంపికచేసింది. శార్దూల్ త్వరలో విమానం ఎక్కుతాడు. ప్రస్తుతం పెర్త్‌లో ఉన్న జట్టును కలుస్తాడు. శార్దూల్‌తోపాటు వెటరన్‌సేస్‌బౌలర్ షమీకూడా ఆసీస్ వెళ్లడం ఖాయమే.

## ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ అదరహో!



**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ బౌండరీ లైన్‌వద్ద సూపర్‌మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి తన జట్టుకు నాలుగు పరుగులు ఆదాచేసాడు. బెన్‌స్టోక్స్ విన్యాసం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సిక్సర్‌సేవ్‌చేయాలన్న స్టోక్స్ అంకితభావానికి నెటిజన్లు ఫిదాఅయ్యారు. వారెవా స్టోక్స్ అంటూ కితాబునిస్తున్నారు. స్టోక్స్‌పై ప్రశంసలతో సోషల్‌మీడియా హోరెత్తిపోతోంది. నేటితరం క్రికెటర్లలో అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా చెలామణి అవుతున్న బెన్‌స్టోక్స్ బ్యాటింగ్, బౌలింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ తానే బెస్ట్ అని మరోసారి నిరూపించుకున్నాడు. ఈరోజు ఆసీస్‌తోజరిగిన మ్యాచ్‌లో బ్యాట్‌తోమెప్పించలేకపోయిన స్టోక్స్ 11 బంతుల్లో ఏడు పరుగులు, బౌలింగ్‌లో పది పరుగులకు 1 వికెట్ తీసి అదరగొట్టాడు. స్టోక్స్ ఫీల్డ్‌లో పాదరసంలా కదిలాడు. తానుచేసినపరుగులకంటే ఎక్కువగా సేవ్‌చేసాడు. శామ్‌కరన్‌వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో మిచేల్‌మార్ష్‌భారీ షాట్ ఆడాడు. ఆ షాట్ తప్పక బౌండరీ ఆవల పడుతుందని బౌలర్‌తోపాటు అంతా ఫిక్స్ అయ్యారు. క్రీజులో ఉన్న బ్యాటర్లుసైతం ఇలాగే అనుకుని పరుగులుతీసారు. ఈలోపు బౌండరీలైన్‌వద్ద స్టోక్స్ పక్షిలా గాల్లోకి ఎగిరి రోప్‌బయటపడాల్సిన బంతిని లోపలికి నెట్టేసాడు. కళ్లుచెదిరే ఈ విన్యాసంచూసి గ్రౌండ్‌లోని వారంతా నోరెళ్లబెట్టారు.

## రక్తంచిందిన ఫుట్‌బాల్‌మ్యాచ్



**లండన్:** ఫుట్‌బాల్‌మ్యాచ్‌లో ఒక గోల్ ఆటగాడికి రక్తం కారేపరిస్థితి తీవ్రఉత్కంఠకు దారితీసింది. వార్సాలో జరుగుతున్న చాంపియన్‌లీగ్‌లో గ్రూప్ ఎఫ్‌లో రియల్‌మాడ్రిడ్, షాక్తర్ దొనేత్స్‌క్‌లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాక్తర్‌జట్టు 1:0తో ఆధిక్యంలోనిలిచింది. మరో ఐదునిమిషాలు అదనపు టైమ్ ఇవ్వడంతో రియల్‌మాడ్రిడ్‌గోల్‌కొట్టడానికి ట్రైచేసింది. ఈక్రమంలో 95వ నిమిషంలో రియల్‌మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రూడిగర్ హెడర్‌గోల్‌చేసాడు. అక్కడే ఊహించనిపరిణామం జరిగింది. బంతిని తలతో బలంగా కొట్టేక్రమంలో రూడిగర్ పైకి ఎగరగా అదేసమయంలో షాక్తర్ గోల్‌కీపర్ అనటోలీ ట్రూబిన్ అడ్డుకునే ప్రయత్నంచేసాడు. ఈ ప్రయత్నంలో ట్రూబిన్ తలబాగం రూడిగర్ నుదుటన గట్టిగా గుద్దుకుంది. అయితే అప్పటికే బంతి గోల్‌పోస్ట్‌లోకి వెళ్లిపోవడంతో రియల్‌మాడ్రిడ్ షాక్తర్ దొనేత్స్‌క్‌మ్యాచ్‌డ్రాగాముగిసింది. క్వార్టర్స్‌కుచేరామన్న సంతోషంతో రియల్‌మాడ్రిడ్‌సంబరాల్లో ఉంటే జట్టు ఆటగాడు రూడిగర్ మాత్రం తలపగిలి రక్తం కళ్లచూసాడు. అలాగే ట్రూబిన్ తలకి కూడా బలంగానే తగిలింది. దీనితోగ్రౌండ్‌లోనే ఇద్దరూ కాసేపు పడుకున్నారు. తర్వాత రూడిగర్, ట్రూబిన్‌లను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సచేసారు. ట్రూబిన్ తలచుట్టూ బ్యాండేజి వేసుకోగా రూడిగర్‌మొహానికి 20 కుట్లు పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులుతెలిపారు.

## వాణిజ్యం

# డిసెంబర్‌లోనే ఐఫోన్ 5జి సాఫ్ట్‌వేర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశీయ 5జి సేవలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలనే ఒత్తిడి ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్లోబల్ దిగ్గజం ఆపిల్ డిసెంబర్ నాటికి వినియోగదారులకు కావాల్సిన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అందించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల విడుదలైన ఐఫోన్ 14తో పాటు ఇప్పటికే ఉన్న అన్ని 5జి ఆపిల్ స్మార్ట్‌ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అందించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న 5జి సేవల నాణ్యత, పనితీరు ప్రయోగాలు పూర్తవగానే అప్‌డేట్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే బుధవారం ప్రభుత్వం టెలికం కంపెనీలతో పాటు మొబైల్ తయారీ కంపెనీలతో సమావేశం నిర్వహించింది. ఈసమావేశంలో 5జి సేవల కోసం అవసరమైన అప్‌డేట్‌లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని



మొబైల్ తయారీ కంపెనీలను ప్రభుత్వం కోరింది. ఇప్పటి వరకు ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లు, ఐఫోన్ ఎస్ఇ ఫోన్‌లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఆపిల్ కంపెనీ ఈ ఫోన్‌లను ఎయిర్‌టెల్, జియో 5జి నెట్‌వర్క్ ద్వారా పరీక్షిస్తోంది. టెలికం కంపెనీలు 5జి సేవలను అధికారికంగా ప్రకటించినప్పటికీ, స్మార్ట్‌ఫోన్ తయారీదారులు దేశీయంగా అందుబాటులో ఉన్నటువంటి స్పెక్ట్రమ్ బ్యాండ్‌లలోని తమ పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో పరీక్షించాల్సి ఉంటుంది. వినియోగదారులకు అందించే 5జి నెట్‌వర్క్ సేవల్లో ఎలాంటి అంతరాయాలు ఉండవని నిర్ధారించుకోవడానికి సాఫ్ట్‌వేర్‌లలో బగ్‌లను తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనంతరం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో పరిష్కారాలను అందించాలి.



**ముంబై, అక్టోబరు 12:** ప్రముఖ సెమీ కండక్టర్ తయారీ సంస్థ ఇంటెల్ ఊహించని నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పర్సనల్ కంప్యూటర్ మార్కెట్ డిమాండ్ తగ్గడంతో ఆ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది.

# ఇంటెల్‌లో ఉద్యోగాల కోత

బ్లూం బెర్గ్ విడుదల చేసిన జులై రిపోర్ట్‌లో ఇంటెల్ మొత్తం ఉద్యోగులు 1,13,700 మంది పనిచేస్తున్నారు. అయితే తాజాగా పిసి మార్కెట్లో నెలకొన్న ఒడుదుడుకుల కారణంగా ఇంటెల్ 20శాతం మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు, వారిలో సేల్స్, మార్కెటింగ్ బృంద సభ్యులున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఉద్యోగుల తొలగింపుపై ఇంటెల్ నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా, జులై నెలలో ఆ సంస్థ ప్రకటించిన సేల్స్ గణాంకాలే కారణమని మార్కెట్‌నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దశాబ్ద కాలంలో ఎన్నడూలేని విధంగా ప్రపంచ దేశాల ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్న ద్రవ్యోల్బణం, దీనికితోడు కొనుగోలు సామర్థ్యం తగ్గిపోవడం, స్కూల్స్ ఓపెన్ కావడం, ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోం నుంచి కార్యాలయాల నుంచి విధులు నిర్వహించడం వంటి ఇతర కారణాల వల్ల పిసిల వినియోగం తగ్గిపోయింది.

## తగ్గిన ఫేస్‌బుక్ ఫాలోయర్లు

**వాషింగ్టన్, అక్టోబరు 12:** ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఏం జరుగుతోందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా పలువురు యూజర్లు లక్షలాది మంది ఫాలోయర్లను కోల్పోతున్నారు. సాక్షాత్తు ఫేస్‌బుక్ సిఇఒ ఏకంగా 1.19 కోట్ల ఫాలోయర్లను కోల్పోయారు. ప్రస్తుతం ఆయన ఫాలోయర్ల సంఖ్య 10 వేల కంటే దిగువకు పడిపోయింది. ప్రముఖ బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ కూడా ఇదే అంశంపై ఆశ్యర్యాన్ని వ్యక్తం చేసింది. ఫేక్‌బుక్ సృష్టించిన సునామీలో తనకు చెందిన దాదాపు 9 లక్షల మంది ఫాలోయర్లు కనుమరుగయ్యారని ఆమె అన్నారు. ఒడ్డున



కేవలం 9వేల మంది ఫాలోయర్లు మాత్రమే మిగిలి పోయారని వ్యాఖ్యానించారు. తనకు ఫేస్‌బుక్ కామెడీ అంటే ఇష్టమని అన్నారు. మరోవైపు ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి దీనిపై స్పందిస్తూ, తమ ఫేస్‌బుక్ ప్రొఫైల్స్‌లో ఫాలోయర్లకు సంబంధించి కొందరు అస్థిరమైన కౌంట్‌ను చవిచూస్తున్నారని చెప్పారు. తాము ఈ సమస్యపై పని చేస్తున్నామని, త్వరలోనే పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు.

# టెలికం రంగంలోకి అదానీ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ మరో రంగంలోకి అడుగు పెడుతున్నారు. దేశంలో పూర్తి స్థాయి టెలికం సర్వీసులు అందించేందుకు అదానీ గ్రూప్ లైసెన్స్ పొందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారంతో జియో, ఎయిర్‌టెల్ కంపెనీల్లో వణుకు పుట్టిస్తోంది. గౌతమ్ అదానీ గ్రూప్ ఇటీవల నిర్వహించిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొంది. అదానీ డేటా నెట్‌వర్క్‌లకు యుఎల్ మంజూరు అయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ సోమవారమే అనుమతి లభించినట్లు వెల్లడించాయి. అయితే జియో, ఎయిర్‌టెల్‌లకు పోటీగా తమ టెలికం నెట్‌వర్క్‌ను పరిచయం చేసే విషయంపై అదానీ గ్రూప్ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం విశేషం. తాము రిటైల్ టెలికం సేవలను అందించాలని భావించడం లేదని, తమ ప్రైవేట్ 5జి నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు ఇది వరకు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, ముంబై వంటి ఆరు సర్కిళ్లలో మాత్రమే అదానీ డేటా నెట్‌వర్క్స్, భారత టెలికమ్యూనికేషన్స్ శాఖ నుంచి లైసెన్స్‌ను పొందిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దాని వల్ల అదానీ కంపెనీ తన నెట్‌వర్క్‌లో సుదూర కాల్స్ చేయడంతో పాటు, ఇంటర్నెట్ సేవలను కూడా అందించడానికి అర్హత పొందింది. అదానీ డేటా నెట్‌వర్క్‌లు యుఎల్ లైసెన్స్ పొందినట్లు టెలికం అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఎడిఎన్ఎల్ 20 యేళ్లకు గాను 400 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.212 కోట్లకు కొనుగోలు చేసింది. వీటిని కమర్షియల్ యాక్టివిటీస్ కోసం వాడుకుంటామని కంపెనీ అంటోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో 22 సర్కిల్‌ల కోసం 700 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. ఎయిర్‌టెల్ 900 ఎంహెచ్‌జెడ్, 1800 ఎంహెచ్‌జెడ్, 2100 ఎంహెచ్‌జెడ్, 3300



ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ ఫ్రీక్వెన్సీలలో వేలంలో 19867.8 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.88,078 కోట్లకు కొనుగోలు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై అక్టోబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం అంచనాలు బలపడుతున్న నేపథ్యంలో చమురుకు గిరాకీ తగ్గవచ్చున్న అంచనాలతో బ్రెంట్ బ్యారెల్ క్రూడాయిల్ ధర 94డాలర్లకు దిగివచ్చింది. సెన్సెక్స్ ఉదయం 57,312.49 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 478.59 పాయింట్లు లాభపడి 57,625.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.05 పాయింట్లు పెరిగి 17,123.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డి ఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు పుంజుకున్నాయి. అపోలో మైక్రో సిస్టమ్స్ షేరు ధర ఇంట్రాడేలో 15శాతానికిపైగా పెరిగి 202.95 రూపాయల వద్ద యేడాది గరిష్టానికి చేరింది. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ పుంజుకుంది. చివరకు 12.96శాతం పెరిగి రూ.200 వద్ద ముగిసింది. ఐడిఎఫ్‌సి లిమిటెడ్, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో ఐదుశాతానికి పైగాపుంజుకుంది. ఐడిఎఫ్‌సి రూ.76.35 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. గత మూడు నెలల్లో ఈ స్టాక్ 45 శాతం పెరిగింది. మరోవైపు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు కూడా రూ.55.45 వద్ద యేడాది గరిష్టానికి చేరాయి.



# చైనా నుంచి తయారీ తరలింపుపై ఐఎంఎఫ్ హెచ్చరిక

**చైనా, అక్టోబరు 12:** చైనా నుంచి తయారీని ఇతర దేశాలకు కంపెనీలు తరలిస్తుండడాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తప్పుబట్టింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో చైనా ముఖ్యమైన దేశమని గుర్తు చేసింది. ఇందుకు ఎన్నో సానుకూల కారణాలున్నట్లు తెలిపింది. చైనా సామర్థ్యం, ఉత్పాదకతను తగ్గించే ప్రయత్నాలు ఏవైనా, మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఐఎంఎఫ్‌లో ఆసియా, పసిఫిక్ విభాగం డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ శ్రీనివాసన్ పేర్కొన్నారు. చైనాలోని తమ తయారీ వసతులను అమెరికా, యూరప్ దేశాలు ఇతర దేశాలకు తరలిస్తుండడంపై ఎదురైన ప్రశ్నకు శ్రీనివాసన్ ఇలా స్పందించారు. వృద్ధికి వాణిజ్యం అన్నది పెద్ద చోదకం కావచ్చు. కానీ కొంతమంది ప్రజలు వెనకబడి ఉన్నారు. కనుక ప్రజలకు సంబంధించి విధానాల్లో ప్రతి ఒక్కరికీ విజయం అందేలా చేయడం ఎలా? అని ఆలోచించాలి అని సూచించారు. చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్-19 విధానం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించిందని శ్రీనివాసన్ చెప్పారు. ఈ విధానం నుంచి సురక్షితంగా బయటపడే మార్గాన్ని చైనా గుర్తించాల్సి




ఉంటుందన్నారు. అప్పుడే చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగాన్ని సంతరించుకుంటుందన్నారు. కరోనా వచ్చిన తర్వాత 2020 నుంచి చైనాలో కఠిన లాక్‌డౌన్‌లు అమలు చేస్తుండడం విదితమే.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 124 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 146 |
| విత్ స్కిన్ | (with skin) | 212 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 241 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.